# సమాచార యోగి
మాసపత్రిక

# SAMACHARA YOGI
Telugu Monthly

సంపుటి : 2 సంచిక : 9 సెప్టెంబర్ : 2025 వెల : రూ.25/-

Volume:2 Issue : 9 September: 2025 Cost : Rs. 25/-

ఎడిటర్ :
**డా॥ పోలోజు కృష్ణమాచారి**

సబ్ఎడిటర్ : **విష్ణుమూర్తి**

స్టాఫ్ రిపోర్టర్స్ :
**ఇ. కిరణ్ కుమార్**
**పి. సుధీర్ కుమార్**

డి.టి.పి. : **అప్పం శ్రీనివాస్**

**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :**
H.No. 6-3-1373, B-1373
NGO's Colony, Vanasthalipuram
Hyderabad - 500070
Cell : 9390222472

Edited,Printed, Published and Owned by:
**POLOJU KRISHNAMACHARY,**
Printed At : MANI RAGHAVA PRINTERS,
#A-20, VAMBAY COLONY,
HYDERGUDA, RAJENDRAGANAR,
RANGAREDDY TELANGANA,
PUBLISHED FROM: B-1373, NGOS
COLONY, VANASTHALIPURAM,
HAYATH NAGAR MAN DAL,
DISTRICT, RANGA REDDY
TELANGANA - 500070.
EDITOR : **POLOJU KRISHNAMACHARY,**
Ce11:9390222472,
pkrishnamachary1979@gmail.com
RNI TEL TEL NO.2024/89286


## లోపలి పేజీలలో..




ద్వైపాక్షిక సహకారంతోనే ప్రజా సంక్షేమం : ప్రధాని మోదీ | 7






మాట ఇస్తున్నా..తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కడతాం, ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తాం: సీఎం రేవంత్ | 8





రాష్ట్రాల ఆదాయానికి భరోసా ఇవ్వాలి.. సంప్రదింపుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క | 9






సీఆర్ఎంపీ రెండో దశకు చకచకా.. ఆమోదం పలికిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ | 16

## ఎడిటోరియల్

# భారత్, చైనాలు ప్రత్యర్థులు కాదు, భాగస్వాములు...

చైనాలో జరిగిన షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ సదస్సును వెళ్లిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, జిన్సెంగ్తో భేరీ అయ్యారు, ఇరువురు నేతలూ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. ఈ క్రమంలో భారత్ప ట్రం ప్రతీకార సుంకాలపై భారత్ గట్టిగానే అమెరికాకు కౌంటర్ ఇచ్చినట్టు అయ్యిది. పదేళ్ల తర్వాత మోదీ రైనాలో పర్యటించి, పొరుగు దేశాలుగా ముందుకెళ్లడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకమని మోడీ, వీలు స్పష్టం చేశారు. 5 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చైనా అధక్షుడు షీ జిన్సెంగ్ మధ్య ఆదివారం జరిగిన సమావేశం వివరాలను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. చైనా, భారత్ లు అభివృద్ధి చెందిన భాగస్వామ్య దేశాలని, ప్రత్యర్థులు కాదని మోడీ, కన్పింగ్లు పునరుద్దారించారు.

విబేధాలు వివాదాలుగా మారకూడదని ఇరు నేతలు నిర్ణయించారని పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ప్రపంచ అస్థిరత మధ్య వాణిజ్యాన్ని స్థిరీకరించడంలో ఆర్థిక, వాణిజ్య సంబంధాలలో ఇరు దేశాల పాత్రకు ప్రధాని మార్ జిన్సెంగ్ గుర్తించారని తెలిపింది. ఇది ఓ రకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశమే దైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను విస్తరలు, వాణిజ్య లోటును భర్తీ చేసుకోడానికి రాజకీయ, వ్యూహాత్మక దిశము అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని కూడా ఇరువురూ చర్పించారు. ట్రంప్ టారిఫ్ సంక్షోభం మధ్య భరత్ చైనా నరేంద్ర మోడీ సీ జిన్పింగ్ మధ్య జరిగిన చర్చలు హైలైట్ దేశాయని విదేశాంగ శాఖ వివరించింది. అలాగే, 2036లో భారత్ అతిధ్యం ఇవ్వమున్న శిఖరాగ్ర సమావేశానికి జిన్ పింగు ప్రధాని ఆహ్వానించారని మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది, గోతేదారి అక్టోబరులో రజూద్ వేదిరగా జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా జరిగిన సమావేశం తరువాత భారత్-చైనా సంబంధాల్లో సాయకూలత, స్థిరమైన పురోగతి సాధించాయని ప్రధాని నరేంద్ర మోడీ రైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ స్వాగతించారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అంతేకాదు. ఇదు దేశాలు భాగస్వాములు మాత్రమే. ప్రత్యర్థులు కాదని పునరుద్ఘాటించిన భారత్-చైనాలు భిన్నాభిప్రాయాలు వివాదాలుగా మారకూడదని కూడా స్పష్టం చేశాయి.

భారత్- చైనాల్లోని 2.6 బిలియన్ ప్రజల మధ్య పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం పడన్నర సున్నితత్వం, స్థిరమైన సంబంధాలు, సహచారం రెండు దేశాల అభివృద్ధి వృద్ధికి మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు ధోరణులకు అనుగుణంగా బహులే ధ్రువ ప్రపంచం, ఆసియాకు కూడా అవసరం" అని విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి అత్యంతో అవసరమని చర్చుజ సమయంలో మోదీ నొక్కిచెప్పారని వివరించింది.

గతేడాది చివరిలో సైనికుల ఉపసంహరణ తర్వాత నుంచి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి కొనసాగుతోందన్న విషయంపై ఇరువడూ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దు వివాదాలను 'న్యాయసమ్మతమైన, తగిన, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు కట్టుంది. ఉన్నామని ధ్రువీకరించారు. జపాన్ పర్యటనలోనూ చైనాతో సంబంధాల గురించి మోదీ ప్రస్తావించారు. మోడీ, జిన్సెంగ్ భేరీలో ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం నేయాలని నిర్ణయించారు. ప్రత్యక్ష విమాన సర్వీసులు, వీసా సౌకర్యాలు, కైలాస్ మానసరోవర్ యాత్ర, పర్యాటర వీసా పునరుద్ధరణ ఆధారంగా ఈ బంధాన్ని విస్తరించుకోవాలని ఇరువురూ నిర్ణయించారు ప్రవేంచ వాణిజ్య స్థిరత్వానికి భారత్, చైనా ఆర్థిర, ఆర్థిర వాణిజ్య సంబంధాలు కీలకమని ఇరువురు నేతలు గుర్తించారు.

**- ఎడిటర్**

# భారత్ దెబ్బ అట్లుంటది మరి.. అమెరికా కంపెనీలు విలవిల..



అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్ నిర్ణయాలు పలు కంపెనీలకు ముప్పుగా మారాయి. అమెరికాకకు చెందిన పెప్సి, కోకా-కోలా, సబ్‌వే, కేఎఫ్‌సీ, మెక్‌డొనాల్డ్స్ వంటివి దేశంలో బాయ్‌కాట్ ముప్పును ఎదుర్కొంటున్నాయి. యోగా గురు బాబా రామ్‌దేవ్ అమెరికా సంస్థలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అగ్రరాజ్యం అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అదనపు సుంకాలను విధించినప్పటి నుంచి రెండు దేశాల మధ్య ట్రేడ్ వార్ కొనసాగుతోంది. ట్రంప్ నిర్ణయానికి నిరసనగా దేశంలో అమెరికా వ్యతిరేక సెంటిమెంట్ పెరిగింది. పెప్సి, కోకా-కోలా, మెక్‌డొనాల్డ్స్, కేఎఫ్‌సీ వంటి అమెరికా కంపెనీల ఉత్పత్తులను బహిష్కరించాలన్న పిలుపు బలం పుంజుకుంటోంది.ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ భారతీయులందరినీ అమెరికన్ ఉత్పత్తులను బహిష్కరించాలని సూచించారు.

పెప్సి, కోకా కోలా, సబ్వే, కేఎఫ్‌సీ లేదా మెక్‌డొనాల్డ్స్ కౌంటర్ల వద్ద ఒక్క భారతీయుడు కూడా కనిపించకూడదు అని ఆయన అన్నారు. ఇది జరిగితే అమెరికాలో గందరగోళం ఏర్పడుతుందని చెప్పారు. "అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ట్రంప్ స్వయంగా ఈ సుంకాలను ఉపసంహరించుకోవాల్సి రావచ్చు. ట్రంప్ భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుని పెద్ద తప్పు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు ఆర్థిక స్వేచ్ఛ కోసం పోరాటం చేయాలి. అగ్రరాజ్యం అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలి" అని రామ్‌దేవ్ అన్నారు.అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ భారతీయులను స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. "మనవాళ్లు చెమటతో తయారు చేసిన వస్తువులను మనం కొనుగోలు చేయాలి" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ స్థానికులకు స్వరం అనే సూత్రాన్ని పాటించాలన్నారు. ఇది దేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏఐ కంపెనీలపై ప్రభావం..** దేశంలో 1.5 బిలియన్ల జనాభా అమెరికన్ కంపెనీలను బహిష్కరిస్తే, అది వారికి భారీ నష్టాలు, సవాళ్లకు దారితీస్తుంది. ఉదాహరణకు.. పెప్సికో ఇండియా 2024 ఆర్థిక సంవత్సరానికి రూ. 8,200 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. భారత్ పెప్సికోకు ప్రపంచంలోనే టాప్ 15 మార్కెట్లలో ఒకటి. అదేవిధంగా మెక్‌డొనాల్డ్స్‌ను నిర్వహించే వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ లిమిటెడ్ కూడా రూ. 2,390 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. ఈ బహిష్కరణలు ఈ కంపెనీల ఆదాయాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.ఆప్ ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ట్రంప్‌కు బహిరంగ లేఖ రాశారు. "146 కోట్ల మంది భారతీయులు అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ఆపేస్తే, దాని ప్రభావం యునైటెడ్ స్టేట్స్‌పై చాలా తీవ్రంగా ఉంటుంది" అని లేఖలో పేర్కొన్నారు. ఈ నిరసనలు భారత్-అమెరికా సంబంధాలలో ఒక కీలక మలుపును సూచిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

**సుంకాల పెంపు - భారత్ రియాక్షన్..** : ఆగస్టు 6న ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలకు అదనంగా మరో 25 శాతం జరిమానాను విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసి, దానిని బహిరంగ మార్కెట్‌లో లాభాలకు అమ్ముతుందంటూ ఈ టారీఫ్ విధించారు. ట్రంప్ నిర్ణయం అన్యాయం, అసమంజసం అని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం ప్రకటించింది. ఈ పెరిగిన జరిమానా ఆగస్టు 27 నుంచి అమల్లోకి వచ్చింది.

# థాయ్ ప్రధాని షినవత్రా డిస్మిస్



నైతిక ఉల్లంఘనకు పాల్పడిన ఆరోపణలపై సస్పెండయిన థాయ్లాండ్ ప్రధానమంత్రి పెటొంగ్టర్న్ షినవత్రా (39)ను రాజ్యాంగ న్యాయస్థానం ఆ పదవి నుంచి తొలగిస్తూ తీర్పు వెలువరించింది. కోట్లకు పడగలెత్తిన షినవత్రాల కుటుంబ రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బ మాత్రమే కాదు, దేశం మరోసారి రాజకీయ సంక్షోభంలో చిక్కుకునేందుకు ఈ పరిణామం దారి తీయనుందని పరిశీలకులు అంటున్నారు. అత్యంత పిన్న వయస్కురాలైన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన షినవత్రా ఏడాది కాలం మాత్రమే అధికారంలో ఉన్నారు. కాం బోడియాతో తలెత్తిన సరిహద్దు వివాదం నేపథ్యం లో జూన్లో ఆ దేశ మాజీ నేత హున్ సెన్తో జరిపిన ఫోన్ సంభాషణ బయటకు పొక్కడం తీవ్ర సంచలనం రేపింది. షినవత్రా క్షమాపణ చెప్పినా వివాదం సద్దుమణగలేదు. విచారణ జరిపిన రాజ్యాంగ న్యాయస్థానం ఆమెను సస్పెండ్ చేసింది. దీంతో, ఆమె వైదొలగి ఉపప్రధానికి ప్రమమ బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపిన రాజ్యాంగ న్యాయస్థానం తాజాగా ఆమెను బర్తరఫ్ చేస్తూ శుక్రవారం చేస్తూ ఆదేశాలిచ్చింది. హున్ సెన్ను అంకుల్ అని సం బోధించడం, థాయ్ ఆర్మీ కమాండర్లను తప్పుబడుతూ చేసిన వ్యాఖ్యలపై న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది. కాంబోడియా నేతతో జరిపిన సంభాషణ పెటొంగ్టర్న్ విశ్వసనీయతపై అనుమానాలొచ్చేలా ఉందని, ఆమె హోదాకు సరైంది కాదని తీర్పులో పేర్కొంది. ఆమె తీరు థాయ్లాండ్ కంటే కాం బోడియాకే అనుకూలంగా ఉన్నట్లుగా కనిపిస్తోందని. వ్యాఖ్యానించింది. కాగా, థాయ్లాండ్లో గత 17 ఏళ్లలో రాజ్యాంగ కోర్టు వేటేసిన ఐదో ప్రధాని షినవత్రా కావడం గమనార్హం. పెటొంగ్ టర్న్ షినవత్రా తండ్రి సీనియర్ నేత థక్సిన్ షినవత్రా సైతం గతంలో ప్రధాని పదవిని కోల్పోయిన వారే. తాజా పరిణామంతో షినవత్రాకు చెందిన ఫ్యు థాయ్ పార్టీ ప్రస్తుత సంకీర్ణ ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేం దుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సంప్రదాయ వాదులు, పలుకుబడి కలిగిన రాచరిక అనుకూల సైనిక నేతలతో ఎన్నికైన ప్రభుత్వాలు గట్టి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఉప ప్రధాని ఫుమ్మ్, ఆయన కేబినెట్ తాత్కాలికంగా బాధ్యతలు నిర్వహిస్తారు. అయితే, ఇందు కు నిర్దిష్ట కాలపరిమితి లేకపోవడం గమనార్హం. ప్రధానమంత్రి పదవికి ఫ్యు థాయ్ పార్టీకి చెందిన 77 ఏళ్ల ఛయ్కసెమ్ నితిసిరితోపాటు ఇతర పార్టీలకు చెందిన ఐదుగురు అర్హులని చెబుతున్నారు. అన్ని పార్టీలు కూడా తమ సొంత రాజకీయ అవసరాల కోసం యత్నిస్తుం డటంతో ప్రభుత్వం ఏర్పాటు అంత సులువుగా అయ్యే పని కాదన్నది విశ్లేషకుల మాట.

# పరిశ్రమల్ని ఆదుకోండి

చెన్నై, : అమెరికా విధించిన సుంకాల ప్రభావం తమిళనాడులోని సముద్ర ఉత్పత్తులు, వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడే సూచనలు కనిపిస్తున్నాయి. తూత్తుకుడిలో ని సీఫుడ్స్ సంస్థల్లో 50%ఉత్పత్తి నిలిచిపోయింది. తిరుప్పూరులో 35 లక్షల బనియన్లు కర్మాగారాల్లో పేరుకుపోయాయి. అమెరికా దిగుమతి చేసుకునే సీఫుడ్స్లో 26.5% దాకా భారత్ నుంచే వెళుతుంది.

తమిళనాడులో 25 దాకా సీఫుడ్స్ ఎగుమతి సంస్థలుండగా, వీటిల్లో 11 సంస్థలు తూత్తుకుడిలోనే నడుస్తున్నాయి. ఈ సంస్థల నుంచే అమెరికాకు చేపలు, రొయ్యలు, పీతలు ఎగుమతి చేస్తున్నారు. అమెరికా సుంకాలదెబ్బతో ప్రస్తుతం 50% దాకా ఎగుమతి నిలిపేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలంటూ ప్రధాని మోదీని సీఎం స్టాలిన్ కోరారు. గత ఏడాది భారతదేశం నుండి రూ.60 వేల కోట్ల విలువైన సీఫుడ్స్ అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

# ఆర్బీఐ కఠిన నిర్ణయం: రెండు బ్యాంకులకు జరిమానా

నియమాలను పాటించడంలో విఫలమైన బ్యాంకులపై ‘రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా’ (RBI) కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పలు బ్యాంకులకు భారీ జరిమానాలు విధించిన ఆర్బీఐ.. తాజాగా బంధన్ బ్యాంక్, నాందేడ్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్కు జరిమానా విధించింది. ఆదేశాలను పాటించలేకపోవడం వల్ల బంధన్ బ్యాంక్కు రూ. 44.7 లక్షల జరిమానా విధించడం జరిగిందని ఆర్బీఐ స్పష్టం చేసింది. ముఖ్యంగా కొంత మంది ఉద్యోగుల వేతనాలను కమిషన్ రూపంలో చెల్లించినట్లు ఆర్బీఐ వెల్లడించింది. అంతే కాకుండా.. బ్యాంక్ కొన్ని ఖాతాల డేటాకు సంబంధించి బ్యాక్ ఎండ్ ద్వారా మాన్యువల్ జోక్యాన్ని నిర్వహించిందని.. సిస్టమ్లోని నిర్దిష్ట వినియోగదారు వివరాలతో యాక్సెస్ ఆడిట్ ట్రయల్స్/లాగ్లను సంగ్రహించలేదని తెలిపింది. మహారాష్ట్ర కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న ‘నాందేడ్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్’కు ఆర్బీఐ రూ. 45వేలు జరిమానా విధించింది. కేవైసీ నిబంధనలను పాటించకపోవడం, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించేటువంటి సాఫ్ట్వేర్ ఏర్పాటు




చేయకపోవడం వంటి కారణాల వల్ల ఈ ఫైన్ విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. బ్యాంకులపై జరిమానాలు విధించినప్పటికీ, ఈ ప్రభావం కస్టమర్ల మీద ఉండదు. అయితే బ్యాంకు కార్యకలాపాలపై ఆంక్షలు విధించినప్పుడు లేదా లైసెన్సు రద్దు చేసినప్పుడు కస్టమర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి కస్టమర్లు.. నిలక్ష్యంగా వ్యవహరించే బ్యాంకులకు కొంత దూరంగా ఉండాలి.

# 5 - 15 ఏళ్లలోపు స్కూల్ పిల్లల ఆధార్ అప్డేట్ చేయించండి.. రాష్ట్రాలకు ఉడాయ్ లేఖ

దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో చదువుతున్న 5–15 ఏళ్లలోపు పిల్లల ఆధార్ వివరాలను తాజాపరచాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) సీఈవో భువ నేశ్ కుమార్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్య దర్శులకు లేఖరాశారు. “ఆధార్లో తప్పనిసరిగా బయోమెట్రిక్స్ అప్డేట్ చేయాలి. ఇలా చేయాల్సిన ఆధార్ నంబర్లు దాదాపు 17 కోట్లు ఉన్నాయి. విద్యార్థుల బయోమెట్రిక్ను ‘యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్’ (యూడీ ఐఎస్ఈ+) అప్లికేషన్లో అప్డేట్ చేయొచ్చు. పిల్లలకు ఇది చాలా అవసరం. లేదంటే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడం.. నీట్, జేఈఈ, క్యూయెట్లాంటి పోటీ పరీక్షలకు నమోదు కావడం ఇబ్బందికరంగా మారుతుంది. చాలామంది చివరి నిమిషంలో ఆధార్ కేంద్రాలకు పరుగులు తీస్తూ తీవ్ర ఆందోళనకు గురవుతు




న్నారు. సకాలంలో అప్డేట్ చేస్తే ఇలాంటి ఇబ్బం దులు తప్పుతాయి. అన్ని పాఠశాలల్లో ప్రత్యేక శిబి రాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలి’ అని రాష్ట్రాలకు సీఈవో సూచించారు. దీనికి నిర్దిష్ట గడువేమీ విధించలేదు.

# బీసీ రిజర్వేషన్లపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..



హైదరాబాద్:ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలు డిసైడ్ చేస్తే బిల్లు పాస్ అవుతుందన్నారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని కేటీఆర్ పేర్కొన్నారు. ఆగస్టు 31వ తేదీన జరిగిన అసెంబ్లీ సమావేశంలో కేటీఆర్ ప్రసంగిస్తూ.. 'బీసీ రిజర్వేషన్లపై సీఎం నాలుగుసార్లు మాట మార్చారు. మార్చి నాటి బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలి. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్లో ఉంది. 52సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్ ఏం చేశారు. సీఎం రేవంత్ ఎందుకు ప్రధాని మోదీని కలవలేదు. ప్రధాని మోదీ వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. బీసీ రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు

## సిసిపిఎ రూ. 10 లక్షల జరిమానా




హైదరాబాద్: ప్రముఖ రైడ్ అగ్రిగేటర్ ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు చేసిందని కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) గుర్తించింది. ర్యాపిడో మోసపూరిత ప్రకటనలు, అన్యాయ వ్యాపార పద్ధతులకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ సిసిపిఎ నిర్ణయం తీసుకుంది. "ఆటో ఐదు నిమిషాల్లో లేదా రూ.50 పొందండి" ఆఫర్ హామీలో విఫలమైనట్లు సిసిపిఎ ఫిర్యాదులను అందుకుంది. ఆ సంస్థ హామీ ఇచ్చి సర్వీసులను అందించడంలో విఫలమైన వినియోగదారులకు డబ్బు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఆటో ఐదు నిమిషాల్లో అనే ప్రకటనలు వినియోగదారులను తప్పుదారి పట్టించాయని, నిబంధనలు చిన్న అక్షరాల్లో అస్పష్టంగా ఉన్నాయని గుర్తించినట్లు సిసిపిఎ పేర్కొంది. హామీ డ్రైవర్ల బాధ్యత అని నిబంధనలు చెప్పడం ద్వారా ర్యాపిడో బాధ్యత నుంచి తప్పించుకుంది. ర్యాపిడోపై జూన్ 2024 నుంచి జూలై 2025 వరకు 1,224 ఫిర్యాదులు నమోదయ్యాయి. సేవా లోపాలు, రిఫండ్ లేకపోవడం వంటివి ఉన్నాయి. 120 నగరాల్లో 548 రోజుల పాటు ఈ ప్రకటనలు నడిచాయి. మోస పూరిత ప్రకటనలను నిలిపివేయాలని సిసిపిఎ ఆదేశించింది. ఇలాంటి మోసాలపై వినియోగదారులు 1915 లేదా జాతీయ వినియోగదారులు సహాయ వేదిక ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

# ద్వైపాక్షిక సహకారంతోనే ప్రజా సంక్షేమం: ప్రధాని మోదీ



పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ముందుకు ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలను తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము' అని అధ్యక్షుడు జీ జిన్పింగ్ తో చర్చల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుదేశాల ప్రజల సంక్షేమం ఈ ద్వైపాక్షిక సహకారంతో ముడిపడి ఉందన్నారు.

సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో భేటీ అయ్యారు. ఎస్సీఓ సదస్సులో భాగంగా వీరి మధ్య భేటీ జరిగింది. ఏడేళ్ల తర్వాత చైనాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ.. చైనా అధ్యక్షుడు షి జిన్పింగ్తో ఆగష్టు 31న ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. అమెరికా భారీ సుంకాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్యనున్న విభేదాలను పక్కన పెట్టి, రెండు ఆసియా పొరుగు దేశాలు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్న వేళ ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు 2025 కోసం చైనాలోని తియాంజిన్ నగరానికి చేరిన ప్రధాని, అక్కడ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో పాటు అనేక మంది ప్రపంచ నాయకులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలోనే మోదీ.. జిన్పింగ్తో సమావేశం అయ్యారు. దాదాపు 10 నెలల తర్వాత ఈ ఇద్దరు నేతలు భేటీ అయ్యారు. చివరిసారిగా ఈ నేతలు రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కలుసుకున్నారు.2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకున్న ఘర్షణల తర్వాత భారత్-చైనా సంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి రావడానికి ఈ భేటీ తోడ్పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇరు దేశాలు ఒత్తిడికి గురవుతున్న సమయంలో ఈ సమావేశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్పింగ్ మధ్య జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల సంబంధాలను మెరుగుపరుచుకోవడం ప్రధాన ఎజెండాగా ఉండనుంది.

ప్రధాని మోదీ- జిన్పింగ్ భేటీలో ముఖ్యాంశాలు

- ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ మధ్య సమావేశం 55 నిమిషాల పాటు కొనసాగింది.
- కైలాస మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైంది- ప్రధాని మోదీ
- రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాలు కూడా ప్రారంభం కానున్నాయి - ప్రధాని మోదీ
- శిఖరాగ్ర సమావేశం విజయవంతం అయినందుకు అభినందిస్తున్నాను- జిన్పింగ్ ప్రధాని మోదీసంబంధాలను మెరుగుపరచుకోవడానికి కట్టుబడి ఉన్నాం-జిన్పింగ్తో ప్రధాని మోదీ
- గత సంవత్సరం కజాన్లో అర్థవంతమైన చర్చలు జరిగాయి- ప్రధాని మోదీ.

# మాట ఇస్తున్నా..తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కడతాం: సీఎం రేవంత్ రెడ్డి

- ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తం: సీఎం రేవంత్
- రాహుల్ ని ప్రధానిని చేయడం మన బాధ్యత
- అధికారం ఉన్నప్పుడు చాలామంది వస్తరు.. పోగానే మాయమవుతరు
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో కామెంట్స్




హైదరాబాద్ : వైఎస్సార్ విధానాలను, ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్ 2న హైదరాబాద్ లోని హోటల్ దసపల్లాలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి తాండూరు, రంగారెడ్డి జిల్లా వరకు నీటిని తరలించి ఆనాడు రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆనాడు వైఎస్సార్ గొప్ప ప్రణాళిక వేయగా.. అది ఆతర్వాత నిర్లక్ష్యానికి గురైంది. వైఎస్సార్ ఆశయాలను ఇప్పుడు మేం కొనసాగిస్తామని నేను మాట ఇస్తున్నా. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టును కడతాం. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ లో కొంత ప్రాంతానికి గోదావరి జలాలను తరలించడం ద్వారా వైఎస్సార్ రైతులకు చేయదలుచుకున్న మేలు జరిగేలా చూస్తాం. వైఎస్ లక్ష్యమైన ప్రాణహిత-చేవెళ్ల, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులను పూర్తి చేయడం కూడా మా బాధ్యత" అని ప్రకటించారు.

**వైఎస్సార్, కేవీపీలాంటి ఫ్రెండ్స్ ఉండరు..** వైఎస్సార్, కేవీపీ రామచంద్రారావు వంచి గొప్ప స్నేహితులు ఎవరూ ఉండరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "అధికారంఉన్నప్పుడు చాలామంది మిత్రులు వస్తారు. అధికారం పోగానే వారంతా మాయమవుతారు. కానీ, కేవీపీ మాత్రం వైఎస్సార్ అకాల మరణం వరకూ తోడుగా ఉన్నారు" అని కొనియాడారు. "నేను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వారానికి ఒకరో ఇద్దరో నన్ను కలుస్తూ, చనువుగా మాట్లాడుతుంటారు. 'నేను నీకు వైఎస్ కు కేవీపీలా ఉండిపోతాను' అని చెప్తుంటారు. దానికి నేను నవ్వి ఈ తరానికి ఒకే రాజశేఖర్ రెడ్డి, ఒకే కేవీపీ ఉంటారు. వారి స్నేహానికి ప్రత్యామ్నాయం లేదు అని చెప్తుంటాను. నేడు కేవీపీలా కావాలనుకునే వాళ్ళందరికీ చెప్పేదొక్కటే. వాళ్లు ఎప్పటికీ కేవీపీలు కాలేరు" అని రేవంత్ రెడ్డి అన్నారు."వ్యవసాయం దండుగ కాదు. పండుగ కావాలి' అన్న వైఎస్సార్ ఆలోచనను

కొనసాగిస్తూ సేంద్రీయవ్యవసాయంలో విశిష్ట సేవలను అందించిన సుభాష్ పాలేకర్, సుధా, నాగేశ్వరరావును సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**సేంద్రియ సాగుకు ప్రణాళికలు..** రూ. లక్షల రుణమాఫీ చేసి, రాష్ట్ర రైతాంగాన్ని రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం తమది అని సీఎం రేవంత్ చెప్పారు. "వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే.. అని గత సీఎం అంటే, మా సర్కారు వచ్చాక వరి వేసుకోండి.

చివరి గింజ వరకూ కొంటామని భరోసా ఇచ్చాం. కనీస మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ కూడా ఇచ్చాం. అందుకే నేడు తెలంగాణ రూ. 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది" అని సీఎం రేవంత్ చెప్పారు. ఇప్పుడు నిజామాబాద్, కరీంనగర్ దేశంలోనే అత్యధికంగా వరిపండించే జిల్లాలుగా నిలిచాయన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సరైన సహకారం అందించకపోవడం వల్ల యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సహనం గొప్ప విషయం: కేవీపీ అధికారంలో ఉన్న వ్యక్తి, మరో వ్యక్తిని అదేపనిగా పొగడడం అనేది మామూలు విషయం కాదని.. రేవంత్ రెడ్డి అంత సహనంతో వ్యవహరించడం నిజంగా గొప్ప విషయం అని కేవీపీ రామచంద్రారావు అన్నారు. వైఎస్సార్ తో 1966 నుంచి తనకు 58 ఏళ్ల సాన్నిహిత్యం ఉందని చెప్పారు. "రాజశేఖర్ రెడ్డి ఎంత గొప్పవాడో.. మీరందరూ ఇంతసేపు కూర్చుని మాట్లాడుతుంటే.. నాకు నిజంగా చాలా ఆనందంగా, గర్వంగా ఉంది" అనికూర్చుని మాట్లాడుతుంటే.. నాకు నిజంగా చాలా ఆనందంగా, గర్వంగా ఉంది" అని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రాల ఆదాయానికి భరోసా ఇవ్వాలి..

- **రేట్ల హేతుబద్ధీకరణతో తెలంగాణకు రూ.5,100 కోట్ల నష్టం**
- **సంప్రదింపుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరించే సమయంలో రాష్ట్రాల ఆదాయానికి భద్రత కల్పించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి సిద్ధం గా ఉన్నామని. అయితే సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం గురించి ఆందోళన కలుగుతోందని తెలిపారు. రేట్ల హేతుబద్ధీకరణతో తెలంగాణకు రూ. 5,100 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఆగస్టు 29న ఢిల్లీలోని కర్ణాటక భవన్లో కర్ణాటక ప్రభుత్వం ఆధ్వర్యంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 'గత ఐదేళ్లలో జీఎస్టీ ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారు కానీ ఆశించినంతగా పెరగలేదు. తెలంగాణ వ్యాట్ను కొనసాగించి ఉంటే 2024-25 సం వత్సరానికి ఆదాయం రూ. 69,373 కోట్లు ఉండేది. జీఎస్టీ ద్వారారూ. 42,443 కోట్ల ఆదాయమే వచ్చింది' అని వివరించారు. 80 శాతం సంక్షేమం కోసం కేటాయింపుతెలంగాణ ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువ నిధులు సంక్షేమ పథకాల కోసం కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విలాస వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జీఎస్టీలో 15 శాతం మాత్రమేనని చెప్పారు. తెలంగాణలో జీఎస్టీ, జీఎస్డీపీ నిష్పత్తి 2022-23లో 3.07 శాతం నుంచి 2024-25లో 2.58 శాతానికి తగ్గిందని, రేటు హేతుబద్ధీకరణ దీనిని మరింత తగ్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పన్ను మినహాయింపు పేద, మధ్య తరగతి వర్గా లకు చేరేలా ఉండాలని భట్టి పేర్కొన్నారు. సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 3న తమిళనాడు భవన్లో ఇదే అంశంపై బ్రేక్ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత

- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం: రేవంత్
- డ్యాము, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు: మంత్రి ఉత్తమ్
- రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- నిజాలు చెప్పలేక హరీశ్ కుంగిపోతున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రాజెక్టుపై శాసనసభలో వాడీ వేడి చర్చ..




హైదరాబాద్: కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ఆర్థిక అవకతవకలను విచారించడానికి తెలంగాణ కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తు కేసును సీబీఐకి అప్పగించనున్నట్లు సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం అసెంబ్లీలో ప్రకటన చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా తెలంగాణ అసెంబీ లో వాడీవేడీగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా హరీశ్రావు వ్యాఖ్యలపై సీఎం స్పందించారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్లు అందుబాటులో ఉన్నాయని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారని గుర్తు చేశారు." హైడ్రాలజీ క్లియ రెన్స్ ఉందని, ప్రాణహిత-చేవెళ్ల కట్టుకోవచ్చని ఆనాడు ఉమాభారతి లేఖలో పేర్కొన్నారు. కానీ, దురాశ, దోపిడీతో మళ్లీ విచారణ చేయాలని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కోరింది. కేంద్ర రాసిన లేఖను మళ్లీ పరిశీలించాలని అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్రావు అధికారులను కోరారు .ప్రాజెక్టు కట్టుకోవాలని 2009లో కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. అప్పటి మంత్రి హరీశ్రావు మొత్తం వ్యవస్థల్ని తప్పుదోవపట్టించారని అన్నారు. వాస్తవాలను జయటపెట్టాడనే అస్టిన్ ఘోష్ కమిషన్ పై అక్కడు వెళ్లగక్కుకున్నారు. తెలంగాణ మాన్ని తప్పు దోవ పట్టించేలా హరీష్ రావు. మాట్లాడుతున్నాడు. ఏ విచారణ కావాలో చెప్పకుండాగా సభను తప్పుకోన పట్టిస్తున్నాడు.తప్పుడు సమాచారాన్ని హరీశ్రావు పదే పదే చెబుతున్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలి. నీళ్లు అందుబాటులో ఉన్నాయని 2009, 2014లో లేఖలు రాశారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు ఉన్నాయని చెప్పినా మీరెందుకు వినలేదు. మహారాష్ట్రతో చర్చ జరిగింది ప్రాజెక్టు ఎత్తు గురించే. ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. తెలంగాణ ప్రజల సొమ్ము రూ. లక్ష కోట్లు దోచుకునేందుకే ఇలా చేశారు. కేసీఆర్కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దుశార కలిగిందేమో. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కేసీఆర్, హరీశ్రావు నిర్ణయం తీసుకున్నారు" అని సీఎం అన్నారు. కేంద్ర మంత్రి ఉమా భారతి రాసిన లేఖలో మొదటి పేజీ మాత్రమే చదివారు.. 3వ పేజీ చదవకుండా సీఎం రేవంత్రెడ్డి సభను తప్పుదోవ పట్టించారని హరీశ్రవు విమర్శించారు.

**డ్యాము, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు: మంత్రి ఉత్తమ్** డ్యాము, బ్యారేజీకు తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేశారని ఎన్డీఎస్ఏ నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమారెడ్డి తెలిపారు. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణమయ్యారని పేర్కొన్నారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై ఉత్తమ్ కుమర్రెడ్డి సభలో చర్చను ప్రారంభించారు . "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.87,449 కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం. కానీ, మేడిగడ్డ.. సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. 3 బ్యారేజీలు 20 నెలలుగా నిరుపయోగంగా మారాయి. ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సీఎం మార్చారని కమిటీ చెప్పింది. మేడిగడ్డలో బ్యారేజీ నిర్మించవద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు.

రూ.38వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి.. రూ.1.47 లక్షల కోట్లతో కాళేశ్వరం మొదలుపెట్టి.. రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టారు. 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే లిఫ్ట్ చేశారు. బ్యారేజీలకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

**రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది: భట్టి విక్రమార్క** : రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. కమీషన్లు దండుకునేందుకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచుకుంటూ పోయారని విమర్శిం చారు.

# మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం

## 42 శాతం పక్కాగా బీసీలకే అమలు చేస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

## బీసీలు అంచెలంచెలుగా ఎదగాలి మంత్రి వాకిటి శ్రీహరి



మున్సిపల్, పంచా యతీరాజ్ చట్టసవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశముంది. తొలుత మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టి చర్చించారు. అనంతరం ఆ బిల్లులకు సభఆమోదం తెలిపింది.

మిగతాప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్లు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ.. ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు కూడా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అంతకుముందు బిల్లులపై చర్చ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. బీసీలు అంచెలంచెలుగా ఎదగాలని తమ ప్రభుత్వం కోరుకుంటోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొని బలపడాలని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. బిల్లుకు భాజపా, భారత రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆ పార్టీలో బీసీ నేతకు శాసనసభాపక్ష నేత పదవి ఇస్తారని అనుకున్నామని.. కానీ అలా జరగలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిని కూడా బీసీని చేయలేదని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామన్నారు. 42 శాతం పక్కాగా బీసీలకే అమలు చేస్తామని మంత్రి చెప్పారు. బీసీ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలుపుతూ.. కేంద్రంలో ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం వల్లే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరగాలని కోరుకోవాలి తప్పితే.. వ్యతిరేకంగా ఎందుకు ఆలోచించాలన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యమని పేర్కొన్నారు.

# పాపం ఫీలయినట్టున్నాడు.. పక్కనే ఉన్నా పాక్ అధ్యక్షుడిని పట్టించుకోని మోదీ, పుతిన్!



చైనాలోని తియాన్‌జిన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన భారత ప్రధాని, రష్యా అధ్యక్షుడు పుతిన్ షరీఫ్ ముందు నుంచే వెళ్తూ కనీసం అతన్ని పట్టించుకోలేదు. దీంతో పాక్ ప్రధాని షరీఫ్ వాళ్లను చూస్తూ పక్కనే నిలబడిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగవైరల్ అవుతున్నాయి.చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (SCO) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ శిఖరాగ్ర సమావేశంలో సెప్టెంబర్ 1న ఉదయం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సమావేశం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతుంది. ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా పలు దేశాల అధినేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోదీ, పుతిన్‌ను సాధరంగా ఆహ్వానించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి ముగ్గురు షెక్‌హ్యాండ్ ఇచ్చుకున్నారు. ఆ తర్వాత ముగ్గరూ అక్కడి నుంచి ముందు వెళ్లారు.అయితే ఎస్‌సీఓ సదస్సులోని సభ్యదేశాల అధినేతలు అందూరా గ్రూప్ ఫొటో దిగేందుకు ఒక చోటుకు వస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఏదో చర్చిస్తూ ముందుకు వెళ్తున్నారు. కానీ అక్కడే నిల్చున్న ఉన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను మాత్రం వారు పట్టించుకోలేదు. దీంతో పాక్ ప్రధాని వారిని చూస్తూ ఉండిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే..ఎన్డీయేకు 324 సీట్లు

## ఇండీ కూటమికి 208 మాత్రమే.. ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే

న్యూఢిల్లీ, : ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు 324 సీట్లు వస్తాయని ఇండియా టుడే-సీ ఓటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే అంచనా వేసింది. ఇందులో బీజేపీ 260 స్థానాలు సాధిస్తుందని పేర్కొంది. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కంటే బీజేపీకి స్థానాలు పెరిగినా... వచ్చేసారీ సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన బలం (272) దక్కదని తెలిపింది. ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండీ కూటమికి 208 సీట్లు మాత్రమే లభిస్తాయని పేర్కొంది. గత ఎన్నికల్లో మొత్తం 543కు బీజేపీ కేవలం 240 స్థానాలే గెలుచుకుంది. ఇది సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన 272 స్థానాల కంటే 32 తక్కువ. అయితే భాగస్వామ్య పక్షాలతో కలిపితే ఎన్డీయేకు 293 స్థానాలు వచ్చాయి. ఇండి కూటమి 234 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలతో ఎన్డీయే పుంజుకున్నట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేను జూలై 1, ఆగస్టు 14 మధ్య నిర్వహించారు.

అన్ని లోక్‌సభ స్థానాల్లోని 54,788 మంది అభిప్రాయాలను సేకరించారు. ఇంకోవైపు.. త్వరలో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం తథ్యమని టైమ్స్ నౌ-జేవీసీ సర్వే అంచనా వేసింది. మొత్తం 243 స్థానాలకు ఎన్డీయే 136 స్థానాలు గెలుచు కుంటుందని పేర్కొంది. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాగఠ్‌బంధన్ 75 స్థానాలకే పరిమితమవుతుందని తెలిపింది. ఆర్జేడీ 52, కాంగ్రెస్ 10 స్థానాలకు పరిమితమవుతాయని సర్వే అంచనా వేసింది. గత ఎన్నికలతో పోలిస్తే ఆర్జేడీకి 23, కాంగ్రెసకు 9 సీట్లు తగ్గుతాయని పేర్కొంది.

# ప్రాజెక్ట్ ఎక్కడ కట్టాలో.. ఎలా కట్టాలో తెలియదు.. శిక్ష తప్పించుకోవాలని చూస్తున్నారు: కోమటిరెడ్డి



మీరు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మీ హయాంలోనే కూలిపోయింది.. తప్పు చేసి శిక్ష నుంచి తప్పించుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం (ఆగస్టు 31) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చ జరిగింది. ఇందులో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సెస్ మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య వాడివేడి చర్చ సాగింది.మీరు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మీ హయాంలోనే కూలిపోయింది.. తప్పు చేసి శిక్ష నుంచి తప్పించుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం (ఆగస్టు 31) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ కట్టాలో.. ఎలా కట్టాలో వారికి తెలీదని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం హడావుడిగా కట్టింది కాబట్టే మీరు కట్టిన ప్రాజెక్ట్ మీ హయాంలోనే కూలిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుర్తు చేశారు. కాళేశ్వరం కమిషన్ సబ్జెక్ట్‌పై మాట్లాడాలని సూచించిన ఆయన.. సభను డైవర్ట్ చేసే ప్రయత్నాలు చేయడం సరికాదని కోమటిరెడ్డి విమర్శించారు. ప్రతిపక్షనేత కేసీఆర్ శాసనసభకు రాకుండా తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. ప్రాజెక్ట్ కూలడానికి తామే కారణమని సభకు వచ్చి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

అయితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌ను క్వాష్ చేయాలనే కోర్టుకు వెళ్లామని హరీష్ రావు తెలిపారు. అసెంబ్లీలో చర్చించవద్దని మేం కోర్టుకు వెళ్లలేదన్నారు. కాళేశ్వరం అద్భుతమని గతంలో కోమటిరెడ్డి చెప్పారని మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు.లఘుచర్చ జరిగింది. ఇందులో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సెస్ మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య వాడివేడి చర్చ సాగింది.

# రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసు.. ఎట్టకేలకు చేధించిన పోలీసులు !



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చెన్నూరు SBI బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి 15.237 గ్రాముల కిలోల బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు SBI బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు.

నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్న SBI లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టుకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు. అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును చేధించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి.. నిందితులను పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# పరాజయం.. విజయానికి సోపానం

## బీజేపీ మాజీ చీఫ్ అన్నామలై

చెన్నై: క్రీడాకారులు ఓటమిచెందితే క్రుంగిపోకూడదని, విజయం కోసం తీవ్రంగా పోరాడాలని, చివరకు ఓటములే విజయానికి సోపానాలవుతాయని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై పేర్కొన్నారు. పుదుకోట సమీపం కీరనూరు వద్ద గన్ షూటింగ్ పోటీల్లో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్, పుదుకోట రాయల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో గన్ షూటింగ్ పోటీలు ఈ నెల 22న ప్రారంభమయ్యాయి.

అన్నామలై బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా అన్నామలై తుపాకీ పట్టుకుని లక్ష్యం కేసి కాల్పులు జరిపారు. ఆ తర్వాత విజేతలకు పతకాలను ప్రదానం చేసి ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలపైనే కాకుండా చదువుపై కూడా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీలో విజేతగా నిలిచిన డీఎంకే ఎంపీ టీఆర్ బాలు మనవడు సూర్యరాజ్‌కు అన్నామలై పతకం ఉన్న ట్యాగ్‌ను మెడలో వేయడానికి ప్రయత్నించినప్పుడు అడ్డుకుని పతకాన్ని చేతిలోకి తీసుకోగా, క్రీడాకారులందరూ అన్నామలైతో గ్రూప్‌ఫొటో తీసుకున్నారు.

# పైన పటారం.. లోనంతా లొటారమే.. కస్టమర్లందరినీ నట్టేట ముంచారు.. హైకోర్టు సీరియస్..




ఆకాశమంత ఎత్తులో కనిపించే హైరైజ్ బిల్డింగ్స్.. కళ్లు జిగేల్మనిపించే అధునాతన వసతులు... కానీ పైన పటారం లోనంతా లొటారమే. నిర్మాణానికి సంబంధించిన రూల్స్ అన్నీ బేఖాతరు. గుడ్డిగా నమ్మి కోట్లు పెట్టి ఫ్లాటు కొనుక్కుంటే తర్వాత నిలువునా మునిగినట్టే! ఈ కక్కుర్తిగాళ్లకు వంతపాడ్డానికి జీహెచ్ఎంసీ కూడా ఎమరెడీ!ఎర్రం విజయ్కుమార్ వేసిన పిటిషన్పై విచారణ జరిపిన హైకోర్టు, నమితా హోమ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గతంలోనే ఆదేశించింది. కానీ, ఉల్లంఘనలు సరిచేయకుండానే నమిత హోమ్స్కి రెండేళ్ల పాటు నిర్మాణ అనుమతుల్ని పునరుద్ధరించింది GHMC నిబంధనలు పాటించకపోతే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చేది లేదంటూ సమర్థించుకుంది GHMC. కానీ, అక్రమ నిర్మాణాన్ని కొనసాగించడానికి ఎలా అనుమతిస్తారు? ఉల్లంఘనలున్నాయని తెలిసినప్పుడే నిర్మాణాన్ని నిలిపెయ్యాలి కదా అని ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. తదుపరి విచారణ వరకు నిర్మాణపనులు జరక్కూడదని, ఆదేశాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని GHMCని హెచ్చరించింది తెలంగాణ హైకోర్టు. ఇటు.. కోట్లు కుమ్మరించి ఫ్లాట్లు బుక్ చేసుకున్న కస్టమర్లు, ఆరేళ్లు దాటినా హ్యాండోవర్ చెయ్యకపోవడంతో లబోదిబోమంటున్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి

## ఎమ్మెల్సీ విజయశాంతి డిమాండ్



కీలక సమయంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ రాకపోవడం ఏమిటని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి నిలదీ శారు. ఆగష్టు 30 న ఆమె కౌన్సిల్ సమావేశాలకు హాజరయ్యే ముందు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో కలిసి గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడు తూ..'అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడే కేసీఆర్ అనారోగ్యానికి ఎందుకు గురవుతారో అర్థం కావడం లేదు. అసెంబ్లీకి రాలేనప్పుడు ఆయన తన పదవికి రాజీనామా చేసి ఫామ్ హౌస్ లోనే ఉండాలి' అని సూచించారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాప్రతినిధులుగా తమవంతు ప్రయత్నాలు చేస్తు న్నామని, ప్రభుత్వం తరపున కూడా మరింత సాయం కోరతామని విజయశాంతి చెప్పారు. వరదలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మాట్లాడేందుకైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలని విజయశాంతి డిమాండ్ చేశారు.

# సీఆర్ఎంపీ రెండో దశకు చకచకా..

- 2,828 వ్యయంతో 1142.54 కి.మీ. పనులకు ప్రతిపాదన
- చార్మినార్ పాత బస్టాండ్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్
- ఆమోదం పలికిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ




కాంప్రెహెన్సివ్ రోడ్డు మొబిలిటీ ప్లాన్ (సీఆర్ఎంపీ) రెండో దశలో భాగంగా ఐదేళ్ల వరకు పాత నియమని బంధనలతో జోన్ల వారీగా ప్యాకేజీని చేపట్టేందుకు జీహె చ్ఎంసీ చకాచకా పావులు కదుపుతోంది.

ఈ మేరకు 1142.54 కిలోమీటర్లు రోడ్డు అభివృద్ధి పనులకు గాను 5.2,828 (2025-2030 ) పెండింగ్ అప్రూవల్ ప్రభుత్వానికి సిఫారసు చేసేం దుకు అంచనా వ్యయాన్ని రివైజ్డ్ చేశారు. దీనికి ప్రభుత్వ మంజూరు కోరుతూ ఆగస్టు 30 న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. అదేవిధంగా చార్మినార్ జోన్లోని చార్మినార్ పాతబస్టాండ్ వద్ద మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం పలికింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్ ఆపరేషన్ అండ్ ట్రాన్స్ఫర్ (డీబీఎఫ్టీ) బేసిస్ ప్రకారంగా 15 ఏళ్లు, ఆ తర్వాత మరో 5 ఏళ్లపాటు ఫెర్ఫార్మెన్స్ కండిషన్ ప్రకారంగా పెంచేందుకు అనుమతించింది. అలాగే ఎల్బీనగర్, హయత్నగర్ సర్కిల్ వార్డు నంబరు-11లో కుమ్మరికుంట చెరువునుంచి రాఘవేంద్ర కాలనీ బస్ డిపో వరకు రూ.6 కోట్లతో చేపట్టే బాక్స్ డ్రెయిన్ నిర్మా ణానికి టెండర్ పిలిచేందుకు పరిపాలనా అనుమతికి కమిటీ ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యా లయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఆగస్టు 30న స్టాడింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావే శంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, ఆయేషా హుమేరా, మహ్మద్ సలీం, మహాలక్ష్మి రామన్గౌడ్, సీఎన్.రెడ్డి, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, వి.జ గదీశ్వర్ గౌడ్, బూరగడ్డ పుష్ప పాల్గొన్నారు. కాగా, సమా వేశంలో మొత్తం 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# సెప్టెంబర్ 1 నుంచి స్టూడెంట్లకు రాగిజావ అందిస్తున్న విద్యా శాఖ



శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సహకారంతో స్కీమ్ అమలురాష్ట్రంలోని సర్కారు స్కూళ్లలోచదివే విద్యార్థులకు సెప్టెంబరు 1 నుంచి రాగిజావ పంపిణీ చేస్తున్నారు. దీని తయారీకి అవసరమైన రాగి పౌడర్, బెల్లం పౌడర్ను సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆగష్టు 30 న ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి స్టూడెంట్లకు రాగిజావ అందించనున్నామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సహకారంతో ఈ స్కీం అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ ట్రస్టురాగి పౌడర్, బెల్లం పౌడర్ను స్కూళ్లకు సరఫరా చేస్తోందన్నారు. రాగిజావను తయారు చేసి, అందించినందుకు ప్రతి గ్లాసుకు రోజుకు 25 పైసల చొప్పున చార్జీలను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కు చెల్లించనున్నారు.

**రెండున్నర నెలల ఆలస్యం...** రాష్ట్రవ్యాప్తంగా 25 వేల బడుల్లో పీఎం పోషణ్ కింద సుమారు 18 లక్షల మందికి మిడ్డే మీల్స్ అందిస్తు న్నారు. అయితే, పిల్లలో పోషకాహార లోపాన్ని నివా రించేందుకు రెండేండ్లుగా రాగిజావ అందిస్తున్నారు. వారంలో మూడు రోజులు కోడిగుడ్డు, మరో మూడు రోజులు రాగిజావ ఇస్తున్నారు. వరుసగా మూడోఏటా అందించేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ అధికా రులు... విద్యా శాఖ, ఫైనాన్స్ శాఖ ఉన్నతాధికారుల కు ప్రపోజల్స్ పెట్టారు. ఏటా సుమారు రూ.35 కోట్ల వరకూ నిధులు అవసరం కాగా, వీటిలో ఏడాది 60 శాతం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు వాళ్లే పెట్టుకో నుండగా, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం అందించను న్నది. ఈ ఏడాది జూన్ 12న స్కూళ్లు ప్రారంభమైనా.. ఫైల్కు ఫైనాన్స్ అధికారులు ఆమోదం తెలపలేదు.

సెక్రటేరియెట్ విద్యా శాఖ ఆఫీసర్లు పట్టించుకోక పోవడంతోనే ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. తర్వాత యూనియన్ల నేతలు, పేరెంట్స్ నుంచి ఒత్తిడి పెరగడంతో గత నెలలో ఫైనాన్స్ శాఖ ఆ ఫైల్ కు క్లియరెన్స్ ఇచ్చింది. కానీ.. విద్యా శాఖ అధికారులు అనుమతించేందుకు మరో నెలన్నర టైమ్ తీసుకున్నారు. తాజాగా సెప్టెంబరు 1 నుంచి అందించేందు కు ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే ఇప్పటికే కొన్ని స్కూల్స్ లో ప్రారంభం అయ్యింది.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్



గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ను ఖరారు చేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇదే కోటాలో ఏడాది కింద ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అమేర్ అలీఖాన్ సభ్యత్వాలను సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. తిరిగి కొత్త పేర్లను సిఫార్సు చేయవచ్చని చెప్పింది. ఈ నేపథ్యం లో ఆగష్టు 30న జరిగిన మీటింగ్లో కోదండరాం, అజారుద్దీన్ను ఎంపిక చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కోదండరాంకు మళ్లీ అవకాశం కల్పిం చగా, అమేర్ అలీఖాన్ స్థానంలో అనూహ్యంగా అజారుద్దీన్ను ఎంపిక చేసింది.

# భారత్ కు శాశ్వత శత్రువులు లేరు

- దేశ శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం: రాజ్నాథ్ సింగ్
- ఈ శతాబ్దం అత్యంత సవాళ్లతో కూడుకున్నది
- డిఫెన్స్ రంగంలో ఆత్మ నిర్భరత సాధించాలి
- రికార్డు స్థాయిలో దేశ రక్షణ రంగ ఎగుమతులు
- ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక వ్యూహాత్మక సన్నద్ధత



భారత్ కు శాశ్వత శత్రువులంటూ లేరని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్ ఎవరినీ శత్రుదేశంగా పరిగణించదని వెల్లడించా రు. దేశ శాశ్వత ప్రయోజనాలే తమకు ముఖ్యమని తెలిపారు. మన రైతులు, ఆంత్రప్రెన్యూర్స్ ప్రయో జనాలకు అత్యంత ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ఆగష్టు 30 న ఎన్డీటీవీ నిర్వహించిన డిఫెన్స్ సమిట్ లో రాజ్నాథ్ సింగ్ ప్రసంగించారు.

నేటి ప్రపంచం చాలా వేగంగా మారుతున్నదని, ప్రతిరోజూ మన ముందు కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణల తో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని తెలిపారు. ఈనేపథ్యంలో ఆత్మ నిర్భరత కేవలం ఒక ప్రయోజనం మాత్రమే కాకుండా అత్యావశ్యకమైనది గా మారిందని చెప్పారు. ట్రంప్ టారిఫ్ లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**సొంత సామర్థ్యాలపైనే ఆధారపడాలి** : ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా దేశ రక్షణ రంగం స్వయం స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉన్నదని రాజ్నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ రంగం పరంగా ఏ దేశంపైనా భారత్ ఆధారపడకూడదని చెప్పారు. 2014లో మన డిఫెన్స్ సెక్టార్ ఎగుమతుల విలువ రూ.700 కోట్లుగా ఉంటే.. అదిప్పుడు రికార్డు స్థాయిలో రూ.24 వేల కోట్లకు చేరిందని చెప్పారు. ఇప్పుడు భారత్ ఒక కొనుగోలుదారు కాదని.. ఎగుమతి దారుగా వేగంగా ఎదుగుతున్నదని వివరించారు.ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఏండ్లనుంచి చేసిన వ్యూహాత్మక సన్నద్ధత ఉందని తెలిపారు. మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వ యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే పదేం డ్లలో 'సుదర్శన చక్ర' అనే ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్తో దేశాన్ని పూర్తిస్థాయి ఏరియల్ సెక్యూరిటీ కిందకు తీసుకొస్తామని చెప్పారు. రక్షణ రంగంలోనే 'సుద ర్శన చక్ర' గేమ్ చేంజర్ అవుతుందని తెలిపారు.

# బ్యాంకు ఖాతాలలో మినిమం బ్యాలెన్స్ లేకపోతే జరిమానా పడుతుందా?




భారత్‌లోని బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు వచ్చిన తర్వాత, బ్యాంకు అకౌంట్ తెరవడం, లోన్ తీసుకోవడం చాలా తేలికైంది, వేగవంతమైంది.కానీ, అదే సమయంలో పలు బ్యాంకులు సర్వీస్ చార్జీలు విపరీతంగా పెరిగాయి.ప్రతి నెలా మీ పొదుపు ఖాతాలో సగటున ఉంచాల్సిన కనీస మొత్తాలను (మినిమమ్ బ్యాలెన్స్‌లను) ఉంచకపోతే, మీరు జరిమానాను చెల్లించాల్సి ఉంటుంది.అంతేకాక, నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువసార్లు ఏటీఎంను వాడితే చార్జీలు చెల్లించాలి.ఆన్‌లైన్ సేవలు అందిస్తూ గత ఐదేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.2,300 కోట్లకు పైగా సంపాదించినట్లు ఇటీవలే ప్రభుత్వం లోక్‌సభలో తెలిపింది.

ఇది మాత్రమే కాక.. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రా సర్వీసుల ద్వారా గత ఐదేళ్లలో రూ. 2,043 కోట్లను ఆర్జించినట్లు తెలిసింది.కనీస మొత్తాలను నిర్వహించనందుకు ఎస్‌బీఐ ఏమైనా జరిమానా విధిస్తుందా అనే ప్రశ్నను పార్లమెంట్‌లో అడిగారు.ఈ ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, " ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం, బ్యాంకులు తమ బోర్డు ఆమోదించిన విధానం ప్రకారం కనీస మొత్తాలను నిర్వహించనందుకు ఖాతాదారులపై చార్జీలను విధించవచ్చు" అని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు అలాంటి చార్జీల ద్వారా గత ఐదేళ్లలో రూ.8,495 కోట్లను ఆర్జించినట్లు చెప్పారు.

**బ్యాంకు సర్వీసులకు బోలెడన్ని చార్జీలు** : చెక్ బుక్ ఫీజులు, యాన్యువల్ డెబిట్ కార్డు ఫీజులు, అకౌంట్ స్టేట్‌మెంట్ ఫిజికల్ కాపీలకు, ఫోన్ బ్యాంకింగ్, డూప్లికేట్ పాస్‌బుక్ జారీ, చెక్ క్యాన్సిలేషన్ వంటి ఎన్నో రకాల సర్వీసులకు బ్యాంకులు కస్టమర్ల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నాయి.అదేవిధంగా, ఒకవేళ కస్టమర్లు కొత్తగా తమ డెబిట్ కార్డు పిన్‌ను జనరేట్ చేసినా బ్యాంకులు చార్జీలను విధిస్తాయి.తగినంత బ్యాలెన్స్ లేకపోతే ఇతర బ్యాంకుల ఏటీఎంల వద్ద రిజక్ట్ అయిన ట్రాన్సాక్షన్స్‌కు కూడా ఫీజులు చెల్లించాల్సి వస్తుంది.నెఫ్ట్ (NEFT) లావాదేవీలకు ప్రతి లక్ష రూపాయలకు కూడా ఫీజు వర్తిస్తుంది.సిగ్నేచర్ అటెస్టేషన్, కార్డులెస్ క్యాష్ విత్‌డ్రాయల్, ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ (ఈసీఎస్) రిటర్న్, చెక్ రిటర్న్, అకౌంట్ క్లోజర్, ఫోటో అటెస్టేషన్ వంటి అన్ని సర్వీసులకు కూడా జీఎస్టీతో సహా ఫీజులను బ్యాంకులకు చెల్లించాలి.

ఉదాహరణకు.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏటీఎం విత్‌డ్రాయల్ ఫీజుల రూపంలో ఎస్‌బీఐ రూ.331 కోట్లను ఆర్జించింది.మిగిలిన 11 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ సమయంలో రూ.925 కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్నాయని ప్రభుత్వం లోక్‌సభలో తెలిపింది.

2025 మార్చి డేటా ప్రకారం.. ఎస్‌బీఐ మాత్రమే దేశంలోని మొత్తం ఏటీఎం విత్‌డ్రాయల్స్‌లో 31 శాతాన్ని కలిగి ఉందని తెలిసింది.

కనీస మొత్తాలపై చర్చ, ఆర్‌బీఐ ఏం సమాధానమిచ్చింది..

అన్ని ప్రైవేట్ బ్యాంకులు, కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు కనీస మొత్తాల (మినిమమ్ బ్యాలెన్స్) నిబంధనలను అమలు చేస్తున్నాయి.అకౌంట్‌లో కనీసం ఉంచాల్సిన మొత్తాలను నిర్వహించకపోతే (మినిమమ్ బ్యాలెన్స్ పెట్టకపోతే).. కస్టమర్లపై జరిమానాలు విధిస్తున్నాయి.

ఇటీవల ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంకు మెట్రోలు, నాన్ మెట్రో నగరాలకు కనీస మొత్తాల పరిమితిని రూ.10 వేల నుంచి రూ.50 వేలకు పెంచి పలు విమర్శలను ఎదుర్కొంది.

ఈ విమర్శల తర్వాత కనీస మొత్తాల పరిమితిని రూ.50 వేల నుంచి రూ.15 వేలకు తగ్గించింది.

బ్యాంకు ప్రకటన ప్రకారం.. ఆగస్టు 1 నుంచి తెరిచే కొత్త పొదుపు ఖాతాలకు ఈ చార్జీలు అమలవుతాయి.సెమీ అర్బన్

ప్రాంతాల్లోని బ్రాంచుల అకౌంట్లకు కనీస మొత్తాల పరిమితిని రూ.25 వేలకు పెంచింది. అంతకుముందు ఈ పరిమితి రూ.5 వేలుగా ఉండేది.అలాగే, గ్రామాల్లోని అకౌంట్లకు కనీస మొత్తాల పరిమితిని రూ.5 వేలకు బదులు రూ.10 వేలు చేసింది.అయితే, కనీస మొత్తాల పరిమితిని సొంతంగా నిర్ణయించుకునే అధికారం ప్రైవేట్ బ్యాంకులకు ఉందని రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా వార్తా సంస్థ ఏఎన్ఐకి చెప్పారు.ఒక్కో బ్యాంకులో ఒక్కో రకంగా కనీస మొత్తాల నిబంధన

భారత్‌లో కనీస మొత్తాల నిబంధనలు ఒక్కో బ్యాంకులో ఒక్కో రకంగా ఉన్నాయి.

ఉదాహరణకు.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అర్బన్ బ్రాంచులలోని అకౌంట్లకు కనీస నెలవారీ బ్యాలెన్స్‌ను రూ.10 వేలు ఉంచాలనే నిబంధన విధించింది.

లేదంటే, ఏడాది ఒక్కరోజుకు మెచ్యూరిటీ అయ్యే ఎఫ్‌డీలో లక్ష రూపాయలను డిపాజిట్ చేసైనా ఉంచాలి.ప్రైవేట్ రంగంలోని కొటక్ మహీంద్రా బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్లకు కనీస మొత్తాల నిబంధన రూ.10 వేల నుంచి రూ.20 వేలు మధ్యలో ఉంది.ఒకవేళ మీ బ్యాంకులో అంతకంటే తక్కువ మొత్తం ఉంటే 6 శాతం చార్జీని విధిస్తుంది.యాక్సిస్ బ్యాంకు నిబంధనల ప్రకారం.. అర్బన్ లేదా గ్రామీణ ప్రాంతాల్లోని ఏ బ్రాంచు అకౌంట్‌లోనైనా మినిమమ్ బ్యాలెన్స్ రూ.10 వేలు ఉంచాలి.

లేదంటే.. ఏడాది లేదా అంతకంటే ఎక్కువ కాలానికి కనీసం రూ.50 వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఉండాలి.ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా నిబంధన ప్రకారం.. మెట్రో శాఖలలో చెక్ ఫెసిలిటీ కోసం త్రైమాసిక సగటు మొత్తం రూ.2 వేలు ఉంచాలి.

అలాగే, సెమీ అర్బన్ బ్రాంచు అకౌంట్లకు అయితే, రూ.వెయ్యి రూపాయలు అవసరం.పంజాబ్ నేషనల్ బ్యాంకు ఈ కనీస మొత్తాల నిబంధనను తొలగించింది.అలాగే, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెట్రో నగరాల్లోని సేవింగ్స్ అకౌంట్లకు రూ.1000 సగటు త్రైమాసిక మొత్తాలు అవసరం.కెనరా బ్యాంకుకు ఎలాంటి మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన లేదు.అలాగే, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో నెలవారీ లేదా త్రైమాసిక బేసిస్‌లో కనీస మొత్తాలను నిర్వహించాల్సిన అవసరం లేదు.ఇండియన్ బ్యాంకులో అయితే, మీకు చెక్ బుక్ కావాలంటే, మెట్రో, అర్బన్ బ్రాంచు అకౌంట్లలో అయితే కనీసం రూ.2500ను మెయింటైన్ చేయాలి.చెక్ బుక్ అవసరం లేదనుకుంటే, రూ.1000 సరిపోతాయి.కనీస మొత్తాలను నిర్వహించాలని అప్పట్లో ఎస్‌బీఐ చెప్పేది. వాటి నుంచి భారీ మొత్తంలో లాభాలను కూడా ఆర్జించేది.2017 ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య కాలంలో కనీస మొత్తాలను నిర్వహించనందుకు కస్టమర్ల నుంచి జరిమానాల రూపంలో ఎస్‌బీఐ రూ. 1771 కోట్లను సేకరించింది. అలాగే, 2017 జులై నుంచి సెప్టెంబర్ క్వార్టర్‌లో రూ.1581 కోట్ల లాభాలను ఆర్జించింది.ఆ తర్వాత 2020లో కనీస మొత్తాల నిబంధనను ఎస్‌బీఐ తొలగించింది.

కనీస మొత్తాలను నిర్వహించనందుకు బ్యాంకులు ఎందుకు చార్జీలు విధిస్తాయి?

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం.. అకౌంట్‌ను నిర్వహించినందుకు, సర్వీసు అందించినందుకు అయిన ఖర్చులను భరించేందుకు బ్యాంకులు కనీస మొత్తాల నిబంధనను తీసుకొచ్చాయి.

సేవింగ్స్ అకౌంట్లలో కనీస మొత్తాలను నిర్వహించకపోతే కస్టమర్ల నుంచి బ్యాంకులు చార్జీలు వసూలు చేస్తాయి. సేవింగ్స్ అకౌంట్లకు చెందిన కనీస మొత్తాలపై ఆర్‌బీఐ ఎలాంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు.

ప్రస్తుతం ఎస్‌బీఐ, బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, మరికొన్ని ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులలో కనీస మొత్తాలను నిర్వహించనందుకు ఎలాంటి చార్జీలు విధించడం లేదు.  కొన్ని బ్యాంకులు చెక్ సదుపాయం కోసం కనీస మొత్తాలను నిర్వహించాలని కోరుతున్నాయి.

కనీస మొత్తాలను నిర్వహించకపోతే జరిమానా ఎంత.

సగటున ప్రతి నెలా ఉంచాల్సిన కనీస మొత్తాలను కస్టమర్లు ఉంచకపోతే భారీ మొత్తంలో జరిమానాలను చెల్లించాలి.

ఉదాహరణకు.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్‌లో కనీస మొత్తాలను ఉంచకపోతే.. రూ.300 నుంచి రూ.600 వరకు జరిమానా ఉంది.అలాగే, యాక్సిస్ బ్యాంకు రూ.50 నుంచి రూ.600 వరకు పెనాల్టీ విధిస్తుంది.ఎంత మినిమమ్ బ్యాలెన్స్ తగ్గిందో దానిపై ఒక పర్సంటేజ్ రూపంలో ఈ చార్జీలను బ్యాంకులు విధిస్తాయి.

బ్యాంకింగ్ సేవల్లో సమస్యలున్నాయా! ఆర్ బి ఐ కిఫిర్యాదు చేస్తే సరి

ప్రస్తుతం రోజువారీ జీవితంలో ఆర్థిక లావాదేవీలు నిత్య కృత్యమై పోయాయి. అవి బ్యాంకుల ద్వారా కావచ్చు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్బీఎఫ్సీలు) లేదా డిజిటల్ పేమెంట్స్ కావచ్చు. టెక్నాలజీ పుణ్యమాని వీటి సేవలు ఎంత సులభమయ్యాయో అదే సమయంలో సమ స్యలూ పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన ఉండదు. ఉన్నా.. అది మొక్కుబడిగానే ఉంటోంది. అయితే వీటన్నిటికి పరి ష్కారం చూపేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ప్రత్యేకంగా ఒక ఆన్లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసు కువచ్చింది. లావాదేవీలు లేదా ఇతరత్రా బ్యాంకింగ్ సమ స్యలు ఏమైనా ఉంటే ఖాతాదారులకు తన కంపయెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఆర్బీఐ పరిష్కారం చూపుతోంది. ఆ

వివరాలు మీకోసం..

ఎప్పుడు ఫిర్యాదు చేయాలి?

సేవల్లో లోపాలు ఉంటే ముందు సంబంధిత బ్యాంకు, ఎన్బీఎఫ్సి లేదా డిజిటల్ పేమెంట్ చానల్ పార్టనర్ కే ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా పరిష్కరించాలి. ఈ నెలు రోజుల్లో వాటి నుంచి సమా ధానం రాకపోయినా, వచ్చినా వారి సమాధానం మీకు సంతృప్తికరంగా లేకపోయినా నేరుగా %బీకీరీ.జీలీరి.కిజీవీ.రిదీ% కి ఫిర్యాదు చేయవచ్చు.

పరిష్కార ప్రక్రియ..

మీ ఫిర్యాదు అందిన వెంటనే ఆర్బీఐ. పరిష్కారం కోసం సంబంధిత సంస్థలకు పంపిస్తుంది. సంబంధిత సంస్థలు దీనికి నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలి. సమాధానం రాకుంటే అంబుడ్స్మన్ రంగంలోకి దిగు తుంది. ఇందుకు మీ నుంచి మరింత సమాచారం అవసర మైతే అడుగుతుంది. అవసరమనుకుంటే సంబంధిత సంస్థ, ఫిర్యాదు చేసిన ఖాతాదారుడి మధ్య అంబుడ్స్మన్ మధ్య వర్తిత్వం వహించి సమస్య పరిష్కరిస్తుంది. సీఎంఎస్ పోర్టల్ ద్వారా అందే ఫిర్యాదుల్లో చాలా వరకు నెల రోజుల్లో పరిష్కారమవుతాయి. మధ్యవర్తిత్వం విఫలమైతే అంబుడ్మన్ నిర్ణయం తీసుకుంటుంది. ఆ నిర్ణయం మీకు అంగీకారమైతే సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా కచ్చి తంగా దాన్ని అమలు చేయాలి.

నచ్చకపోతే?

అంబుడ్స్ మన్ తీర్పు ఫిర్యాదుదారుడికి నచ్చితే సరి. లేకపోతే తీర్పు వెలువ డిన నెల రోజుల్లోగా ఆర్బీఐకే చెందిన అప్పిలేట్ అథారిటీకిఅప్పీల్ చేసుకోవచ్చు. ఈ సంస్థ తీర్పు కూడా నచ్చకపోతే పిర్యాదుదారుడు కన్స్యూమర్ కోర్టు లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.

అంతా ఉచితం.

ఆర్బీఐ సీఎంఎస్ పోర్టల్ సేవలు పూర్తిగా ఉచితం. బ్యాంకులు, ఎన్బీఎఫ్ సీలు లేదా పేమెంట్ చానల్స్ ఆఫీసు మెట్లు ఎక్కకుండానే మీ ఫిర్యాదులను ఈ పోర్టల్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చు. కాకపోతే అన్ని సాక్ష్యాలు పక్కాగా ఉండాలి.

వేటిపై ఫిర్యాదు చేయవచ్చు?

- బ్యాంకింగ్ అంబుడ్స్మన్ పరిధిలోకి వచ్చే ఈ కింది అంశాలన్నిటిపైనా అర్బీఐకి ఫిర్యాదు చేయవచ్చు.
- సేవా లోపాలు
- చెల్లింపుల్లో ఆలస్యం లేదా అసలు చెల్లించకపోవడం
- పొరపాటుగా డెబిట్ చేసిన మొత్తాన్ని తిరిగి బదిలీ చేయకపోవడం
- ఏటీఎం లేదా యూపీఐ లావాదేవీలు విఫలమవడం
- మీ ఖాతా నుంచి అనధికారికంగా డెబిట్ చేయడం
- రుణాల మంజూరు, చెల్లింపుల్లో సమస్యలు.

సమాచార యోగి న్యూస్ సబ్–ఎడిటర్: దుర్గా ప్రసాద్ 9010242908

# ఉద్యోగంలో ఉంటూ చనిపోతే రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా : ఈపీఎఫ్‌వో

సర్వీసులో ఉన్నప్పుడు చందాదారులు చనిపోతే ఇచ్చే ఎక్స్రేషియాను 'ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ' (ఈపీఎఫ్వో) రూ. 8.8 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచింది. కొత్త నిబంధన ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. 2026 ఏప్రిల్ 1 నుంచి ఈ ఎక్స్రేషియా ఏటా 5% పెరుగుతుందని వెల్లడించింది.




**సగంమందికి అరకొరగానే పింఛన్** : ఈపీఎఫ్వో ఆధ్వర్యంలో నడుస్తున్న 'ఉద్యోగుల పింఛన్ పథకం (ఈపీఎస్)–1995' కింద ప్రతి ఇద్దరు పింఛన్దారుల్లో ఒకరికి అందేది నెలకు రూ.1,500 కంటే తక్కువేనని ప్రభుత్వం వెల్లడించింది. 81.48 లక్షల మంది పింఛనర్లలో కేవలం 53,541 మందికే రూ.6,000 పైబడి అందుతోందని తెలిపింది. కేంద్ర కార్మిక–ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజె ఈ విషయాన్ని రాజ్యసభకు గురువారం లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. నిర్వహ ణలో లేని ఖాతాల్లో పీఎఫ్ సొమ్ము రూ.10,898 కోట్లు ఉందన్నారు.

# ప్రమాదకరంగా పాలిథిన్ వినియోగం..

- హోటళ్లలో యథేచ్ఛగా పాలిథిన్ కవర్లు, ప్లేట్ల వాడకం ప్రజారోగ్యానికి చేటు అంటున్న నిపుణులు పట్టించుకోని మున్సిపల్, నగర పంచాయతీ అధికారులు.
- పాలిథిన్ వినియోగం ఎంత ప్రమాదకరమో తెలిసినా వినియోగానికి అడ్డుకట్ట వేయ లేకపోతుంది ప్రభుత్వం... ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా, ఎన్ని ఫైన్లు వేసినా వినియోగం మాత్రం ఆగటం లేదు



రంగారెడ్డి జిల్లా: రంగారెడ్డి జిల్లా లోని అన్ని పంచాయతీలలోని హోటళ్లలో, కిరాణా షాప్ లలో విచ్చలవిడిగా పాలిథిన్ వస్తువులు వినియోగిస్తున్నారు. ఆహార పదా ర్థాల ప్యాకింగుకు, వడ్డనకు నిషేధిత పాలిథిన్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులను ఉప యోగిస్తున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నా రని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్, పాలిథిన్ నిషేధం అమల్లో ఉన్నప్పటికీ మున్సిపల్, మండలం, గ్రామ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా లోని అన్ని నగర పంచాయతీ, మున్సిపల్ లలో ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువుల వినియోగం, విక్రయాలు నిషేధం గత చాలాకాలంగా అమల్లో ఉంది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పట్టణంలో నిషేధిత పాలిథిన్ కవర్లు, గ్లాసులు, సంచులు, ప్లేట్లు వాడకూడదు. అయితే పట్టణానికి చెందిన హోటళ్ల యజమానులు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా పాలిథిన్ వస్తువులు వినియోగిస్తున్నారు. ఆహార పదార్థాల ప్యాకిం గుకు,వడ్డనకు పాలిథిన్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులను విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారు. వేడి పదార్థాలను పాలిథిన్ కవర్లలోనే ప్యాకింగ్ చేస్తున్నారు. గంటల తరబడి పాలిథిన్ క "వర్లల్లోనే నిల్వ ఉంచి, పట్టణవాసులకు విక్రయిస్తున్నారు. అలాగే వడ్డనకు సైతం ప్లాస్టిక్, పాలిథిన్ పొరలున్న ప్లేట్లను వినియోగిస్తున్నారు. టీ షాపుల్లో వేడి టీ ప్యాకింగుకు సైతం పాలిథిన్ కవర్లు వాడుతున్నారు. దీంతో పట్టణ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో వైద్యులు ప్రస్తావించారు.

అయినా మున్సిపల్, నగర పంచాయతీ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అడపాదడపా దాడులు చేసి, ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువులను స్వాధీనం చేసుకునేవారు. అయితే గత కొంతకాలంగా నిషేధం విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో హోటల్ యజ మానులు విచ్చలవిడిగా పాలిథిన్ వినియోగిస్తూ, ప్రజారోగ్యంతో చెలగాటమాడు తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా టికైనా మున్సిపల్ నగర పంచాయతీ అధికారులు స్పందించి, పట్టణంలో పూర్తిస్థాయిలో పాలిథిన్ నిషేధించాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఈ విష యాన్ని నగర పంచాయతీ కమిషనర్ ఒకరి వద్ద ప్రస్తావించగా.. పట్టణంలో పాలిథిన్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కారు నుంచి కవిత ఔట్

## కేసీఆర్ కూతురుపై బీఆర్ఎస్ సస్పెన్షన్ వేటు




అందరు ఊహించి నట్టుగానే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నదని, పార్టీ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ రావు... కవితను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ టి.రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ పేరిట ప్రకటన విడుదలైంది. మద్యం కేసులో జైలుకు వెళ్లొచ్చిన అనంతరం కవిత పార్టీలోని అగ్రనేతలనే లక్ష్యంగా చేసుకొని వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్టీ నిర్ణయాలను తప్పుబడుతున్నారు. బీజేపీ విషయంలోనూ, బీసీ బిల్లుల విషయంలోనూ పార్టీ వైఖరిని విమర్శించారు. పార్టీ రజతోత్సవ వేడుకలపైనా ఆమె విమర్శనాస్త్రాలు సంధిస్తూ తండ్రి కేసీఆర్ కు రాసిన లేఖను మీడియాకు లీకు చేయడంతో, అమెరికా పర్యటన నుంచి వచ్చిన తర్వాత పరోక్షంగా కేటీఆర్ ను టార్గెట్ చేశారు. ఇప్పుడు మరోసారి అమెరికా నుంచి రాగానే తండ్రిపై సీబీఐ విచారణకు... హరీష్ రావు,సంతోష్ రావు మెగా కృష్ణారెడ్డిలే కారణమని, వారి అవినీతితో కేసీఆర్ అప్రతిష్ట పాలవుతున్నారని, అలాంటప్పుడు పార్టీ ఉంటే ఎంత...?" పోతే ఎంత అంటూ సంచలన వ్యాఖ్యలు చేయడం తెల్సిందే. ఈ ఆరోపణలను పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.

# రైళ్ల టాయిలెట్లలో నీళ్ల సమస్యపై ఏడాదిలో లక్ష ఫిర్యాదులు



ఢిల్లీ: రైళ్ల టాయిలెట్లు, వాష్ బేసిన్లలో నీళ్లులేవంటూ 2022-23లో లక్షకు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు పార్లమెంటుకు సమర్పించిన నివేది కలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. దూరప్రాంత రైళ్లలో పరిశుభ్ర తకు సంబంధించి 2018-23 మధ్య రైల్వే పని తీరుపై వివరాలు దీనిలో రూపొందించింది. ఒక్క 2022-23లోనే 1,00,280 ఫిర్యాదులు రాగా వీటిలో 33,937 కేసులను సకాలంలో పరిష్క రించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు వెల్లడించింది.

- ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్లు పూర్తిస్థా యిలో వినియోగంలో లేవని పేర్కొంది. నిర్వహణ వైఫల్యం వల్ల 'క్లీన్ ట్రైన్ స్టేషన్' కార్య క్రమం పూర్తిస్థాయి సేవలు అందించలేకపోతోం దని విమర్శించింది. ఆన్బోర్డు హౌస్ కీపింగ్ సర్వీసులపై మాత్రం ప్రయాణికులు సంతృప్తితో ఉన్నట్లు తెలిపింది.
- బయో టాయిలెట్ పరిశుభ్రతపై 50శాతం మాత్రమే సంతృప్తి వ్యక్తంచేశారు. రెండు జోన్లలో ఇది 10శాతం కంటే తక్కువగా ఉంది.
- రైళ్లలో పరిశుభ్రత పనులకు తుది కేటాయిం పుల కంటే వాస్తవిక ఖర్చులు కొన్ని జోన్లలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కోచ్లలో కచ్చితమైన పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని సూచిం చింది.

# వాట్సాప్ సందేశాలతో 'అట్రాసిటీ' చెల్లదు..

## ప్రైవేట్ సందేశాలతో కేసు నమోదు కుదరదు

## అవమానించే ఉద్దేశంతో అందరి ముందు దూషించనప్పుడు ఆ కేసు వర్తించదు: హైకోర్టు స్పష్టీకరణ




హైదరాబాద్: వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా ప్రైవేట్గా పంపిన సందేశాలతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. అవమానించే ఉద్దేశంతో అందరి ముందు కులం పేరుతో దూషించనప్పుడు ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద కేసు పెట్టడం కుదరదంటూ పిటిషనర్లపై కేసును కొట్టివేసింది. చట్టంలోని సెక్షన్ 3(1)(5), ?? 3(1)(2) .. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను అవమానించడమే లక్ష్యంగా అందరి ఎదుట దూషిస్తేనే దాన్ని బహిరంగంగా జరిగిన ఘటనగా భావించాలని చెప్పింది. క్రాంతికిరణ్ (ఎస్సీ), నిరుపమా దాడి (కాపు) క్లాస్మేట్స్. వేర్వేరు కులాలకు చెందినవారు. వీరు 2014లో వివాహం చేసుకున్నారు. తర్వాత పలు కారణాలతో వారు విడిపోయారు. ఈ క్రమంలో నిరుపమ, ఆమె కుటుం బ సభ్యులు తనను కులం పేరుతో దూషించారని, తన దుస్తులను తగలబెట్టారని, తర్వాత విడాకులు కోరుతూ సందేశాలు, ఈ మెయిల్ ద్వారా బెదిరించారని క్రాంతి ఫిర్యాదు చేశారు. దీంతో నిరుపమ, ఆమె తండ్రి అనుపమ బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనేపథ్యంలో ఎఫ్ఆర్ను రద్దు చేయాలని కోరుతూ వారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రజల మధ్య దూషణలు జరగలేదని, ఇది కేవలం వారి కుటుంబ వివాదం మాత్రమేనని వాదించారు. ఇంకా సాక్షులను విచారించాల్సి ఉన్నందున ఎఫ్ఆర్ను కొట్టివేయొద్దని క్రాంతి తరపు న్యాయవాది, ఏపీపీ కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కుల దూషణ బహిరంగంగా జరిగినట్లు బయటి వ్యక్తులెవరూ వెల్లడిం చలేదని, ఇది వారి కుటుంబ వివాదం మాత్రమేనని స్పష్టంచేశారు. విచారణ కొనసాగించడం చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనన్నారు. పిటిషనర్లపై నమోదైన అట్రాసిటీ కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు.

# ల్యాబ్లో తయారైన మానవ కిడ్నీ

న్యూఢిల్లీ, : కృత్రిమ అవయవాల వైద్యం కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ల్యాబ్లో అభివృద్ధి చేసిన ఓ మానవ మూత్రపిండం నమూనా వైద్య చరిత్రలోనే అత్యధిక రోజులు క్రియాశీలకంగా ఉండి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఆ కిడ్నీ ఆర్గనాయిడ్ను ఇజ్రాయెల్ డాక్టర్లు ఓ ల్యాబ్లో తయారు చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఆ కిడ్నీ రికార్డు స్థాయిలో 34 వారాలకు పైగా పనిచేసింది. ఇది అవయవాల పునరుత్పత్తి వైద్యంలో ఓ మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. దీర్ఘకాలం ఉన్న కిడ్నీని ల్యాబ్లో సృష్టించడం విజయవంతమైన నేపథ్యంలో ఇక క్లినికల్ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఓ అధ్యయనం వెల్లడించింది. ప్రఖ్యాత ఎంబో జర్నల్ ఆ అధ్యయనాన్ని ప్రచురించింది. ఇజ్రాయెల్లోని టెల్ హషోమెర్లో ఉన్న షెబా మెడికల్ సెంటర్ బృందం, టెల్ అవీవ్ యూనివర్సిటీతో కలిసి 3డీ సింథటిక్ కిడ్నీని అభివృద్ధి చేసింది.



గతంలో ఇలాంటి కృత్రిమ కిడ్నీలు నాలుగు వారాలు మాత్రమే ఉంటే.. ఇది అంత కంటే చాలా ఎక్కువ కాలం పనిచేసింది. అయితే ఇది ఇంకా అవయవ మార్పిడికి సిద్ధం కాలేదు. కృత్రిమ అవయవాల్లోని జీవ అణువుల ద్వారా మూత్రపిండాలను మరమ్మతు చేసే అవకాశం ఉందని డాక్టర్ బెంజమిన్ డెకెల్ చెప్పారు.

# హైదరాబాద్ మూసీ నదిలో 5 నెలల గర్భిణి శరీర భాగాలు, ఈ హత్య ఎలా బయటపడిందంటే..





ఐదు నెలల గర్భవతి అత్యంత దారుణంగా హత్యకు గురైన ఘటన హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో జరిగింది. ఆమెను భర్తే పాశవికంగా హత్య చేసినట్లుగా పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజ తెలిపారు.రాచకొండ పోలీసు కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. స్వాతి అనే మహిళను హత్య చేశాక ఆమె శరీర భాగాలను భర్త మహేందర్ రెడ్డి మూసీ నదిలో పడేసినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.కేసుకు సంబంధించి మల్కాజ్‌గిరి డీసీపీ పీవీ పద్మజ వివరాలు వెల్లడించారు.

**కులాంతర వివాహం.. తరచూ గొడవలు..** : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం కామారెడ్డిగూడకు చెందిన సామల మహేందర్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన బి.స్వాతి అలియాస్ జ్యోతి(21)కి పరిచయం ఉంది. అది ప్రేమగా మారి, నిరుడు జనవరిలో కూకట్‌పల్లిలోని ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్నారు.మహేందర్‌ది 'రెడ్డి' సామాజికవర్గం కాగా, స్వాతిది యాదవ సామాజికవర్గం.

మొదట ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు ఒప్పుకోలేదని, తర్వాత అంగీకరించి వివాహం చేశారని పోలీసులు చెప్పారు. పెళ్లయ్యాక దంపతులు హైదరాబాద్‌లో కాపురం పెట్టారు.

మహేందర్ రెడ్డి ర్యాపిడో బైకు రైడర్‌గా పనిచేస్తుండగా.. స్వాతి గతంలో కొన్ని రోజులపాటు కాల్ సెంటర్‌లో పనిచేసి, మానేశారు.

అయితే, బోడుప్పల్ బాలాజీహిల్స్‌లో ఏడెనిమిది నెలలు ఉన్నాక, తర్వాత చిలుకానగర్‌కు మారారు. తిరిగి దాదాపు 20 రోజుల కిందట మళ్లీ బాలాజీహిల్స్‌లోని అదే ఇంటికి మారినట్లుగా పోలీసులు చెప్పారు.

స్వాతి ఐదు నెలల గర్భిణి అని డీసీపీ తెలిపారు.ఆగస్టు 27న మెడికల్ చెకప్ తర్వాత ఇంటికి వెళ్లాలని మహేందర్ రెడ్డిని ఆగస్టు 22వ తేదీన స్వాతి అడిగారు. అందుకు భర్త ఒప్పుకోకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత స్వాతిని చంపాలని మహేందర్ నిర్ణయించుకున్నారు అని డీసీపీ పద్మజ చెప్పారు.

ఆగస్టు 23వ తేదీ సాయంత్రం నాలుగున్నర సమయంలో మరోసారి గొడవ జరగడంతో, స్వాతిని మహేందర్ అత్యంత దారుణంగా హత్య చేశారని డీసీపీ చెప్పారు.తర్వాత ఆమె శరీర భాగాలను తీసుకెళ్లి మూసీ నదిలో పడేసినట్లుగా విచారణలో తేలినట్లు పోలీసులు చెప్పారు.

**హత్యకు కారణంపై పోలీసులు ఏం చెబుతున్నారంటే..**

పెళ్లైన నెల రోజుల తర్వాత నుంచే మహేందర్ రెడ్డి, స్వాతి మధ్య గొడవలు మొదలయ్యాయని డీసీపీ పద్మజ తెలిపారు.గత సంవత్సరం ఏప్రిల్‌లో మహేందర్ రెడ్డిపై గృహహింస చట్టం కింద వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో స్వాతి కేసు పెట్టారు. తర్వాత పెద్దలు రాజీ కుదర్చడంతో హైదరాబాద్‌కు వచ్చి ఉంటున్నారు అని ఆమె చెప్పారు.ఆ తర్వాత కూడా, భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతూనే ఉన్నాయన్నారు డీసీపీ పద్మజ. ఈ క్రమంలో స్వాతిని చంపాలని మహేందర్ ముందుగానే నిర్ణయించుకుని హత్య చేశారని చెప్పారు.అత్యంత క్రూరంగా

హత్య చేయడంతోపాటు ఆధారాలు మాయం చేసేందుకు ప్రయత్నించారని డీసీపీ వివరించారు.

**ఎలా బయటపడింది?** ఆగస్టు 23న సాయంత్రం 7 గంటల సమయంలో క్యాప్ పెట్టుకుని, చేతిలో కవర్ పట్టుకుని మహేందర్ రెడ్డి బయటకు వెళ్లడం చూశానని, ప్రస్తుతం అదే బిల్డింగ్‌లో ఉంటున్న సుజాత అనే మహిళ మీడియాతో చెప్పారు. నేను వెల్లుల్లి పొట్టు తీసుకుంటూ అరుగుమీద కూర్చున్నా. ఆ సమయంలో చేతిలో సంచి పట్టుకుని మహేందర్ రెడ్డి బయటకు వెళ్లారు" అని ఆమె చెప్పారు. శనివారం సాయంత్రం 7.10 గంటల సమయంలో చేతిలో క్యారీ బ్యాగ్ పట్టుకుని మహేందర్ రెడ్డి బయటకు వెళ్లినట్లుగా సీసీ కెమెరాలో రికార్డైంది. ఆ కవర్‌లోనే స్వాతి శరీర భాగాలను తీసుకెళ్లి హైదరాబాద్ శివారులోని మూసీ నదిలో పడవేసినట్లుగా డీసీపీ పద్మజ చెప్పారు. మూడుసార్లు మూసీ నది వద్దకు వెళ్లి వచ్చాక, స్వాతి కనిపించడం లేదంటూ తన చెల్లెలు చంద్రకళకు ఫోన్ చేసి చెప్పారు మహేందర్ రెడ్డి.

మహేందర్ రెడ్డి, స్వాతి మధ్య తరచూ గొడవలు జరుగుతున్న విషయం ఆయన చెల్లెలు చంద్రకళకు తెలుసు. వెంటనే ఆమె హైదరాబాద్‌లో ఉండే బంధువు గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తికి సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి పోలీసుల వద్దకు తీసుకెళ్లారు. మిస్సింగ్ విషయంపై ఫిర్యాదు చేయాలని మహేందర్ రెడ్డి భావించారు. పోలీసులకు అనుమానం వచ్చి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో హత్య చేసినట్లుగా అంగీకరించారు అని డీసీపీ చెప్పారు. మహేందర్ రెడ్డిని మూసీ నది వద్దకు తీసుకెళ్లారు పోలీసులు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా మూసీ నదిలో డీఆర్ఎఫ్(డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో వెతికించారు. అయితే, శరీర భాగాలు లభించలేదని డీసీపీ పద్మజ చెప్పారు. గతంలో స్వాతి గర్భవతి అయినప్పుడు.. అప్పుడే పిల్లలు వద్దని ఒప్పించి అబార్షన్ చేయించారని, మరోసారి ఆమె గర్భం దాల్చడం కూడా మహేందర్ రెడ్డికి నచ్చలేదని పోలీసులు చెబుతున్నారు.

**తల్లిదండ్రులు ఏమంటున్నారంటే..** స్వాతి హత్య విషయం తెలుసుకుని ఆమె తండ్రి రాములు సహా ఇతర బంధువులు మేడిపల్లి పోలీసుస్టేషన్‌కు చేరుకుని బోరున విలపించారు. పెళ్లికి ఒప్పుకోక పోవడంతో తమతో స్వాతి మాట్లాడటం లేదని, అప్పట్నుంచి మాటల్లేవని రాములు చెప్పారు. పెళ్లయ్యాక హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. రెండుసార్లు గొడవలు జరిగితే ఇంటికి వస్తే సర్దిచెప్పి పంపించాం అని రాములు మీడియాతో చెప్పారు. తన కుమార్తెను చంపినందుకు మహేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని రాములు డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లుగా చెప్పారు. ఈ విషయంపై మహేందర్ రెడ్డి తండ్రి సోమిరెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నించింది. ప్రస్తుతం నేను ఏమీ మాట్లాడలేను. గతంలో గొడవలు పడినా సర్ది చెప్పాం. ఇలా అవుతుందని అనుకోలేదు" అని సోమిరెడ్డి అన్నారు. మహేందర్ రెడ్డి ఇచ్చిన నేరాంగీకర వాంగ్మూలం ఆధారంగా సాంకేతిక, ఇతర ఆధారాలు సేకరిస్తున్నామని పోలీసులు చెప్పారు. ఇంట్లో దొరికిన శరీర భాగానికి డీఎన్ఏ టెస్టు చేశాక స్వాతి కుటుంబ సభ్యులకు అప్పగిస్తాం" అని డీసీపీ పద్మజ వివరించారు. కేసు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోంది" అని ఆమె చెప్పారు.

# పహల్గామ్ ఉగ్రదాడిపై ఎన్ఐఏ కీలక ప్రకటన..

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్, బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిపై ఎన్ఐఏ స్పందించింది. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల సంఖ్యపై అధికారిక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిలో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పాల్గొన్నారని వెల్లడించింది. 'ఆపరేషన్ మహదేవ్' తర్వాత ఎన్ఐఏ మొదటిసారిగా అధికారిక ప్రకటన చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల సంఖ్యపై ఎన్ఐఏ అధికారిక ప్రకటన ఇవ్వడం వెనుక ఓ బలమైన కారణం ఉంది.

పహల్గామ్ ఉగ్రదాడి నుంచి ప్రాణాలతో బయటపడిన బాధితులు తమపై నాలుగు నుంచి ఐదుగురు ఉగ్రవాదులు దాడి చేసినట్లు చెప్పారు. జమ్మూకాశ్మీర్ పోలీసులు కూడా నలుగురి కంటే ఎక్కువమందే దాడిలో పాల్గొన్నారని, ఉగ్రవాదులతోపాటు స్థానికులు కూడా భాగమయ్యారని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఎన్ఐఏ స్పష్టత ఇచ్చింది. పాకిస్తాన్‌కు చెందిన ముగ్గురు టెర్రరిస్టులు మాత్రమే ఈ దాడిలో పాల్గొన్నారని స్పష్టం చేసింది. ఎన్ఐఏ దర్యాప్తులో ఏం తేలిందంటే.. ఆ ముగ్గురు బైసరన్ లోయలో దాడి చేయడానికి ముందు రెక్కీ నిర్వహించారు.

ఆ లోయ నిర్మానుష ప్రదేశంలో ఉండటం.. పోలీసుల బందోబస్తు తక్కువగా ఉండటంతో దాన్నే ఎంచుకున్నారు. ఎక్కువ మంది టూరిస్టులు అక్కడి వస్తుండటం కూడా ఓ ప్రధాన కారణం.

ఆ ముగ్గురు ఉగ్రవాదులు 3 వేలు ఖర్చు పెట్టి అక్కడే బస చేశారు. ఉగ్రవాదులకు బస ఏర్పాటు చేసిన వారిని కూడా ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలెట్టాయి. జులై నెలలో ముగ్గుర్నీ కాల్చి చంపేశాయి. ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ షా స్వయంగా వెల్లడించారు.

# ఏ యాంటీబయాటిక్ వాడాలి?
## - సూచించే పరికరం సిద్ధం ! - 3 గంటల్లోనే ఫలితం !




చెన్నై: రోగుల్లోని బ్యాక్టీరియా, వైరస్ లను నిరోధించేందుకు వాడే మందుల ప్రభావం క్రమంగా తగ్గిపోతోంది. ఫలి తంగా ఇన్ఫెక్షన్లు పెరిగి ఆ తీవ్రత కాస్తా మరణాలకు దారితీస్తోంది. ఈ తీవ్రతను యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) అంటున్నారు. వైద్య సమస్యల్లో టాప్-10లో ఇది కీలకంగా ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంటోంది. ఈ రీసెర్చ్ పార్క్ నేపథ్యంలో ఐఐటీ మద్రాస్ పరిశోధకులు కొత్త ఆవిష్కరణ చేశారు. తక్కువ ధరలో అందు బాటులోకి తీసుకొచ్చేలా, రోజుల తరబడి కాకుండా 3 గంటల్లోనే పరీక్షల ఫలి తాన్నిచ్చే పరికరాన్ని ఆవిష్కరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ‘కల్చర్’ వంటి పరీక్షా పద్ధతుల ద్వారా బ్యాక్టీరియా తీవ్రతను గుర్తించేందుకు 48-72 గంటల సమయం పడుతోందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరీక్షల్ని సులభతరం చేస్తూ తమ పరిశోధన సాగిందని వారంటున్నారు. తమ ఆవిష్క రణను చిప్ ఆధారిత ‘ఎలక్ట్రోకెమికల్ మైక్రోఫ్లూయిడ్ డివైజ్’ అని పిలుస్తున్నట్లు వివరించారు. యాంటీమైక్రోబయల్ ససెప్టిబిలిటీ టెస్ట్ కోసం దీన్ని వినియోగి స్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఫలితాలను 3 గంటల్లోనే గుర్తించవచ్చని చెబుతు న్నారు. పెద్ద ఆసుపత్రుల్లో ఐసీయూల్లో తీవ్ర జబ్బుతో పోరాడుతున్న రోగు లకు ఇదెంతో కీలకంగా మారబోతోందని పేర్కొన్నారు. రీసెర్చ్‌పార్క్ టెక్నాలజీ ఇన్నోవేషన్ డైరెక్టర్ శరణ్య గోపాలకృష్ణన్, రీసెర్చ్ స్కాలర్ దీక్షామాల్, వైబీజీ వర్మ ఇన్స్టిట్యూట్ ఛైర్ ప్రొఫెసర్ సుబ్రమణియం పుష్పవనం, అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ రిచా కర్మాకర్ తదితరులు ఆవిష్కర్తలుగా ఉన్నారు.

- రోగి నమూనాల్ని పరికరంలోని మైక్రోఫ్లూయిడ్ ఛానల్ నుంచి పంపి.. అందులో బ్యాక్టీరియా ఉద్ధృతిని పెంచేలా అవసరమైన పోషకాల్ని అంది చిప్లో అమర్చిన స్క్రీన్ ప్రింటెడ్ కార్బన్ ఎలక్ట్రోడ్స్ సాయంతో వాటి ప్రభావాన్ని గుర్తించేలా డిజైన్ చేశామని తెలిపారు.

- ఈ పరికరంలో బ్యాక్టీరియా ఉధృతి పెంచకముందు, ఆ తర్వాత రీడింగ్ ఆధారంగా రోగికి ఎలాంటి యాంటీబయాటిక్ మందులు ఇవ్వాలో వైద్యులు తెలుసుకోవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు. పరీక్ష ఫలితాలను 3 గంటల్లోనే గుర్తించవచ్చని చెబుతున్నారు.

- ప్రయోగాలు పూర్తయ్యాక ఈ పరికరం ఇప్పుడున్న పరీక్ష పరికరాలతో పోల్చితే బాగా తక్కువకే అందుబాటులోకి వచ్చే అవకాశముందని ప్రొఫెసర్ సుబ్రమణియం పుష్పవనం తెలిపారు. తీవ్రతను అనుసరించి చిన్న క్లినిక్ ల్లోనూ, గ్రామీణ వైద్యశాలల్లోనూ వాడొచ్చని వివరించారు. పెద్ద ఆసుపత్రుల్లో ఐసీయూల్లో తీవ్ర జబ్బుతో పోరాడుతున్న రోగులకు ఇదెంతో కీలకంగా మారబోతోందని పేర్కొన్నారు.

# సాదాబైనామాలకు గ్రీన్ సిగ్నల్

- రెగ్యులరైజేషన్ కు హైకోర్టు అనుమతి
- 9లక్షల కుటుంబాలకు ఊరట
- ఆర్వోఆర్ 2025లో పరిష్కారానికి సెక్షన్లు
- ఇప్పటికే గ్రౌండ్ రిపోర్ట్ సిద్ధం చేసిన తహసీల్దార్లు
- ఆరేళ్లుగా ఎదురుచూపులు




రాష్ట్రవ్యాప్తంగా ఆరేళ్లు గా పెండింగులో ఉన్న 9లక్షల దరఖాస్తులకు మోక్షం లభించింది. పెండింగులో ఉన్న అప్లికేషన్లను క్లియర్ చేసేందుకు హైకోర్టు ఆగస్టు 26 న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్ ని డిస్మిస్ చేస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆర్వోఆర్ 1971. ఆర్వోఆర్ 2020 చట్టాల మధ్య నెలకొన్న టెక్నికల్ ఇష్యూస్ తో ఇన్నేండ్లుగా రెగ్యులరైజేషన్ అపరిష్కృతంగా ఉంది. న్యాయపరమైన వివాదాలు తలెత్తుతాయని తెలిసి కూడా అప్పటి సీఎస్ సోమేష్ కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓ వైపు అపి కేషన్లు తీసుకని.. మరోవైపు వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చట్టంలోని అంశాలను తొలగించారు. దాంతో దాఖలైన కేసు ఇన్నేం డ్లుగా నడిచింది. తాజాగా హైకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం భూ భారతి చట్టం కింద వీటిని పరిష్కరించేందుకు ఎలాంటి చిక్కులు ఉండవు. ఐతే ఇప్పటికే సాదాబైనామా దరఖాస్తులను కొన్ని మండలాల్లో పరిశీలించారు. గ్రౌండ్ రిపోర్ట్ సైతం సిద్ధం చేయాలని సీసీఎల్ఏ మౌఖికంగా ఆదేశించింది. దాంతో రిపోర్టుని రూపొందించేందుకు అవసరమైన వ్యవస్థను కలెక్టర్లు, ఆర్డీవోలు,తహసీల్దార్ లు రూపొందించారు.

**ఆరేళ్లుగా ఎదురుచూపులు** : గత ప్రభుత్వం 2020 అక్టోబరులో జీవో 112 ద్వారా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖా స్తులను స్వీకరించింది. 2020 అక్టోబరు 10 నుంచి 29వ తేదీ వరకు 2,26,693 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత ఆర్వోఆర్ 2020ని అమల్లో కి వచ్చింది. అందులో సాదాబైనామాల క్రమబద్ధీ కరణకు అవకాశం లేదు. ఐనా అది అమల్లోకి వచ్చాక 2020 అక్టోబరు 29 వరకు 6,74,201 అప్లికేషన్లు వచ్చాయి. అంటే 9 లక్షల వరకు వచ్చాయి. ఐతే ఆర్వోఆర్ 2020లో వీటి పరిష్కా ర మార్గాలను క్లోజ్ చేశారు. దాంతోనే ఎలా చేస్తారని, ఏ చట్టం ప్రకారం క్రమబద్ధీకరిస్తారంటూ కోర్టుకు వెళ్లారు. ఇప్పుడా సమస్య తలెత్త కుండా ఆర్వోఆర్ 2025లో పెండింగ్ దరఖాస్తులవరకు ప్రొవిజన్ కల్పించారు. కొందరేమో సాదా బైనామాల దరఖాస్తులపై కోర్టులో కేసు ఉందని, స్టే ఆర్డర్ ఉన్నప్పుడు ఎలా చేస్తారంటూ వాదిస్తు న్నారు.

ఐతే ఆ కేసు చట్టంలో ఎలాంటి ప్రొవిజన్ లేనప్పుడు ఎలా చేస్తారన్న అంశంపైనే.. ఇప్పుడా. అవకాశం కొత్త చట్టంలో కల్పిస్తున్నప్పుడు ఎలాం టి ఇబ్బంది ఉండదని రెవెన్యూ నిపుణులు అం టున్నారు. స్టే వెకేట్ చేశాకే మొదలు పెట్టాలన్న అవసరం లేదంటున్నారు. దానికి తోడు 2020 అక్టోబరు 29వరకు దాఖలైన 2.26 లక్షల దరఖా స్తుల పరిష్కారం ఎప్పుడైనా చేసే వీలున్నది.. దానిపై ఎలాంటి పేచీ లేదని గుర్తు చేస్తున్నారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం ద్వారా దరఖాస్తుదారుల సహనాన్ని పరీక్షించడమేనంటున్నా రు. ఆరేండ్లుగా భూ హక్కుల కోసం నిరీక్షిస్తు న్నారు.

# వ్యక్తిగత దాడులే ఆర్‌ఎస్‌ఎస్ విధానం

## గాంధీజీపైనా అదే పని చేశారు: రాహుల్ గాంధీ

## కుట్రతో ఓట్ల చోరీకి పాల్పడుతున్నారు: ప్రియాంకాగాంధీ

అరారియా, మధుబని, సుపాల్(బిహార్), : వ్యక్తిగత దాడులే ఆర్ఎస్ఎస్ విధానమని.. జాతిపిత మహాత్మాగాంధీ పైనా వారు అదే పని చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మంగళవారం ఆరోపించారు. బిహార్‌లో కాంగ్రెస్ మిత్రపక్షాలైన మహాఘట్‌బంధన్ సభ్యులతో నిర్వహించిన చర్చలో ఈమేరకు పేర్కొన్నారు.

దీనికి సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక దాబా వద్ద రాహుల్‌గాంధీ ఆర్జేడీకి చెందిన తేజస్వియాదవ్, సీపీఐ ఎంఎల్‌కి చెందిన దీపాంకర్ భట్టాచార్య, మహాత్మాగాంధీ ముని మనవడు తుషార్‌గాంధీ, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేషకుమార్‌లతో కలిసి టీ తాగుతూ కనిపించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. గాంధీజీపై ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ అబద్ధాలే ప్రచారం చేసిందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగత దాడులు చేయడం అధికారికం అయిపోయిందని తుషార్‌గాంధీ అన్నారు. తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. 2014 నుంచే ఈ సంస్కృతి మొదలైందని పేర్కొన్నారు. కాగా బిహార్‌లోని సుపాల్‌లో మంగళవారం జరిగిన ఓటర్ అధికార్ యాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీ వాద్రా మాట్లాడుతూ.. ప్రత్యేక ఓట్ల తనిఖీ ద్వారా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం బిహార్‌లో కుట్రపూరితంగా ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఈమేరకు ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# తల్లిని ప్రేమించనివాడి ప్రేమను నమ్మలేం !

- **భర్తకు విడాకులతో సౌదీ మహిళ సంచలనం**
- **యువతి నిర్ణయాన్ని అభినందించిన న్యాయస్థానం**



భర్త నుంచి విడాకులు కోరుతూ ఓ సౌదీ యువతి చెప్పిన కారణం.. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. 'నా భర్త అతని తల్లి కంటే నన్నే ఎక్కువ ప్రేమిస్తున్నాడు. వెంటనే అతడి నుంచి నాకు విడాకులు ఇప్పించండి' అంటూ ఆమె వేసిన పిటిషన్ సౌదీ కోర్టును కూడా ఆలోచనలో పడే సింది. తాను ఎంతో ప్రేమించిన భార్య ఇలా చేసినం దుకు 29 ఏళ్ల ఆమె భర్త షాక్ అయ్యాడు. 'నీతో బంధం కోసం ఏదైనా చేస్తాను. నన్ను విడిచి వెళ్లకు' అని కోర్టులోనే బతిమాలాడు. కానీ ఆ యువతి తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. 'తన తల్లిని మించి భార్యను ప్రేమించే మగాడిని నేను నమ్మను. నేను ఏం కోరినా క్షణాల్లో తెచ్చి ఇచ్చాడు. నా కోసం చాలా డబ్బు ఖర్చుపెట్టాడు. విదేశాల్లో తిప్పాడు. కానీ తన తల్లి చిన్నచిన్న ఆశలు కూడా నెరవేర్చలేదు. అలాంటివాడ్నీ నేను ఎలా నమ్మగలను? తల్లినే ప్రేమించని వాడు.. నన్ను మాత్రం ఎంతకాలం ప్రేమిస్తాడు? రేపు ఇంకో అమ్మాయి వెంటపడదని గ్యారంటీ ఏమిటి? అందుకే నాకు విడాకులు ఇప్పించండి' అని ఆ యువతి స్పష్టం చేసింది. 'తల్లిని చూడని కొడుకు ఎప్పటికీ మంచి భర్త కాలేడు' అంటూ పెళ్లి సమయంలో అతను ఇచ్చిన కట్నం తిరిగి ఇచ్చేసింది. ఆమె మాటలను అభినందించిన న్యాయమూర్తి విడాకులు మంజూరు చేశారు. 'ఓ అమ్మాయి కోసం కన్నతల్లినే మరచిపోయినవాడిని ఎప్పటికీ నమ్మలేం. కనీ, పెంచి, పెద్దచేసిన తల్లికే కుటుంబంలో అగ్రస్థానం ఇవ్వాలి. అమ్మప్రేమకు ఎవ్వరూ సాటిరారు.' అని జడ్జి వ్యాఖ్యానించారు. 'తల్లిని ప్రేమించనివాడు.. భార్యపై చూపేది కపట 'ప్రేమే' అని నినదించిన సౌదీ మహిళ తెగువకు ప్రపంచం సలామ్ చేస్తోంది.

# నేవీలోకి రెండు వార్ షిప్స్

- **నేవీ సముద్ర రక్షణతోపాటు ఆర్థిక భద్రతలోనూ కీలకం**
- **పహల్గాం దాడికి 'ఆపరేషన్ సిందూర్'తో సమాధానం చెప్పామన్న రక్షణ మంత్రి**
- **ఐఎన్ఎస్ హిమగిరి, ఐఎన్ఎస్ ఉదయగిరిని విశాఖపట్టణంలో ప్రారంభించిన రాజ్ నాథ్ సింగ్**



విశాఖపట్నం: ఏపీలో విశాఖపట్టణంలోని ఈస్టర్న్ నేవల్ కమాండ్లో రెండు మల్టీమిషన్ స్టెల్త్ ఫ్రిగేట్లు ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరిని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. రెండు వేర్వేరు షిప్యార్డుల్లో నిర్మించిన యుద్ధ నౌకలను ఏకకాలంలో ప్రారంభించడం దేశంలో ఇదే మొదటిసారి. ఐఎన్ఎస్ఉదయ గిరి ముంబైలోని మజగాం డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్లో, హిమగిరి కోల్కతాలోని గార్డెన్ రీచ్ షిప్బిల్డర్స్ నిర్మించారు.

వాటిని ఈస్టర్న్ నేవల్ కమాండ్లో జలప్రవేశం చేయడం ఇండియా తూర్పు సముద్ర తీరానికి పెరుగు తున్న ప్రాముఖ్యతను చాటింది. శివాలిక్ శ్రేణి చెందినఈ రెండు ఫ్రిగేట్లను నేవీ అత్యాధునిక ప్రాజెక్ట్ 17ఏలో భాగంగా రూపొందించారు. వీటిలో రాడర్లకు కనిపించని స్టెల్త్ టెక్నాలజీ,మేషన్స్ సెన్సర్ వ్యవస్థలను చాలా డెవలప్ చేశారు. బ్లూ వాటర్ పరిస్థితుల్లో (తీరం నుంచి చాలా దూరంగా) కూడా అన్ని రకాల కార్యక లాపాలను నిర్వహించగలవు.

ఫ్రిగేట్లను ప్రారంభించిన తర్వాత రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ నౌకాదళం సముద్ర రక్షణతో పాటు ఆర్థిక భద్రతకు కూడా ము ఖ్యమని చెప్పారు. దేశ ఇంధన అవసరాలు ఈ ప్రాంత భద్రతపై ఆధారపడతాయి. ఈ రెండు యుద్ధనౌకలు మన నేవీ బలం, స్థిరత్వా న్ని పెంచుతాయని, ఆత్మనిర్బర్ భారత్ కు దేశ భద్రతకు ఇవి మైలురాళ్లని చెప్పారు. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో శాంతి, సమృద్ధిని కాపాడుతుందని తెలిపారు. ఇండియా ఎన్నడూ దూకుడుగా విస్తరించలే దని, ఏ దేశంపైనా మొదట దాడి చేయలేదని చెప్పారు. అయితే దేశ భద్రతకు భంగం కలిగితే గట్టి స్పందించడం తెలుసన్నారు. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్'తో గట్టి సమాధానం ఇచ్చామని తెలిపారు. పాక్ లోని టెర్రరిస్టుల క్యాంపులు ధ్వంసం చేశామని తెలిపారు. ఈ ఆపరేషన్ తాత్కాలికంగా నిలిపివేసినా, ఇంకా ముగియలేదన్నారు.

ఫ్రిగేట్ల ప్రత్యేకతలుమాడ్యులర్ తరహా నిర్మాణంతో ఈ క్లాస్లో అత్యంత వేగంగా రూపుదిద్దుకున్న నౌకగా ఐఎన్ఎస్ ఉదయగిరి గుర్తింపు పొందింది. 6,700 టన్నుల బరువుతో శివాలిక్ శ్రేణి. యుద్ధనౌకల కంటే ఐదు శాతం పెద్దగా ఉంటుంది. రాడార్లకు చిక్కని టెక్నాలజీ, సన్నని రూపంతో రూపొందాయి. ఇందులో స్వదేశీ ఆయుధాలు, సెన్సర్లు, సూపర్సోనిక్ సర్ఫేస్ టు సర్ఫేస్ మిసైళ్లు, మధ్యశ్రేణి సర్ఫేస్ టుఎయిర్ మిసైళ్లు, 76 ఎంఎం గన్, 30 ఎంఎం, 12.7 ఎంఎం వంటి ఆయుధ వ్యవ స్థలు ఉన్నాయి. ఐఎన్ఎస్ హిమగిరి ఫ్రిగేట్.. ప్రాజెక్ట్ 17ఏలో భాగంగా నీలగిరి క్లాస్ లో తయారు చేసిన మొదటి అత్యాధునిక స్టెల్త్ యుద్ధనౌక. దీని బరువు 6,700 టన్నులు, పొడవు 149 మీటర్లు. రాడార్లకు కనిపించని స్టెల్త్ డిజైన్ దీని ప్రత్యేకత, బ్రహ్మోస్, బారక్-8 మిసైళ్లు, ఓటీవో మెలారా 76 మి.మీ. గన్తో కూడిన ఇది బ్లూ వాటర్ మిషన్లను సమర్థంగా నిర్వహించగలదు. దీని వేగం 28 నాటికల్ మైళ్లు.

# గడువు విధించొద్దు సరే.. పెండింగ్ పెడితే చూస్తూ ఉండలా ?

- **గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించే అధికారం కోర్టులకు లేదంటూ బీజేపీ పాలిత రాష్ట్రాల వాదన**
- **ఉభయ సభలు ఆమోదం తెలిపి పంపించినా గవర్నర్ ఆపేస్తే అర్థమేంటని ప్రశ్నించిన కోర్టు**
- **మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తరఫున వాదనలు వినిపించిన లాయర్లు**




న్యూఢిల్లీ:అసెంబ్లీ, మండలి.. ఉభయ సభలూ పాస్ చేసి పంపిన బిల్లును ఆమోదం తెలపకుండా గవర్నర్ నిరవధికంగా పెండింగ్లో పెట్టినా కోర్టులు కల్పిం చుకోకూడదా అంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మా సనం ప్రశ్నించింది. బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించే అధికారం కోర్టులకు లేదనే విషయాన్ని అంగీకరిస్తామని చెప్పింది. అయితే, రాష్ట్రంలోని ఉభయ సభలూ, రెండుసార్లు పాస్ చేసి పంపిన బిల్లుకు ఆమోదం తె లపకుండా గవర్నర్ ఆపేయడంలో అర్థమేముందని నిలదీసింది. అలాంటి సందర్భాల్లో కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించింది. ఈమేరకు గవ ర్నర్లు, ప్రెసిడెంట్ కు కోర్టు గడువు విధించవచ్చా అంటూ దాఖలైన పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఇందులో జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందుర్కర్ ఉన్నారు. ఈ క్రమంలోనే గవర్న ర్లు, రాష్ట్రపతి స్వయం ప్రతిపత్తికి కోర్టులు భంగం కలిగించకూడదని, బిల్లుల ఆమోదం విషయంలో కోర్టులు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేవని, గడువు విధించలేవని బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు వా దిస్తున్నాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాల తరఫున లాయర్లు మంగళవారం వాదనలు వినిపిం చారు. అన్ని వ్యాధులకూ న్యాయస్థానాలు మాత్రమేమందు కాలేదని వాదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఒకవేళ బిల్లులను ఆపేసే అధికారాన్ని రాజ్యాంగం గవర్నర్లు, ప్రెసిడెంట్ కు కట్టబెట్టిందని కాసేపు అనుకుంటే, ద్రవ్య బిల్లును కూడా గవర్నర్ ఆపేస్తే ఏంచేస్తారని ప్రశ్నించింది. అయితే, మిగతా బిల్లులకు, మనీ బిల్లుకు వ్యత్యాసం ఉందని, మనీ బిల్లును ఆపేసే పరిస్థితి తలెత్తదని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన లాయర్ నీరజ్ కిషన్ కౌల్వివరణ ఇచ్చారు. ఈ విషయాన్ని పార్లమెంట్ కు వదిలేయాలని, కోర్టులు తమకు తాముగా కల్పించుకుని రాజ్యాంగాన్ని మార్చలేవ ని కౌల్ పేర్కొన్నారు. ఓ బిల్లును ఎందుకు ఆపారని గవర్నర్ ను ప్రశ్నించే అధికారం కోర్టులకు ఉందనిజస్టిస్ నరసింహ పేర్కొనగా.. ఆర్టికల్ 361ను ఉద హరిస్తూ, గవర్నర్లు, రాష్ట్రపతి ఏ న్యాయస్థానానికీ జవాబుదారీ కాదని మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన లాయర్ హరీశ్ సాల్వే కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ పాస్ చేసి పంపించిన బిల్లుపై మీ నిర్ణయమేంటని గవర్నర్లను కోర్టులు ప్రశ్నించవచ్చు కానీ ఆ నిర్ణయానికి కారణమేంటని అడగలేదని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో అసెంబ్లీలు పాస్ చేసిన బిల్లుల విషయంలో నిర్ణీత కాలం తర్వాత వాటికి గవర్నర్ ఆమోదం పొంది నట్లు భావించే సదుపాయంలేదన్నారు. రాజ్యాం గంలో రాష్ట్రాలకు ఈ వెసులుబాటు కల్పించలేదని హరీశ్ సాల్వే పేర్కొన్నారు.

# దారుణం.. పాఠశాల వాష్‌రూమ్‌లో బిడ్డకు జన్మనిచ్చిన తొమ్మిదో తరగతి విద్యార్థిని..



బాలిక, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. వారిని షాహాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తగిన చికిత్స అందించారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తునకు ఆదేశించారు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కర్ణాటకలోని యాద్గిర్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని పాఠశాల వాష్‌రూమ్‌లో మగబిడ్డకు జన్మనిచ్చింది. బాలిక, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగానే ఉండగా షాహాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తునకు ఆదేశించారు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆగస్టు 27న మధ్యాహ్నం ఆమె బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ, ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంలో ఫిర్యాదు చేసిన తర్వాత నివేదిక సమర్పించాలని కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసాంబే అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకురాలేదని పేర్కొంటూ, పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బందిపై సుమోటోగా ఫిర్యాదు నమోదు చేస్తామని కోసాంబే తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ బసమ్మ మాట్లాడుతూ, తాను గత నెలలోనే ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించానని చెప్పారు. ఆ అమ్మాయి జనన ధృవీకరణ పత్రంలో ఆమె వయస్సు 17 సంవత్సరాల 8 నెలలు అని ఉందని చెప్పారు. అలాగే, విద్యార్థిని గర్భం గురించి ఎటువంటి లక్షణాలు తనకు కనిపించలేదని చెప్పారు. జూన్‌లో స్కూల్ ప్రారంభమైనప్పటి నుండి ఆ బాలిక చాలా రోజులుగా పాఠశాలకు హాజరు కాలేదని పేర్కొంది. ఆమె ఆగస్టు 5 నుండి మాత్రమే స్కూల్‌కి హాజరు కావడం ప్రారంభించింది.తలనొప్పి, ఇతర అనారోగ్య కారణాల వల్ల చాలా రోజులు గైర్హాజరైంది. ఆమె బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసి తాము కూడా ఆశ్చర్యపోయామని చెప్పారు. ఈ విషయంపై ఆమె తల్లిదండ్రులు మాట్లాడటానికి ఇష్టపడటం లేదని స్కూల్ ప్రిన్సిపల్ బసమ్మ చెప్పారు

# 1991 లోక్‌సభ ఎన్నికల్లో నన్ను మోసపూరితంగా ఓడించారు

బెంగళూరు, : కొప్పళ లోక్‌సభ స్థానం నుంచి 1991లో తాను జనతా దళ్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తనను మోసపూరితంగా ఓడించారని కర్ణాటక సీఎం సిద్దరామయ్య వ్యాఖ్యానించారు.

ఆ ఎన్నికల్లో తనపై కాంగ్రెస్ అభ్యర్థి బసవరాజ్ పాటిల్ అన్వరి గెలిచారని, 11,200 కంటే తక్కువ ఓట్ల మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు. అయితే కౌంటింగ్‌లో 22,243 ఓట్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారని, అదే తన ఓటమికి కారణమని, ఆ ఓట్లను లెక్కించి ఉంటే తాను గెలిచేవాడినని వివరించారు. మాజీ అడ్వకేట్ జనరల్ ప్రొఫెసర్ రవివర్మ కుమార్ న్యాయవాద వృత్తిని చేపట్టి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా విధానసౌధలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిద్దరామయ్య నాటి ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో రవివర్మ తనకు సాయం చేశారని గుర్తుచేసుకున్నారు. అయితే, ఓట్ల చౌర్యంపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్న తరుణంలోనే సిద్దరామయ్య..అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థి బసవరాజ్‌పాటిల్ తనపై మోసపూరితంగా గెలిచారని చెప్పడం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ మోసం చేసి గెలిచినట్లు సిద్దరామయ్యే స్వయంగా ప్రకటించారని బీజేపీ విమర్శించింది.

# వామ్మో.. కొత్త రకం మోసం.. ఓటీపీ, కార్డుతో పని లేకుండానే అకౌంట్ ఖాళీ.. అది ఎలా అంటే..?



ప్రస్తుత ఆధునిక కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోయాయి. కేటుగాళ్లు ఏదో ఒక రూపంలో డబ్బును కాజేస్తున్నారు. జార్ఖండ్‌లో, OTP కార్డు లేకుండానే ఒక వృద్ధురాలి బ్యాంకు ఖాతా నుండి డబ్బు విత్‌డ్రా చేశారు. ఓటీపీ, అకౌంట్ డీటెయిల్స్ లేకుండా ఎలా మోసాలకు పాల్పడుతున్నారో ఈ స్టోరీలో తెలుసుకుందాం..సైబర్ మోసగాళ్ళు కొత్త కొత్త మార్గాల్లో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. కార్డు, ఓటీపీ వంటివి అవసరం లేకుండానే బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే కొత్త మోసం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఇటీవల జార్ఖండ్‌లో జరిగిన ఒక సంఘటన దీనికి తాజా ఉదాహరణ. జార్ఖండ్‌లోని గర్వా జిల్లాలో ఒక వృద్ధ మహిళ తన ఖాతా నుండి రూ. 10 వేలు డ్రా అయినట్లు గుర్తించింది. ఆమె బ్యాంకుకు వెళ్లి చూసుకున్నప్పుడు ఈ విషయం తెలిసి ఆశ్చర్యపోయింది. విచారణలో ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద సహాయం చేస్తామని చెప్పిన కొందరు వ్యక్తులు ఆమెను మోసం చేశారని వెల్లడైంది. వారు ఆమెకు తెలియకుండానే ఆమె కళ్లను స్కాన్ చేసి, బయోమెట్రిక్ ఆధారంగా ఆమె బ్యాంకు ఖాతా నుండి డబ్బును కొట్టేశారు.

**బయోమెట్రిక్ మోసం ఎలా ..?** ఈ రోజుల్లో చాలా బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో అనుసంధానించబడి ఉన్నాయి. దీనివల్ల ఫింగర్‌ప్రింట్, ఐరిస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ పద్ధతుల ద్వారా డబ్బును సులభంగా ఉపసంహరించుకోవచ్చు. మోసగాళ్ళు బాధితుల ఆధార్ నంబర్‌ను సంపాదించి, దాని ఆధారంగా బ్యాంకు ఖాతా వివరాలు తెలుసుకుంటారు. ఆ తర్వాత వారికి తెలియకుండానే వారి బయోమెట్రిక్ సమాచారాన్ని సేకరించి, డబ్బును కాజేస్తారు. ఈ కేసులో మహిళ కళ్ళను స్కాన్ చేసి మోసం చేశారు.

**సురక్షితంగా ఎలా..?** ఆధార్ కార్డుతో జాగ్రత్త: మీ వ్యక్తిగత పత్రాలు, ముఖ్యంగా ఆధార్ కార్డును ఇతరులకు ఇవ్వడం మానుకోండి. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోగల వర్చువల్ ఆధార్ నంబర్‌ను ఉపయోగించండి.

**బయోమెట్రిక్ లాక్** UIDAI వెబ్‌సైట్ ద్వారా మీ ఆధార్‌లోని బయోమెట్రిక్ సమాచారాన్ని లాక్ చేసే సదుపాయం ఉంది. మీరు ఈ ఫీచర్‌ను ఉపయోగించుకుంటే, మీ వేలిముద్ర లేదా ఐరిస్ స్కాన్‌ను ఎవరూ ఉపయోగించలేరు. అయితే మీరు ఏదైనా బయోమెట్రిక్ సేవను ఉపయోగించాల్సి వచ్చినప్పుడు, దాన్ని తాత్కాలికంగా అన్‌లాక్ చేసి, పని పూర్తయ్యాక తిరిగి లాక్ చేయాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు బయోమెట్రిక్ మోసాల నుండి మీ బ్యాంకు ఖాతాను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి.

# త్వరలోనే తొలి మేడ్-ఇన్-ఇండియా చిప్ విడుదల..

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన..



CG సెమీ పైలట్ లైన్ నుంచి తొలి మేడ్-ఇన్-ఇండియా చిప్ త్వరలో విడుదల కానుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గుజరాత్‌లోని సనంద్‌లో CG సెమీకి సంబంధించిన OSAT లేదా అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం సందర్భంగా వైష్ణవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. CG సెమీ పైలట్ లైన్ నుంచి తొలి మేడ్-ఇన్-ఇండియా చిప్ త్వరలో విడుదల కానుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం తెలిపారు. గుజరాత్‌లోని సనంద్‌లో CG సెమీకి సంబంధించిన OSAT లేదా అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం సందర్భంగా వైష్ణవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో, రెనెసాస్ - స్టార్స్ మైక్రోఎలక్ట్రానిక్స్ సహకారంతో, CG సెమీ గుజరాత్‌లోని సనంద్‌లో రెండు అత్యాధునిక సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఐదు సంవత్సరాలలో దాదాపు రూ. 7,600 కోట్లను పెట్టుబడి పెడుతోంది. అమెరికా సెమీకండక్టర్ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ స్థానిక విభాగం సనంద్‌లో ఏర్పాటు చేసిన సెమీకండక్టర్ సౌకర్యంలో కూడా గణనీయమైన పురోగతి ఉందని మంత్రి తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి చిప్‌ను దేశానికి అంకితం చేస్తారని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ చిప్‌ల డిజైన్, తయారు చేయడమనేది.. ఎన్నో ఏళ్ల నాటి కల అని.. అది ఇప్పుడు నేరవేరబోతుందని తెలిపారు. ఈ డ్రీమ్ ను ప్రధాని మోదీ నేరవేర్చబోతున్నారని.. ఆయన విజన్ విద్యా రంగాన్ని బలోపేతం చేయడమేనని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మురుగప్ప గ్రూప్‌లో భాగమైన CG పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన CG సెమి ప్రారంభోత్సవం సందర్భంగా.. సనంద్ సౌకర్యం భారతదేశపు మొట్టమొదటి పూర్తి-సేవ OSAT ప్రొవైడర్ అని.. సాంప్రదాయ, అధునాతన ప్యాకేజింగ్ టెక్నాలజీలకు ఉద్దేశించిన పరిష్కారాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. భారతదేశం సెమీకండక్టర్ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో, ప్రపంచ మార్కెట్లకు సేవలందిస్తూనే స్వావలంబన సాధించాలనే దేశం లక్ష్యానికి మద్దతు ఇవ్వడంలో ఇది ఒక ప్రధాన అడుగు" అని కంపెనీ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపింది. ఆగష్టు 28న ఆవిష్కరించబడిన G1 అని పిలువబడే మొదటి సౌకర్యం.. రోజుకు 0.5 మిలియన్ యూనిట్ల సామర్థ్యంతో పనిచేస్తుంది. G2 అని పిలువబడే రెండవ సౌకర్యం ప్రస్తుతం నిర్మాణంలో ఉంది.. 2026 చివరి నాటికి పూర్తవుతుంది.

"ఒకసారి కార్యాచరణ ప్రారంభమైన తర్వాత, G2 రోజుకు సుమారు 14.5 మిలియన్ యూనిట్ల సామర్థ్యానికి పెరుగుతుంది. ఈ రెండు సౌకర్యాలు కలిసి రాబోయే సంవత్సరాల్లో 5,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష - పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేయబడింది" అని కంపెనీ జోడించింది.

ప్రారంభోత్సవంలో సిజి పవర్ చైర్మన్ వెల్లయన్ సుబ్బయ్య కూడా పాల్గొన్నారు.. ఆయన ప్రారంభోత్సవాన్ని 'జాతీయ మైలురాయి'గా అభివర్ణించారు. భారతదేశంలో తొలిసారిగా దేశీయంగా ఉత్పత్తి చేయబడిన సెమీకండక్టర్ చిప్‌లు 2025 నాటికి అందుబాటులోకి వస్తాయని వైష్ణవ్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే.

# భారత్‌లో బయటపడ్డ మరో బంగారు గని..

## ఈ రాష్ట్రంలో 20 మెట్రిక్ టన్నుల పసిడి నిక్షేపాలు..



మన దేశంలో బంగారు గనులు ఎక్కడెక్కడో ఉన్నాయో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ పేరు అందరూ వినే ఉంటారు. కానీ ఇప్పుడు కొత్త పేరు తెరపైకి వస్తోంది. అవును, భారతదేశంలోని ఒక రాష్ట్రంలో భారీ బంగారు నిల్వలు కనుగొనబడ్డాయి. దీని గురించి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు చెప్పేది నిజమైతే.. ఈ ఆవిష్కరణ భారతదేశం దిశను మార్చగలదు. భారతదేశం మరోసారి భారీ బంగారు నిక్షేపాన్ని కనుగొంది. ఒడిశాలోని అనేక జిల్లాల్లో దాదాపు 20మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయని అంచనా. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) ఇటీవల కనుగొన్న తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం, గనుల శాఖ వెంటనే చర్యలు చేపట్టాయి. బంగారం ఎక్కడ దొరికింది?

**ఈ క్రింది జిల్లాల్లో బంగారు నిల్వలు నిర్ధారించబడ్డాయి** : దేవ్‌ఘర్, సుందర్‌గఢ్, నబరంగ్‌పూర్, కియోంఝర్, అంగుల్, ఖాళీ పేజీ, అదనంగా, మయూర్భంజ్, మల్కనగరి, సంబల్పూర్, బౌధ్ జిల్లాల్లో బంగారు నిక్షేపాల కోసం అన్వేషణ కొనసాగుతోంది.

ఎంత బంగారం వచ్చింది?: అధికారిక గణాంకాలు ఇంకా అందుబాటులో లేవు. అయితే, ప్రాథమిక అంచనాల ప్రకారం బంగారు నిల్వలు 10 నుండి 20 మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తున్నాయి. భారతదేశం మొత్తం బంగారు దిగుమతులతో పోలిస్తే ఇది చిన్నదే అయినప్పటికీ, దేశీయ బంగారు ఉత్పత్తిని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు.

**ప్రభుత్వ సన్నాహాలు :** ఒడిశా ప్రభుత్వం, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్ (OMC), GSI ఈ ఆవిష్కరణను వాణిజ్యీకరించడానికి వేగంగా పనిచేస్తున్నాయి. దేవ్‌ఘర్ జిల్లాలోని మొదటి బంగారు మైనింగ్ బ్లాక్ వేలానికి సిద్ధమవుతోంది. నిక్షేపం నాణ్యత, దాని మైనింగ్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి G3 నుండి G2 స్థాయిల వరకు వివరణాత్మక డ్రిల్లింగ్, నమూనా సేకరణ జరుగుతోంది.

**ఆర్థిక ప్రభావం :** ఈ బంగారు నిక్షేపాన్ని వాణిజ్యపరంగా తవ్వితే, స్థానిక ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి, సేవల విస్తరణకు వీలు కల్పిస్తుంది. భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఒడిశాను ఇనుప ఖనిజం, బాక్సైట్‌లకు మాత్రమే కాకుండా బంగారు కేంద్రంగా గుర్తించవచ్చు. ఒడిశాలో ఇప్పటికే భారతదేశంలోని క్రోమైట్‌లో 96శాతం, బాక్సైట్‌లో 52శాతం ఇనుప ఖనిజ నిల్వలు 33శాతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా బంగారు గనులు కూడా ఈ లిస్ట్‌లోకి వచ్చి చేరాయి.

**తదుపరి దశలు ఏమిటి? :** దర్యాప్తు, ప్రయోగశాల విశ్లేషణ తుది నివేదిక అందాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాంకేతిక కమిటీల ద్వారా వాణిజ్య సాధ్యాసాధ్యాల మూల్యాంకనం చేస్తారు. పారదర్శక వేలం, పెట్టుబడి ఆకర్షణ. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనం చేస్తారు. మొత్తంమీద ఒడిశాలో ఈ బంగారు నిక్షేపాల ఆవిష్కరణ భారతదేశ మైనింగ్ వ్యూహంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించగలదు. స్థానిక ప్రజలకు ఆర్థికంగా వరం కాగలదు.

# ఘోష్ కమిషన్ నివేదికపై సభలో చర్చిస్తాం: పొన్నం



కరీంనగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్యం చూపడంతో తప్పిదాలు జరిగాయని ఘోష్ కమిషన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొందని, నివేదికపై శాసనసభలో చర్చిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఘోష్ కమిషన్ నివేదికపై సభలో బీఆర్ఎస్ నాయకులు తమ వాదనలు వినిపించాలన్నారు.

కాళేశ్వరంపై కోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా అడ్డుకోవడం, ఇతర ప్రయత్నాలు జరుగుతున్నాయంటే వారు ఎటువంటి ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారో అర్థమవు తోందన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులను తప్పించేందుకే బీజేపీ సీబీఐ విచారణ కోరుతోందని ఆయన ఆరోపించారు.

# మార్వాడీ గో బ్యాక్ ప్రచారంపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ !



తెలంగాణలోని 'మార్వాడీ గో బ్యాక్' ప్రచారంపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ ప్రచారానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వ కూడదని ఆయన అభిప్రాయ పడ్డారు. స్థానిక వ్యాపారులు, కొన్ని సంఘాలు ఈ ప్రచారానికి మద్దతు ఇస్తున్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు సంయ మనం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తు తం తెలంగాణ వ్యాప్తంగా 'మార్వాడీ గో బ్యాక్' అనే మాట ఎక్కువగా వినిపి స్తోంది. కొన్ని సంఘాలు ఈ ప్రచారం జోరుగా చేస్తున్నాయి. తెలంగాణలో ఆర్థిక దోపిడీకి మార్వాడీలో కారణం అవుతున్నారని, గుజరాత్‌కు చెందిన వాళ్లు తెలంగాణలో వ్యాపారాలను శాసిస్తున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. అయితే ఈ 'మార్వారీ గో బ్యాక్' ప్రచారంపై తాజాగా ఏఐఎంఐ-ఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. మార్వాడీ గో బ్యాక్ ప్రచారానికి అంత ప్రాముఖ్యత ఇవ్వకూడదని ఒవైసీ అన్నారు. "కొన్ని సోషల్ మీడియా ప్రచారాలు జరుగుతున్నాయని నా దృష్టికి వచ్చింది. దానికి ప్రాముఖ్యత ఇవ్వాలని నేను అనుకోను అని ప్రచారంపై తన స్పందన గురించి అడిగినప్పుడు ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు.

**కొన్ని సమస్యలు తలెత్తుతాయి** : కొన్ని సమస్యలు అక్కడక్కడ జరుగుతూనే ఉంటాయి, మీరు దానిని ఆ స్థాయికి విస్తరించాలనుకుంటే, అది మంచిది కాదు అని ఎంపీ అన్నారు. స్థానిక వ్యాపారులు, కొన్ని సంస్థలు, ముఖ్యంగా దళిత కార్యకర్తలు, రాష్ట్రంలో 'మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతు ఇస్తున్నారు. మార్వాడీ వ్యాపారులు కల్తీ వస్తువులు, నకిలీ ఉత్పత్తులను అమ్ముతున్నారని, దీనివల్ల స్థానిక వ్యాపారులకు భారీ నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లోని ఒక ఆభరణాల దుకాణం యాజమాన్యం కారు పార్కింగ్ విషయంలో జరిగిన వివాదంలో ఒక అణగారిన వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన తర్వాత ఈ ప్రచారం ప్రారంభమైంది. మార్వారీలు అనైతిక పద్ధతులను అవలంబిస్తున్నారని, స్థానిక వ్యాపారవేత్తలకు నష్టాన్ని కలిగిస్తు న్నారని ఆరోపిస్తూ వాణిజ్య సంఘాలు, దళిత సంస్థలు 'మార్వారీ గో బ్యాక్' ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత ఈ సమస్య ఊపందుకుంది. మార్వారీ గో బ్యాక్' ప్రచారానికి మద్దతుగా ఆగస్టు 22న తెలంగాణలోని పలు జిల్లాల్లో బంద్ పాటించారు.

# భారత్- జపాన్ మధ్య వచ్చే దశాబ్దానికి రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉంది : టోక్యోలో ప్రధాని మోదీ



జపాన్ ప్రధాని ఇషిబా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య టోక్యోలో శిఖరాగ్ర సమావేశం జరిగింది. భారతదేశంలో దశాబ్ద కాలంలో 10 ట్రిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంపొందించడానికి ఇరుపక్షాలు విస్తృత రోడ్‌మ్యాప్‌ను రూపొందించాయి. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధం మధ్య, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టోక్యోలో తన జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అనేక అంశాలపై చర్చించారు.

జపాన్ ప్రధాని ఇషిబాతో చర్చల తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "భారతదేశం–జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యంలో కొత్త సువర్ణ అధ్యాయానికి బలమైన పునాది వేసామని, రాబోయే దశాబ్దానికి సహకారానికి ఒక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసాము" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "నేటి చర్చలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో బలమైన ప్రజాస్వామ్యాలు, సహజ భాగస్వాములు. రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశంలో జపాన్ నుండి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడిని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు. 10 సంవత్సరాల భారతదేశం–జపాన్ రోడ్ మ్యాప్ పెట్టుబడి, ఆవిష్కరణ, ఆర్థిక భద్రత, పర్యావరణం, సాంకేతికత, ఆరోగ్యంపై దృష్టి సారిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం–జపాన్ భాగస్వామ్యం పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. మన జాతీయ ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తుంది. మన ఉమ్మడి విలువలు, నమ్మకాల ద్వారా రూపొందించడం జరిగింది. భారత్–జపాన్ స్వేచ్ఛాయుతమైన, బహిరంగ, శాంతియుతమైన, సంపన్నమైన, నియమాల ఆధారిత ఇండో–పసిఫిక్ ప్రాంతానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ భద్రత విషయంలో భారత్–జపాన్ ఒకేలాంటి ఆందోళనలను కలిగి ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. మా ఉమ్మడి ఆసక్తులు రక్షణ, సముద్ర భద్రతకు సంబంధించినవి. రక్షణ పరిశ్రమ, ఆవిష్కరణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ప్రధానమంత్రి మోదీతో చర్చల తర్వాత, ప్రధాని ఇషిబా మాట్లాడుతూ, రాబోయే తరం సవాళ్లను ఎదుర్కోవడానికి మనం ఒకరి బలాలను ఒకరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దీంతో పాటు, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వానికి భారతదేశం–జపాన్ మధ్య సహకారం ముఖ్యమని కూడా ఆయన అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో భారత దేశంలో జపాన్ నుండి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తదుపరి తరం సవాళ్లను ఎదుర్కోవడానికి రెండు వైపులా ఒకరి బలాలను మరొకరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# సీఎస్ సర్వీసు 7 నెలలు పొడిగింపు

## రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని ఆమోదించిన కేంద్రం.



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.రామకృష్ణారావు ఆగష్టు 31తో పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆయన సర్వీసును మరో 7 నెలలు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) అండర్ సెక్రటరీ భూపేందర్ పాల్ సింగ్ ఆగష్టు 28న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.

ఏఐఎస్ (సీఎస్–ఆర్ఎం) రూల్స్–1960లోని రూల్–3ని ప్రయోగిం చడం ద్వారా ఏఐఎస్ (డీసీఆర్బీ) రూల్స్‌ని 16(1) నిబంధనను సడలిస్తూ రామకృష్ణారావు సర్వీసును పొడిగించినట్టు కేంద్రం తెలిపింది. దీంతో వచ్చే ఏడాది మార్చి 31 వరకు రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు. 1991 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు గత ఏప్రిల్ 30న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన సుదీర్ఘకాలం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

**పొడిగింపు పొందిన రెండో సీఎస్** : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలి సీఎస్ గా పనిచేసిన రాజీవ్ శర్మ పదవీ కాలాన్ని ఒకసారి 3 నెలలు, ఆ తర్వాత మరో మూడు నెలలు పొడిగించేందుకు కేంద్రం అనుమతించింది. ఆ తర్వాత పదవీ కాలం పొడిగింపు పొందిన రెండో సీఎస్ రామకృష్ణారావు నిలిచారు.

గతంలో ఒక ప్రయత్నంలో మూడు నెలలు మాత్రమే సర్వీసు పొడిగించగా, రామకృష్ణారావు విషయంలో మాత్రం ఒకేసారి ఏడు నెలల సర్వీస్ పొడగింపునకు కేంద్రం అనుమతించడం గమనార్హం.

# అస్తవ్యస్తంగా సంక్షేమ హాస్టళ్లు

## ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. వార్డెన్ల ఇష్టారాజ్యం ఏసీబీ ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డ బాగోతం

హైదరాబాద్ / రామన్నపేట, : సాంఘిక సంక్షేమశాఖ, ఎస్సీ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలోని కొన్ని హాస్టళ్లు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం ఏసీబీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో పలు అవకతవకలు గుర్తించారు. యాదాద్రి – భువనగిరి జిల్లా రామన్నపేటలోని ఎస్సీ విద్యార్థినుల హాస్టల్, నారాయణ పేట జిల్లా దామరగిద్దలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ తనిఖీలు సాగాయి. విద్యార్థులకు నిర్ణీత ప్రమాణాల మేరకు నాణ్యతతో కూడిన ఆహారం సరఫరా, హాస్టళ్లు, కాలేజీల్లో శానిటేషన్, రిజిష్టర్ల ప్రకారం విద్యార్థుల హాజరు ఉందా.. తదితర విషయాల్లో అవకతవకలు జరిగినట్లు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి సవివరమైన నివేదిక పంపుతామన్నారు. రామన్నపేట ఎస్సీ విద్యార్థినుల హాస్టల్ రికార్డుల్లో 40 మంది పేర్లు ఉండగా, వాస్తవంగా 20 మంది విద్యార్థినులు మాత్రమే ఉన్నారు. స్థానిక హైస్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 20 మంది ఉదయం అల్పాహారం తిని పాఠశాలకు వెళతారు.

రాత్రి భోజనం తర్వాత ఇళ్లకు వెళ్లిపోతున్నారని విమర్శలున్నాయి. దీంతోపాటు వంటశాల సామగ్రి, నూనె, పప్పు తదితర వివరాలపై దేనికి సరైన సమాధానం చెప్పకపోవడంపై హాస్టల్ వార్డెన్ రాజోల్ బాయిపై నల్లగొండ ఏసీబీ డీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో అవినీతి అక్రమాలు జరుగుతున్నా, ఎందుకు తనిఖీలు చేయడం లేదని ఇన్‌చార్జి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భిక్షంను ప్రశ్నించినా సమాధానం రాలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లే హాస్టల్ నిర్వహణ అంతా అస్తవ్యస్తంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అస్తవ్యస్త రికార్డులపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని జగదీశ్ చందర్ తెలిపారు.

# రోజుకు 44 వేల ట్రాఫిక్ ఉల్లంఘనల కేసులు

- **రాజధానిలో ఏడు నెలల్లో 98.2 లక్షల వైలేషన్స్**
- **వితౌట్ హెల్మెట్ వంటి ప్రమాదకరమైనవే అధికం**
- **గత ఏడాదిని మించిపోనున్న ఈ 'ట్రాఫిక్ కేసులు'**



సమాచార యోగి హైదరాబాద్: జంక్షన్లోని ఓ మార్గంలో వస్తున్న వాహనాలు ఆగాలంటూ సిగ్నల్లో రెడ్ లైట్ పడిందంటే... మరో మార్గంలో ప్రయాణిస్తున్న వాహనాలు వెళ్లాలంటూ గ్రీన్లైట్ పడుతుంది. ఇలాంటి సందర్భంలో రెడ్లైట్ పడిన మార్గంలోనివాహనాలు స్టాప్లైన్ దాటి ముందుకు వచ్చినా... సిగ్నల్ జంప్ చేస్తూ దూసుకుపోవాలని ప్రయత్నించినా... ఆ ప్రభావం గ్రీన్లైట్ ఉన్న మార్గంలో వచ్చే వాహనాలపై ఉండి ట్రాఫిక్ జామ్ అవుతుంది. నగరంలో ట్రాఫిక్ జామ్స్ ఏర్పడటానికి మౌలిక వసతుల లేమి, ఆక్రమణలు, సిబ్బంది కొరతతో పాటు... వాహనచోదకులు చేసే ఉల్లంఘనలూ ఓ కారణమని చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. అలాంటిది రాజధానిలోని మూడు కమిషనరేట్లలో కలిపి సరాసరిన రోజుకు 44 వేల ఉల్లంఘనలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి-జూలై మధ్య నమోదైన వైలేషన్స్ సంఖ్య 92.8 లక్షలుగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**అత్యంత ప్రమాదకరమైనవే అధికం...** రహదారి భద్రతకు సంబంధించిన నిబంధనలు అనేకం ఉన్నాయి. పోలీసులు, నిపుణులు వీటిని మూడు రకాలుగా విభజిస్తారు. వాహన చోదకుడికి ముప్పుగా పరిణమించేవి, ఎదుటి వారికి ముప్పుగా పరిణమించేవి, వాహన చోదకుడితో పాటు ఎదుటి వారికీ ముప్పుగా పరిణమించేవి. వీటిలో మూడో కోవకు చెందిన వాటినే ట్రాఫిక్ విభాగం అధికారులు ఎక్కువ తీవ్రంగా పరిగణిస్తారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్సైడ్ డ్రైవింగ్, డ్రంక్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్... తదితరాలన్నీ వీటి కిందికి వస్తాయి. రాజధానిలోని మూడు కమిషనరేట్లలో నమోదవుతున్న ఉల్లంఘనల్లో ఇవి కూడా పెద్ద సంఖ్యలోనే ఉంటున్నాయి. ఇక్కడ ఉన్న వాహనాల సంఖ్యలో ద్విచక్ర వాహనాలే 80 శాతం వరకు ఉంటాయి. ఈ నేపథ్యంలోనే వాటికి సంబంధించిన హెల్మెట్ లేకుండా వాహనం నడపటం (వితౌట్ హెల్మెట్) ఉల్లంఘనపై జారీ అయిన ఈ-చలాన్లే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఏడాది తొలి ఏడు నెలల్లో నమో దైన చలాన్ల గణాంకాల ఆధారంగా వీటి సంఖ్య గత ఏడాది కంటే ఎక్కువ ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**పూర్తిగా నాన్ కాంటాక్ట్ ఎన్ఫోర్స్మెంట్...** ట్రాఫిక్ విభాగం అధికారులు ఉల్లంఘనులకు చెక్ చెప్పడానికి జరిమానాలు విధిస్తుంటారు. దీన్నే సాంకేతిక పరిభాష లో ఎన్ఫోర్స్మెంట్గా పిలుస్తారు. ఒకప్పుడు కేవలం కాంటాక్ట్ ఎన్ఫోర్స్మెంట్ విధానం అమలులో ఉండేది. క్షేత్రస్థాయి విధుల్లో ఉండే ట్రాఫిక్ పోలీసులు తమ వద్ద ఉండే చలాన్ పుస్తకాలనువినియోగించి ఉల్లంఘనులకు జరిమానాలు విధించే వారు. దీనివల్ల కొన్ని సందర్భాల్లో అపశృతులు, ఘర్షణలు చోటు చేసుకునేవి. ఆపై కొన్నేళ్లుగా పూర్తిస్థాయిలో నాన్-కాంటాక్ట్ ఎన్ఫోర్స్మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో ట్రాఫిక్ ఉల్లంఘనులకు జరిమానా విధింపు మొత్తం ఈ-చలాన్ ద్వారా జరిగిపోతుంది. క్షేత్రస్థాయిలో ఉండే పోలీసులు, సీసీ కెమెరాల ద్వారా తీసిన ఫొటోల ఆధారంగా కంట్రోల్ రూమ్లోని సర్వర్ వీటిని జారీ చేస్తుంటుంది. ఉల్లంఘనల నమోదు పెరడగానికి ఇదీ ఓ కారణంగా మారింది.

# సెప్టెంబర్లో మారిన రూల్స్.. ఆధార్ నుంచి క్రెడిట్ కార్డ్స్ వరకు.. తప్పక తెలుసుకోండి..

ప్రతి నెల మాదిరిగా సెప్టెంబర్ 2025 నుంచి కొన్ని కీలకమైన మార్పులు వచ్చాయి. వీటి అమలుతో ఆర్థికంగా ప్రజలపై ఉండే ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా తెలుసుకోవటం ముఖ్యం. బ్యాంకింగ్, ప్రభుత్వ సేవల నుంచి ఆర్థిక సంస్థలు, పన్ను విషయంలో అమలులోకి వస్తున్న కొత్త రూల్స్ ఎలా ప్రభావాన్ని చూపిస్తాయనే విషయం తప్పక తెలుసుకోవాలి ప్రజలు.

ముందుగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలుకు సంబంధించి వాస్తవ డెడ్ లైన్ సెప్టెంబర్ 15కి మార్చబడినందున గడువులోపు ఐటీఆర్ ఫైల్ చేయటం కీలకమని గుర్తుంచుకోండి. అకౌంట్స్ ఆడిటింగ్ అక్కర్లేని పన్ను చెల్లింపుదారులకు ఈ రిటర్న్ ఫైలింగ్ గడువు చివరి తేదీ అక్టోబర్ 31, 2025 అను గుర్తుంచుకోండి.

కొత్త నెలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కీలక అంశం ఒకటి ఉంది. కొత్త పెన్షన్ విధానం కింద ఉన్న వ్యక్తులు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కిందకు మారేందుకు ఎంపిక చివరి గడువు సెప్టెంబర్ 30తో ముగుస్తుందని ఉద్యోగులు గమనించాలి.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థ స్టేట్ బ్యాంక్ కొన్ని ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్ సెప్టెంబర్ 1 నుంచి మారాయని యూజర్లకు వెల్లడించింది. దీంతో వారు పొందుతున్న రివార్డ్ పాయింట్స్ ప్రోగ్రామ్ లో మార్పులు రాబోతున్నాయి. డిజిటల్ గేమ్స్, ప్రభుత్వ వెబ్ సైట్లలో చేసే




పేమెంట్స్ పై కార్డుదారులు ఎలాంటి రివార్డ్ పాయింట్స్ పొందరని ఎస్బీఐ తెలిపింది.

ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ సంస్థలు ఇండియన్ బ్యాంక్ 444 రోజుల, 555 రోజుల.., ఐడిబిఐ బ్యాంక్స్ 444 రోజుల, 555 రోజుల, 700 రోజుల కాలానికి చేసే స్పెషల్ ఫిక్స్ డ్ డిపాజిట్లను కేవలం సెప్టెంబర్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపాయి.

ఇక చివరిగా దేశంలోని ప్రజలు తమ ఆధార్ వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ఉచిత సౌకర్యాన్ని 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ వెల్లడించింది. కార్డులోని వివరాల్లో ఉండే తప్పులను సరిదిద్దటానికి ఇది అవసరమని సంస్థ వెల్లడించింది.

# సవాళ్లను అధిగమించి సహాయక చర్యలు

## 1,646 మంది బాధితులు సురక్షిత ప్రాంతాలకు.. అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి

హైదరాబాద్, : ఎడతెరిపి లేని వర్షాల వల్ల వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సవాళ్లను అధిగమించి సహాయక చర్యలు చేపట్టామని అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి తెలిపారు.

కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్లా, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రహదారులు, వంతెనలు దెబ్బతిని అనేక ప్రాంతాలకు అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడంలో తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఇలా విపత్కర పరిస్థితులు ఎదురైనా సిబ్బంది బాధితులకు సహాయం అందించారన్నారు. మొత్తం 1,646 మంది బాధితుల్ని రక్షించామని పేర్కొన్నారు. కామారెడ్డిలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది వాహనంతో సహా వరద నీటిలో కొట్టుకుపోయినా వారికి ఉన్న నైపుణ్యంతో సురక్షితంగా బయటకు రాగలిగారన్నారు.

అయితే కామారెడ్డిలోని ఓ అపార్ట్మెంట్లో చిక్కుకున్న వ్యక్తిని రక్షించడంలో అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని సోషల్ మీడియాలో కొందరు అవాస్తవ ప్రచారం చేయడం సరైంది కాదని నాగిరెడ్డి స్పష్టం చేశారు. అగ్నిమాపక శాఖపై తప్పుడు ప్రచారాన్ని ఆ శాఖ అధికారుల సంఘం కూడా తీవ్రంగా ఖండించింది.

# ముగ్గురు పిల్లల్ని కనడం, బీజేపీ సంబంధాలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఏం చెప్పారు?



దేశంలోని ప్రతీ పౌరుడు ముగ్గురు చొప్పున పిల్లల్ని కనాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు.

ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు. దేశంలో ప్రతీ ఒక్కరికి 2.1 మంది పిల్లలు ఉండాలని మన దేశ పాలసీ సిఫార్సు చేస్తుంది. ఇది దేశ సగటు. ఈ లెక్క ప్రకారం చూస్తే, ఇద్దరి కంటే ఎక్కువ అంటే దేశంలోని ప్రతీ పౌరుడికి ముగ్గురు పిల్లలు ఉండాలి" అని ఆయన వివరించారు. దేశాన్ని దృష్టిలో ఉంచుకొనే ఈ విషయం చెబుతున్నా. దేశంలో జనాభా సరిపడినంత ఉండాలి, అలాగే నియంత్రణలో ఉండాలి. ఈ లెక్కన ముగ్గురు పిల్లలు ఉండాలి. ముగ్గురి కంటే ఎక్కువ ఉండకూడదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలి" అని ఆయన అన్నారు. ఇప్పుడు అందరిలోనూ జనన రేటు తగ్గుతోంది. హిందువులకు ఇదివరకే ఇది తక్కువగా ఉంది. ఇప్పుడు మరింతగా తగ్గింది. అయితే, ఇతర వర్గాల వారికి ఇది అంతగా తగ్గలేదు. ఇప్పుడు వారిలో కూడా తగ్గుతోంది" అని ఆయన అన్నారు.

**బీజేపీతో సంబంధాల గురించి ఏమన్నారు?**

ప్రభుత్వానికి సంబంధించి ప్రతీ నిర్ణయాన్ని సంఘ్ తీసుకుంటుందనే భావన పూర్తిగా తప్పు అని భాగవత్ అన్నారు. మేం కేవలం సలహాలే ఇస్తాం. ప్రభుత్వం పని చేస్తుంది. కానీ, నిర్ణయం వారిదే అని అన్నారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో సంఘ్ జోక్యం చేసుకుంటుందా అని అడిగినప్పుడు, "మేం నిర్ణయించం. ఒకవేళ మేమే నిర్ణయం తీసుకున్నట్లయితే ఇంత సమయం పడుతుందా? మేం దాన్ని నిర్ణయించాల్సిన అవసరం లేదు. మేం ఏమీ చెప్పం" అని ఆయన బదులిచ్చారు. ఆర్ఎస్ఎస్‌ను కొన్ని పార్టీలు వ్యతిరేకించడంపై కూడా ఆయన మాట్లాడారు. ఇందులో మార్పు రావడాన్ని కూడా మేం గమనించాం. 1948లో జయ ప్రకాశ్ బాబు చేతిలో మండుతున్న టార్చ్ పట్టుకుని సంఘ్ కార్యాలయాన్ని తగలబెట్టడానికి వెళ్లారు. ఆ తర్వాత, ఎమర్జెన్సీ సమయంలో 'మీరే మార్పును తీసుకొస్తారని ఆశిస్తున్నాం' అని ఆయన అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు సంఘ్ కార్యక్రమాలకు వచ్చారు. వారి అభిప్రాయాలు మారలేదు. కానీ సంఘ్ గురించి ఉన్న అపోహలు మాత్రం తొలగిపోయాయి" అని భాగవత్ వివరించారు.

# వాట్సప్ స్క్రీన్ షేరింగ్‌తో జాగ్రత్త ! పోలీసుల హెచ్చరిక




ఇంటర్నెట్ డెస్క్: సైబర్ మోసాలపై తెలంగాణ పోలీసులు ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఆన్లైన్ మోసాల బారిన పడకుండా వారిలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ప్రముఖ మెసేజ్ యాప్ వాట్సప్ లో స్క్రీన్ షేరింగ్తో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.కస్టమర్ సపోర్ట్, బ్యాంక్ సిబ్బంది పేరిట కాల్స్ చేసి వాట్సప్ స్క్రీన్ షేరింగ్ ఇవ్వాలని కోరితే అస్సలు నమ్మొద్దు. సాయం చేస్తామని నమ్మించి మీ అకౌంట్ల డబ్బులు కాజేస్తారు జాగ్రత్త. ఖాతా వివరాలు, ఓటీపీకాజేస్తారు. అపరిచిత కాల్స్తో అప్రమత్తంగా ఉండండి. ఎట్టిపరిస్థితుల్లో ఏమరపాటుగా ఉండొద్దు. మీ సన్నిహితులు, ఇంట్లోని పెద్దలకు ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించండి" అని పోలీసులు కోరారు.వాట్సప్ మెసేజ్ను నమ్మి పెట్టుబడులు పెట్టే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తెలియని వాట్సప్ గ్రూపుల్లో చేరొద్దు. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఇన్వెస్ట్మెంట్ టిప్స్ నమ్మొద్దు. ఈజీమనీ ఆశతో ఎలాంటి లింక్లపైనా క్లిక్ చేయొద్దు. ఫేక్ స్క్రీన్షాట్స్, ఫేక్ యాప్లతో మోసగిస్తారు. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే %జుఆచ% ఫైల్స్ ను ఎట్టిపరిస్థితుల్లో డౌన్లో చేయకండి. అపరిచితుల మాటలు నమ్మి డబ్బులుఇవ్వకండి. పెట్టుబడి అనే కీలక నిర్ణయాన్ని అపరిచితుల సలహాలను నమ్మి తీసుకోవద్దు అని పోలీసులు సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు కొత్త డైరెక్టర్ జనరల్‌గా విక్రమ్ సింగ్మాన్

తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ శాఖకు కొత్త డైరెక్టర్ జనరల్గా విక్రమ్ సింగ్ మాన్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న ఐపీఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆగస్టు 31తో పదవీ విరమణ చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 1998 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన విక్రమ్ సింగ్ మాన్ ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో అదనపు సీపీ (లా అండ్ ఆర్డర్)గా పనిచేస్తున్నారు. ఆయనను కొత్తగా విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ విభాగం డీజీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణరావు ఆగస్టు 28న ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన పదవీ విరమణతో ఖాళీ అయిన బాధ్యతలను విక్రమ్ సింగ్ మాన్ చేపట్టనున్నారు.ఈ నియామకంతో రాష్ట్ర విజిలెన్స్ విభాగం కొత్త డీజీగా విక్రమ్ సింగ్ మాన్ బాధ్యతలు స్వీకరించనున్నారు



# డిజిటల్ అరెస్టు పేరుతో రూ.72 లక్షలకు టోకరా !

## వృద్ధుడి నుంచి కాజేసిన సైబర్ కేటుగాళ్లు



హైదరాబాద్ : 'మీపై మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయి. సుప్రీంకోర్టులో విచారణకు హాజరుకావాలి. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాం' అంటూ 82 ఏళ్ల వృద్ధుడిని బెదిరించిన సైబర్ కేటుగాళ్లు నిండా ముంచేశారు.. ఆయన బ్యాంకు ఖాతాల నుంచి ఏకంగా రూ.72 లక్షలు కాజేశారు.. చివరకు మోసపోయానని గ్రహించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీసీపీ ధార కవిత వివరాల మేరకు.. బంజారాహిల్స్‌కు చెందిన వృద్ధుడికి ఇటీవల గుర్తు తెలియని నంబర్ నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. ముంబై క్రైం బ్రాంచ్ పోలీసునంటూ ఓ వ్యక్తి పరిచయం చేసుకుని.. బాధితుడి వ్యక్తిగత వివరాలన్నీ చెప్పి నమ్మించాడు. 'మీరు ఆధార్ కార్డు దుర్వినియోగం చేశారు. మీపై మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయి. రేపు మీ బ్యాంకు ఖాతాల్ని స్తంభింపజేస్తాం. మిమ్మ ల్ని డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశించింది. రేపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది.. మీరు తప్పకుండా వర్చువల్‌గా హాజరుకావాలి' అని బెదిరించాడు. మరుసటి రోజు వీడియో కాల్ చేసిన నేరగాళ్లు.. సినిమాల్లోలాగా సుప్రీం కోర్టు సెటప్ వేసి నకిలీ జడ్జితో ప్రశ్నలు అడిగించారు. బాధితుడు ఇదంతా నిజమేనని నమ్మాడు. ఈ నేపథ్యంలోనే అతని ఖాతాల్లోని డబ్బును తాము చెప్పిన ఆర్బీఐ ఖాతాల్లోకి పంపాలని చెప్పారు. ఏ తప్పు చేయలేదని తేలితే వెంటనే ఆయా ఖాతాలకు డబ్బులు తిరిగి బదిలీ చేస్తామన్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయమని ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. దీంతో బాధితుడు పది రోజుల పాటు తన బ్యాంకు ఖాతాల్లోని రూ.72 లక్షలను వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశాడు. అయితే ఆ తర్వాత నుంచి వారి ఫోన్ నంబర్లు కలవకపోవడం.. ఇటీవల ఓ దినపత్రికలో వచ్చిన నకిలీ డిజిటల్ అరెస్టు వార్త చూసి ఇదంతా మోసమని బాధితుడు తెలుసుకున్నాడు. వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్‌ను ప్రజలు గమనిస్తున్నారు

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్–బీజేపీ పేగు బంధం బయటపడిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ తీరును ప్రశ్నిస్తూ సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్లో వేముల మీడియాతో మాట్లాడారు.

సీబీఐ అంటే కాంగ్రెస్ బీజేపీ ఇన్వెస్టిగేషన్. బీజేపీ, సీఎం రేవంత్ రెడ్డి స్నేహ బంధం బయట పడింది. సభలో హరీష్ రావు మాట్లాడుతుంటే 10 మంది మంత్రులు 33 సార్లు అడ్డు తగిలారు. బీజేపీ సభ్యుడిని కాంగ్రెస్ ఉపయోగించుంది. ఎనిమిది మందిసభ్యులున్న బీజేపీకి 90 నిమిషాలు ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ను ప్రజలు గమనిస్తున్నారు. రేవంత్ స్క్రిప్ట్లో పాల్వాయి హరీష్ మాట్లాడారని అన్నారు. హరీష్ రావు ప్రసంగాన్ని కాంగ్రెస్, బీజేపీ అడ్డుకుందని ఆరోపించారు.



# బంజారా'లకు ఎస్టీ హోదాపై సుప్రీంకోర్టు నోటీసులు

## ఈ అంశంపై సమాధానం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్రాలకు ఆదేశం
## తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి వాయిదా



బంజారా, లం బాడా, సుగాలీలకు ఎస్టీ హోదా కల్పించడంపై సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తమకు సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. తదుపరి విచారణకు వచ్చే సరికి పూర్తి సమాచారాన్ని తమ ముందు ఉండాలని ఆదేశిం చింది. ఈ మూడు వర్గాలకు ఎస్టీ జాబితాలో చోటు కల్పించడంపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు దామా శేషాద్రి, రమేశ్ అల్లంకిలు వాదనలు వినిపిం చారు. లంబాడా, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబి తాలో చేర్చడం ఆర్టికల్ 342కు వ్యతిరేకమని పేర్కొ న్నారు. ఈ వర్గాలు విద్యా, ఆర్థిక రంగాల్లో ఎస్టీ జాబితాలోని ఇతర వర్గాలకంటే అభివృద్ధి చెందా యని బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీని వల్ల నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకొన్న ధర్మా సనం.. దీనిపై సమాధానం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

**ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి..** కాగా, ఈ మూడు వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మరికొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది అల్లంకి రమేశ్ ఈ ఏడాది జూలై 24న సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజరా లంబాడా. సుగాలీలు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాలనుంచి వారు తెలం గాణకు వలస వచ్చి ఇక్కడి అసలైన గిరిజనుల హక్కులను కొల్లగొట్టారని పిటిషన్లో ఆరోపిం చారు.

అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఏపీ ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించారని తెలిపారు. కానీ హైదరాబాద్ స్టేట్లో కాదని స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మూడు వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినందున తెలంగాణలోని బంజారా, లంబాడా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్లో అభ్యర్థించారు.

# ఫేషియల్ రికగ్నిషన్ హాజరు..

- **విద్యా సంస్థల్లో ఈ విధానాన్ని తప్పనిసరి చేయాలి.. సీఎం**
- **వృత్తి విద్యా కాలేజీలకు ఇది మరీ అవసరం**
- **విద్యార్థులతోపాటు అధ్యాపకులకూ ఇదే రూలు**
- **ఒకే విభాగం కిందికి విద్యా సంస్థల్లోని నిర్మాణ పనులు**
- **గ్రీన్ చానల్ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు**
- **విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యమివ్వండి.**
- **విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని తప్పనిసరి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వృత్తి విద్యా కోర్సులు బోధించే కాలేజీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బం దికి ఇది అవసరమని తెలిపారు. హైదరాబాద్లోని ఐసీసీ నీలో విద్యాశాఖపై సీఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు మెరుగైన బోధన సాగాలని సూచించారు. ఫేషియల్ రిక్యషన్ హాజరు వల్ల విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడుతుందని అన్నారు. విద్యాశాల పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులను వేర్వేరు విభాగాలు రేపట్టడం సరికాదని. నిర్మాణాల నాణ్యత, పర్యవేక్షణ నిధుల మం జూరు ఒకే విభాగం కింద ఉంటే జవాబుదారీతనం పెరుగు తుందని పేర్కొన్నారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్య, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ పరిధిలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని ఆదేశించారు ఈ సంస్థకు అవసరమైన ఇంజనీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యుటేషన్పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లులకు గ్రీన్ చానల్ మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ చానల్ ద్వారా చేపట్టాలని సీఎం సూచించారు. ఈ విషయంలో అలసత్వం రూపాదని స్పష్టంచేశారు. తెలంగాణలోని మహిళా కళాశా లలు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కం టైనర్ కిటెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. వాటిపై సోలార్ ప్యానెళ్లు అమర్చి అవసరమైన విద్యుత్ను ఉత్పత్తి చేసుకో వచ్చని తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పను లకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. గురుకులాల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమిం చాలని సూచించారు.

విద్యపై ఖర్చు పెట్టుబడే విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును పెట్టుబడిగా చూస్తు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం న్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు.

యంగ్ ఇండియా అభివృద్ధికి తీసుకునే రుణాలు ఎస్ఆర్బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్కు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువు తున్న వారిలో 80 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారి ళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలతో నివే టీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదే దిక రూపొందించాలని ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమం త్రి సలహాదారు వేం నరేందర్రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖకమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం కావాలి..

## విశ్వవిద్యాలయాలకు గవర్నర్ జిష్ణుదేవవర్మ సూచన..

## బంజారాహిల్స్: వికసిత్ భారత్ కలను సాధించడానికి

ఉన్నత విద్య కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ అన్నారు. భారతదేశం ఇప్పటికే 1,100 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు, దాదాపు 35 మిలి యన్ల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఉన్నత విద్యా వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ సొసైటీ ఫర్ ఇండియా (ఈపీఎ స్ఐ), ఎంఎస్ఆర్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన 'ఇండియా ఎట్ 2047: మేకింగ్ ఇం డియా ఏ డెవలప్ నేషన్'లో ఉన్నత విద్య పాత్ర అనే అంశంపై ఆగష్టు 29న తాజ్ కృష్ణలో జరిగిన ఒక రోజు జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యా రం గంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి, భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకోవడానికి యువతరాన్ని సిద్ధం చేయాలన్నారు. నాణ్యత, ఆవి ష్కరణ, సమగ్ర, ప్రపంచ పోటీతత్వాన్ని మనం నిర్ధా రించుకోవాలన్నారు. జాతీయ విద్యా విధానం -2020 పరివర్తన దృక్పథాన్ని ఆయన ప్రస్తావిం చారు. బహుళ విభాగ అభ్యాసం, పరిశోధన, ఆవిష్క రణ, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్య, పాఠ్యాంశాల అంతర్జాతీయీకరణ అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రపంచ పోటీతత్త్వం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, సమానత్వం, పరిశోధన, ఆవిష్కరణ, విలువ ఆధా రిత విద్య అవసరమన్నారు. ఎంఎస్ఆర్ విశ్వవిద్యా లయ ఛాన్సలర్ మంతెన రవివర్మ మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలు జాతి నిర్మాణ కేంద్రాలు అన్నారు. రేపటి అంశాలను నేటి పాఠ్యాంశాల్లోకి చేర్చాల న్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు,



మహిళలకు సమాన అవకాశాలు ఉండాలన్నారు. మల్లారెడ్డి విశ్వవిద్యా పీఠం చైర్మన్ సీహెచ్.మల్లారెడ్డి మాట్లా డుతూ యువత సాంకేతికత, నైపుణ్యాలపై దృష్టి పెట్టడం ద్వారా భారతదేశం ప్రపంచంలోని ముఖ్యమైన సవాళ్లను అధిగమించగలదన్నారు. కార్యక్రమంలో ఈపీఎస్ఐఐ అధ్యక్షుడు డాక్టర్ ఎంఆర్ జయరాం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, హెచ్.చతుర్వేది, సీనియర్ వైస్ ప్రెసి డెంట్ డాక్టర్ వేద ప్రకాష్ మిశ్రా, శేఖర్ విశ్వనాథన్, సెక్రటరీ జనరల్ పళనివేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం సీబీఐ విచారణకు తెలంగాణ హైకోర్టు బ్రేకులు




తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు స్వల్ప ఊరట లభించింది. కాళేశ్వరం సీబీఐ విచారణకు తెలంగాణ హైకోర్టు బ్రేకులు వేసింది. ఈ కేసులో తదుపరి విచారణ దాకా తొందరపాటు చర్యలు వద్దని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సెప్టెంబర్ 2న స్పష్టం చేసింది.కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించగా.. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్, హరీశ్రావు తరపు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు సుందరం, శేషాద్రిలు తమ విజ్ఞప్తిని కోర్టుకు తెలియజేశారు. అయితే.. ఈ కేసును సీబీఐకి ఇవ్వనున్నట్లు అడ్వొకేట్ జనరల్ కోర్టుకు తెలియజేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోలేదు. కమిషన్తో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తు చేస్తుంది. మొత్తం దర్యాప్తు చేయాలని సీఐబీని కోరతాం అని ఏజీ అన్నారు.

ఈ క్రమంలో.. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. దసరా వెకేషన్ తర్వాత ఈ పిటిషన్లపై వాదనలు వింటామని పేర్కొంటూ.. అప్పటిదాకా ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని స్పష్టం చేసింది. ఈ పిటిషన్ల తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.ఇదిలా ఉంటే.. పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా సీబీఐ విచారణ జరపాలని కోరుతూ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం ఓ లేఖ రాసింది. కాళేశ్వరంతో పాటు అంతరాష్ట్ర అంశాలపై దర్యాప్తు చేయాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ప్రేమయంపైనా విచారణ జరిపించాలని కోరింది. ఈ మేరకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన విషయాన్ని సైతం లేఖలో వెల్లడించింది. అయితే ఈలోపు హైకోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తునకు బ్రేకులు పడ్డట్లయ్యింది.

# మిస్-మిసెస్ బెలెజా



అందం, తెలివితేటల కలబోతగా సాగిన మిస్-మిసెస్ బెలెజా గ్రాండ్ ఫినాలే ఆకట్టుకుంది. సోమాజిగూడలోని హోటల్ కత్రియాలో జరిగిన తుది పోటీలో మిస్ కేటగిరీ విజేతగా డీ. కావ్యాంజలి, ఫస్ట్ రన్నరప్తో కందకట్ల ప్రత్యూష, సెకండ్ రన్నరప్ వీ.జానకీ దేవి నిలిచారు.మిసెస్ కేటగిరీ విజేతగా ఇందిరా దేవి, ఫస్ట్ రన్నరప్ డా.పీ. నిఖిలా రెడ్డి, సెకండ్ రన్నరప్లో అవుల రేవతి గెలుపొందారు. కార్యక్రమానికి వైద్యులు, ఐటీ ఉద్యోగులు, ఫ్యాషన్ న్ డిజైనర్లు, ఔత్సాహిక మోడళ్లు, గృహిణులతో పాటు విభిన్న రంగాలకు చెందిన 20 మంది ఫైనలిస్టు పోటీపడ్డారు. రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి నెరళ్ల మల్యాద్రితో పాటు బెలెజా వ్యవస్థాపకురాలు వందన దాసరి, సోషలైట్ సుధాజైన్ పాల్గొన్నారు.

# కల్వకుండా చేసే కుటుంబమది! సీఎం : రేవంత్ రెడ్డి

- **కేసీఆర్, కేటీఆర్, హరీశ్ దుఃఖంతో ఉన్నారని గంగుల చెప్పకనే చెప్పారు**
- **ఆర్డినెన్స్కు వ్యతిరేకంగా గవర్నర్ మాజీ ఆర్థిక మంత్రి లాబీయింగ్**
- **రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతోనే బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు**
- **కేసీఆర్ తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణలే గుదిబండ**
- **మున్సిపల్ చట్టసవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు కుటుంబం రాష్ట్రంలో వివిధ సామాజికవర్గాలు సుహృద్భావంతో కలిసిపోకుండా అడ్డుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించటం కల్వకుంట్ల కుటుంబానికి ఇష్టంలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం గరిష్ట పరిమితిని ఎత్తివేసేందుకు ప్రతిపాదించిన మున్సిపల్ చట్ట సవరణ బిల్లుపై ఆదివారం శాసనసభలో జరిగిన చర్చలో బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ చేసిన విమర్శలకు సీఎం రేవంత్ ఘాటుగా సమాధానమిచ్చారు.

అది కల్వకుంట్ల కాదు.. ఎవరినీ కల్వకుండ చూసే కుటుంబం. బీసీలు, ఓసీలు కలవొద్దు.. ఎస్సీలు, ఎస్టీలు కలవొద్దు.. హిందువులు, ముస్లింలు కలవకుండా చూసే కుటుంబం అది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే సంతోషంగా ఉండేవారిలో మొదటి వరుసలో తాను ఉంటానని గంగుల కమలాకర్ అన్నారు. కానీ వాళ్ల నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు సంతోషంగా ఉంటారని చెప్పలేదు. వాళ్ల నాయకులు కడుపునిండా పెట్టుకుని ఉన్నారని చెప్పకనే చెప్పారు'అని దుయ్యబట్టారు.

**చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం..** హైకోర్టు ఆదేశాలను అనుసరించే రాష్ట్రంలో కుల గణన నిర్వహించామని సీఎం తెలిపారు. 'బీసీల గణన బాధ్యతను తొలుత రాష్ట్ర బీసీ కమిషన్కు అప్పగించగా, డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఆ ప్రక్రియ చేపట్టాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. పిటిషన్ విచారించిన హైకోర్టు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మరుక్షణమే డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసి కుల గణన నిర్వహించాం.ఎలాంటి అడ్డంకులు రాకూడదనే అధికారుల కమిటీని, మంత్రులను ఇతర రాష్ట్రాలకు పంపి సమాచారాన్ని సేకరించాం. న్యాయపరంగా ఎదుర్కొన్న సమస్యలను పరిశీలించిన తరువాతనే డెడికేటెడ్ కమిషన్ను నియమించాం. ఈ ప్రక్రియను 2024 ఫిబ్రవరి 4న ప్రారంభించి 2025 ఫిబ్రవరి 4న పూర్తిచేశాం. 365 రోజుల్లోనే పకడ్బందీగా చట్టాన్ని చేసి స్థానిక సంస్థల్లో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం.మంత్రివర్గ తీర్మానం చేసి శాసనసభలో ఆమోదించుకుని.. విద్య, ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన రెండు వేర్వేరు బిల్లులను గవర్నర్కు పంపించాం. గవర్నర్ వాటిని ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారు. 5 నెలలుగా ఆ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్నాయి. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది'అని సీఎం గుర్తు చేశారు.

**ఆర్డినెన్స్కు వ్యతిరేకంగా లాబీయింగ్** 'స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండాలని గత ప్రభుత్వం 2018, 2019లో తీసుకొచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలు గుదిబండగా మారాయి. అందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని గవర్నర్కు పంపించాం. ఒకప్పుడు ఓ రాష్ట్రానికి ఆయన (గవర్నర్) ఆర్థిక మంత్రి. ఒకప్పుడు ఈ రాష్ట్రానికి ఆర్థిక మంత్రి (ఈటల రాజేందర్)గా పనిచేసిన ఆయనతో మిత్రుత్వం ఉంది.రాష్ట్రపతికి

పంపించాలని తెరవెనుక లాబీయింగ్ చేస్తే ఈ ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి వద్దకు పోయింది. ఆర్డినెన్స్ ఆమోదం పొందలేదు కాబట్టి అత్యవసరంగా బిల్లును సభలో ఆమోదించుకుందాం అంటే ఏదేదో మాట్లాడుతున్నారు. బీసీ కమిషన్కు ఇచ్చిన జీఓనైనా, డెడికేటెడ్ కమిషన్కు ఇచ్చిన జీఓనైనాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆకాంక్షతోనే ఇచ్చాం'అని సీఎం స్పష్టం చేశారు.

**ఐదుసార్లు కోరినా ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వలేదు..** పెండింగ్ బిల్లులపై సంప్రదించేందుకు ఐదుసార్లు ప్రధానికి లేఖ రాసినా అపాయింట్మెంట్ ఇవ్వలేదని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. అందుకే ప్రధాని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు, గంగులు కమలాకర్ అటువైపు కన్నెత్తి చూడలేదని.. అంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి వాళ్ల పార్టీ నాయకుడు సిద్ధంగా లేరని అర్థమవుతోందని ఆరోపించారు.

బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ తన పలుకుబడితో ప్రధాని అపాయింట్మెంట్ ఇప్పించాలని కోరారు. 'రాహుల్గాంధీ ధర్నాకు రాలేదని గంగుల అన్నారు. రాహుల్గాంధీ చెప్పకపోతే ఇంత ముఖ్యమైన పని నేను చేస్తానా? రాహుల్గాం=దీకి తెలియకుండా ఏదీ చేయను. వందేళ్లుగా చేయని పనిని మేం చేస్తే.. కేసీఆర్ సభకు వచ్చి మమ్మల్ని అభినందించి ఉంటే పెద్దరికం పెరిగి ఉండేది. వారేమో రారుం.. వచ్చిన వాళ్లు ఇలా ఉన్నారు'అని సీఎం మండిపడ్డారు.

# కాళేశ్వరంపై బాంబ్ పేల్చిన కల్వకుంట్ల కవిత



బీఆర్ఎస్ ముఖ్యనేతలు, మాజీ మంత్రి హరీష్ రావుపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు వేశారు. కాళేశ్వరం వ్యవహారంలో కేసీఆర్ బద్నాం కావడానికి బీఆర్ఎస్ కీలక నేతలే ముఖ్యకారణమని ఆరోపించారామే. సెప్టెంబర్ 1న తన కార్యాలయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ..కేసీఆర్ కు,పార్టీకి నష్టం చేస్తున్న వాళ్ల పేర్లను మొదటిసారి బయటపెడ్తున్నా. కేసీఆర్ పై నిందలు ఎవరి వల్ల వస్తున్నాయి. హరీష్ రావుది మేజర్ పాత్ర లేదా? హరీష్ రావు, సంతోష్ వెనక సీఎం రేవంత్ ఉన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు నా మీద పెద్ద ఎత్తున కుట్రలు చేశారు. మా నాన్నపై సీబీఐ ఎంక్వైరీ వేశారు. నా కడుపు రగిలిపోతుంది. మానాన్నకు తిండి మీద, డబ్బు మీద యావ ఉండదు. తరతతరాల తరగని ఆస్తిని కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చారు. కేసీఆర్ పక్కన ఉన్న వాళ్లలో ఉన్న కొంతమంది వల్లే ఇలా జరిగింది.కేసీఆర్కు అవినీతి మరక ఎలా వచ్చిందో చూడాలి. కేసీఆర్ మీద విచారణ తర్వాత బీఆర్ఎస్ ఉంటే ఎంత పోతే ఎంత అంటూ వ్యాఖ్యానించారు. నేను ఇలా మాట్లాడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నష్టం జరగొచ్చు. నష్టం జరిగినా సరే నేను ఇలాగే మాట్లాడతా. మొత్తం కాళేశ్వరం ఎపిసోడ్లో కేసీఆర్కు మరక అంటడానికి ఇద్దరు, ముగ్గురే కారణం.హరీష్,సంతోషావు వల్లే కేసీఆర్ పై అవినీతి మరక. ఇలాంటి వారిని ఎందుకు భరించాలి. కేసీఆర్కు అవినీతి మరక ఇలాంటివాళ్ల వల్లనే వచ్చింది. కేసీఆర్ మీద విచారణ అంటే తెలంగాణ బంద్ కు పార్టీ ఎందుకు పిలుపునివ్వలేదు?.ఈ సమయంలో తెలంగాణ భగ్గుమనాలి. కానీ పార్టీ ఇలా ఉండటం ఏంటి?. కేసీఆర్ పై విచారణ వేసిన తర్వాత పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత?. కేసీఆర్కు ఈ వయసులో సీబీఐ ఎంక్వైరీ ఎందుకండి?'.వీళ్లు సొంత వనరులు, ఆస్తులు పెంచుకోవడం కోసం ఇలా చేశారు. దమ్ముంటే హరీశ్రావు,సంతోషావులపై చర్యలు సంబంధిత అధికారుల వద్ద వందలకోట్లు దొరికాయి. ఆ అధికారుల వెనుక ఎవరున్నారో దర్యాప్తు చేయండి. ఎవరో ఆడిస్తే ఆడే ఆటబొమ్మను కాదు. పిచ్చివాగుడు వాగితే తోలుతీస్తా. కాంప్రమైజ్ అయ్యే ప్రస్తక్తిలేదు. పార్టీ ఓటమికి కారణం కేసీఆర్ వెంట ఉన్నవాళ్లే' అని ఆవేశంతో మాట్లాడారు.

# ఓట్ల చోరీ సమయం..
# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం: రేవంత్ రెడ్డి
## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి



జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ సమయంలో సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం అని చెప్పుకొచ్చారు. మరోవైపు.. రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే తాను ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణలో ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ సీనియర్ నేత నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్, కర్ణాటక రాజ్యసభ సభ్యుడు నసీర్ హుస్సేన్, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఏ పార్టీతో సంబంధం లేదు, సభ్యత్వం కూడా లేదు. ఓటు చోరీ జరుగుతున్న ఈ సమయంలో న్యాయ కోవిదుడి గెలుపు అవసరం. మీ ఆత్మప్రబోధానుసారం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయండి. రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే ప్రయత్నిస్తోంది. సుదర్శన్ రెడ్డి గెలుపు తెలుగు వారి ప్రతిష్ట పెరుగుతుంది. ఓట్ల చోరీతో ఎన్నికల్లో గెలవాలని బీజేపీ చూస్తోంది. పార్టీలకు అతీతంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించాం. సుదర్శన్ రెడ్డి రాకతో ఎన్డీయేకు బలమైన పోటీ ఇస్తున్నాం. జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ సమయంలో సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరం. ఉపరాష్ట్రపతి రాజీనామా అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. రాజకీయాలు పక్కన పెట్టి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అసదుద్దీన్ ఒవైసీలు మద్దతు ఇవ్వాలని గతంలో విజ్ఞప్తి చేశాను. మళ్ళీ కోరుతున్నాను అని అన్నారు. అనంతరం, అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లోకి ప్రవేశించలేదు. నాకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు. ఇక ముందు కూడా ఉండదు. రాజకీయం అనే ముళ్ల కిరీటాన్ని నెత్తి మీద ఎందుకు పెట్టుకున్నావు అని చాలా మంది అడిగారు. రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అని చెప్పాను. పౌర హక్కులు, సామాజిక న్యాయం గురించి మాట్లాడతాను. ఒక తీర్పు గురించి చర్చను ప్రారంభించారు. ఆ తీర్పు గురించి చర్చిస్తే నేను భయపడతానని అనుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పు గురించి చర్చ చేసేటప్పుడు ముందు దాన్ని చదవాలి' అని హితవు పలికారు.

# యాదగిరిగుట్టకు అంతర్జాతీయ గుర్తింపు..

## కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రశంస ఆలయ అధికారులకు ప్రత్యేక లేఖ




యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆలయ సేవలను కొనియాడుతూ అధికారులకు లేఖ రాశారు. ఒట్టావాలో జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ప్రశంసించారు. ఈ గుర్తింపుతో ఆలయం ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందే అవకాశం ఉంది. తెలంగాణ తిరువలగా పేరుగాంచిన యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆలయ సేవలను అభినందిస్తూ ఆలయ నిర్వాహకులకు లేఖ రాశారు. కెనడాలోని ఒట్టావా నగరంలో ఇటీవల జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ఉత్సవాలు హిందూ సంస్కృతిలోని ఆధ్యాత్మికత, ఐక్యతనుచాటిచెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కెనడాలోని నాలుగు రాష్ట్రాల్లో స్వామి వారి కల్యాణోత్సవాలు జరుగు తున్నాయి. ఈ అంతర్జాతీయ గుర్తింపుపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఈవో వెల్లడించారు. తెలం గాణలో యాదగిరిగుట్ట ఆలయం పునరాభి వృద్ధి తర్వాత భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ పునరాభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించారు, కొత్తగా మౌలిక సదుపాయాలు కల్పించారు. ఆలయానికి స్వర్ణగోపురం సైతం ఏర్పాటు. చేశారు. దీనికోసం ఆలయ నిర్వాహకులు భక్తుల నుంచి విరాళాలు సేకరించారు. దాదాపు 65 కేజీల బంగారంతో స్వర్ణ గోపురం రూపుదిద్దుకోగా.. ఇది పూర్తయిన తర్వాత యాదగిరిగుట్ట ఆలయం మరింత అద్భుతంగా, సుందరంగా మారింది.

# నకిలీ పాస్‌పుస్తకాలతో 16 లక్షల రుణాలు స్వాహా

కురవి, : రైతులను మోసం చేసి, నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు ఇప్పిస్తున్న ముఠాను కురవి పోలీసులు అరెస్టు చేశారు.

ఈ ముఠాకు సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు మీడియాకు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మంచ్యాతండాకు చెందిన మూడ్ బాలాజీ, మహబూబాబాద్ మండలం అమనగల్ కస్నాతండాకు చెందిన బానోత్ హరికిషన్, జఫర్‌ఘడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన బానోత్ వర్ధన్ ముగ్గురు కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరు నకిలీ పాస్‌పుస్తకాలు, 1బీ, ఈసీ పత్రాలను తయారుచేసి అమాయకులైన రైతులకు ఎక్కువ రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికారు.

ఒక్కో పాస్‌పుస్తకానికి రూ.10,000 చొప్పున వసూలు చేశారు. ఈ ముఠా కురవి యూనియన్ బ్యాంకు, డోర్నకల్ యూనియన్ బ్యాంకు, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకులలో మొత్తం 11 మంది రైతులకు రూ.16.90 లక్షల రుణాలు ఇప్పించినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, మరో రూ.కోటి వరకు రుణాలు ఇప్పించేందుకు కూడా వీరు ప్లాన్ చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్సై సతీశ్ ముఠాను పట్టుకున్నారు. వారి నుంచి 23 నకిలీ పుస్తకాలు, ఒక ల్యాప్‌టాప్, రెండు ప్రింటర్లు, ఒక కంప్యూటర్, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# కవిత వ్యాఖ్యలతో అవినీతి జరిగిందనేది స్పష్టమైంది..



సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు కలిసి తన తండ్రి కెసిఆర్ పై కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఖండించారు. సీఎం రేవంత్ పైన కవిత చేసిన వ్యాఖ్యలను సరికాదన్నారు. కుటుంబ గొడవల్ని తీసుకొచ్చి సీఎం రేవంత్ పైన రుద్దడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు మహేష్ గౌడ్. 'సీఎం రేవంత్ పైన కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆర్ లేదా హరీష్ రావా అనేది మాకు అనవసరం. వారి హయాంలో స్కామ్ జరిగిందనేది కవిత వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. కాళేశ్వరంలో మామ కేసీఆర్ వాటా ఎంత..?, అల్లుడు హరీష్ రావు వాటా ఎంత? అనేది తేలాల్సి ఉంది. మీ కుటుంబ కలహాలను మాపై రుద్దడం ఏంటి?' అని ప్రశ్నించారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్కు సంబంధం లేదన్నారు మహేష్ గౌడ్.

# రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగాలకు ఒకే సాఫ్ట్ వెర్..

## భూ భారతి పోర్టల్ కు సర్వే మ్యాప్ ను లింక్ చేసేలా ఏర్పాట్లు
## అధికారులతో సమావేశంలో మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్ :ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రే షన్, సర్వే విభాగాలను అనుసంధానం చేస్తూ ఒకే సాఫ్ట్ వేర్ రూపొందిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ల కు సర్వే మ్యాప్ ను జతచేయాలని 'భూ భారతి' చట్టం నిర్దేశించిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని భూ భారతి పోర్టల్ కు సర్వే మ్యాప్ను లింక్ చేసేలా ఈ సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 1న సెక్రటేరియెట్ లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగా లతో పాటు ఎన్ఐసీ అధికారులతో మంత్రి సమీక్షాసమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ భూ భారతి పోర్టల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా నిర్వహణను సులభతరం చేయాలన్నారు. కొత్తగా అభివృద్ధి చేసే సాఫ్ట్వేర్లో కోర్టు కేసుల మా నిటరింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. అలాగే, నక్షాలు లేని ఐదు గ్రామాల్లో రీసర్వే పూర్తయిన నేప థ్యంలో, మిగిలిన 408 గ్రామాల్లో త్వరలోనే రీసర్వే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.

# కాళేశ్వరంతో లక్షకోట్లు దోచుకున్నరు..

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేశారు: వివేక్ వెంకటస్వామి

## జూబ్లీహిల్స్‌లో రూ.4 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన



రూ.వందల కోట్లతో ఫాంహౌస్ కట్టుకున్న మాజీ సీఎం కేసీఆర్.. పేద లకు మాత్రం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలే దని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ఫ్యామిలీ రూ.లక్షల కోట్లు దోచుకున్నదని మండి పడ్డారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్లో రూ.4.66కోట్లతోరోడ్లు, డ్రైనేజీ పనులకు మేగర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, అజా రుద్దీన్ తదితరులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయే నాటికి మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పులు ఊబిలోకి నెట్టా రన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రూ. లక్ష కోట్ల నిధులను దుర్వినియోగం చేశారని, అవే డబ్బు లతో రాష్ట్రంలో ఉండే ప్రతి పేదవాడికి గూడుకల్పించే అవకాశం ఉండేదన్నారు. పేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే.. కాంగ్రెస్ సర్కార్ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. రహమత్ నగర్ డివిజన్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నామని వెల్లడించారు. స్థాని కంగా ఉన్న హైటెన్షన్ తీగల వల్ల గతంలో అనేక మంది చనిపోయారని, ఈ సమస్యను శాశ్వతం గా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే పనులు ప్రారంభించారని చెప్పారు. అనంతరం షేక్పేట్ లోని మారుతి నగర్, వినోబ నగర్, షేక్ పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్, సీసీ రోడ్లు, ఇందిరా గాంధీ కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఫ్లోరింగ్ పనుల నిర్మాణం కోసం సుమారు రూ.1.06కోట్లనిధులతో శంకుస్థాపన చేశారు.

# 21 నుంచి బతుకమ్మ వేడుకలు..

- వరంగల్ వేయిస్తంభాల గుడిలో అధికారికంగా ప్రారంభం
- 27న ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివాల్
- గిన్నిస్ రికార్డు సాధించేలా 28న ఎల్బీ స్టేడియంలో ప్రోగ్రామ్
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క




ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బతుకమ్మ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమావా నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న సచివాలయంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కలతో కలిసి బతుకమ్మ పోస్టర్, సావనీర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించే పండుగల విశిష్టత, సంస్కృతి.. అంతర్జాతీయ పర్యాటకులకు తెలిసేలా కార్యక్ర మాలు ఏర్పాటు చేసి, వారిని ఆకర్షించాలనే ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. బ్రెజిల్లో ఏటా ఘనంగా నిర్వహించే రియో కార్నివాల్ తరహాలో తెలం గాణలోనూ నిర్వహించేలా ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ నెల 21న వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలను ప్రారం భించనున్నట్లు తెలిపారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేబతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించనున్నట్లు తెలిపారు. హుస్సేన్సాగర్లో ఫ్లోటింగ్ బతుకమ్మ కార్యక్రమం ఈసారి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు తెలిపారు. పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబై నుండి హైద రాబాద్కు వచ్చే అన్ని విమానాల్లో బతుకమ్మ వెల్కమ్ డ్యాన్స్ ను ప్రదర్శిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలు నిర్వహిస్తామన్నారు. బతు కమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చు కున్నామని మంత్రి వివరించారు.

**తెలంగాణ ఆత్మగౌరవ వేడుక: మంత్రి కొండా సురేఖ..**

పూలతో దేవున్ని కొలిచే పండుగ ప్రపంచంలో మరెక్కడా లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని వివరించారు. వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలను ప్రారంభించాలని పర్యాటక శాఖ నిర్ణయించడం అభినందనీ యమని, అందరం ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.

**నేటి తరానికి తెలియజేయాలి: మంత్రి సీతక్క.**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరముందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్ర దాయాల ప్రతీకగా, ప్రపంచస్థాయి ఉత్సవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించేందుకు పర్యాటక శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్ర మంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ కార్యక్రమాలు ఇలా...**

– 21న వరంగల్ లోని వేయి స్తంభాల గుడి వద్ద ఉత్సవాలు ప్రారంభం

– సెప్టెంబర్ 22 నుండి 24 వరకు ప్రతి రోజు మూడు నుంచి నాలుగు జిల్లాల్లోని ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్కృతిక ప్రదేశాల్లో వేడుకలు. హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో బతుకమ్మ వర్క్ షాప్ లు

– వేడుకలు జరిగే తొమ్మిది రోజుల పాటు ఢిల్లీ, ముంబై నుండి హైదరాబాద్కు వచ్చే అన్ని విమా నాలలో బతుకమ్మ వెల్కమ్ డ్యాన్సుల ప్రదర్శన.

**హైదరాబాద్ లో ప్రోగ్రామ్స్..**

సెప్టెంబర్ 25 నుండి నాలుగు రోజుల పాటు మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ థీమ్ ఆర్ట్ క్యాంప్, సరస్ బజార్ – పీపుల్స్ ప్లాజాలో మహిళల స్వయంసహాయక సంఘాలతో కార్యక్రమం, హుస్సేన్ సాగర్ లో బతుకమ్మ ఆకారంలో అలం కరించిన ఫ్లోట్స్

సెప్టెంబర్ 27: ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివల్

సెప్టెంబర్ 28: పదివేల కంటే ఎక్కువ మంది మహిళలతో గిన్నీస్ రికార్డు సాధించేలా ఎల్బీ స్టేడియంలో కార్యక్రమం, బతుకమ్మ సైకిల్ రైడ్

సెప్టెంబర్ 29: పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు, మహిళా బైకర్స్ రైడ్

సెప్టెంబర్ 30: ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హోళి, విన్టేజ్ కార్ ర్యాలీ.

# బీఆర్ఎస్ కు కొత్త కష్టాలు!

- **ఓ వైపు సీబీఐ విచారణ, మరోవైపు కవిత వ్యాఖ్యల కలకలం**
- **ఫాం హౌస్ లో కేసీఆర్, కేటీఆర్ సమావేశం**
- **బీఆర్ఎస్ గ్రూపుల నుంచి కవిత పీఏ, పీఆర్వోల తొలగింపు**




ఓ వైపు సీబీఐ విచారణ.. మరోవైపు కవిత మాటల తూటాలతో బీఆర్ఎస్ పార్టీకి కొత్త కష్టాలు మొదలయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమా లపై విచారణను సీబీఐకి అప్పగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ఈ నేపథ్యంలోనే తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదా నిపై గులాబీ పార్టీ పెద్దలు మల్లగుల్లాలు పడు తున్నారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఎర్రవల్లి ఫాం హౌస్ కు వెళ్లి కేసీఆర్ తో సమావేశమయ్యారు. అసెం బ్లీలో జరిగిన విషయాలను వివరించారు. ఇప్పటికే కమిషన్ రిపోర్ట్ కొట్టేసేది లేదని హై కోర్టు చెప్పడం.. సీబీఐని పిలిపించేందుకు సర్కారు సన్నాహాలు చేస్తుండడంతో బీఆర్ఎస్ పెద్దలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. సుప్రీంకోర్టుకు వెళ్లాలా? ఇంకేమైనా ఆప్షన్స్ ఉన్నాయా? అన్న దానిపై లీగల్ టీమ్స్ తో పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టే విషయమూ ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

**కవిత వ్యాఖ్యల కలకలం..** సీబీఐ ఎంక్వైరీతో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ తగిలిందని అనుకునేలోపే.. కవిత సంచలన వ్యాఖ్యలతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అయింది. హరీశ్ రావు, సంతోష్ లే కేసీఆర్ దుస్థితికి కారణమంటూ ఆమె చేసినవ్యాఖ్యలు కలకలం రేపారు. ఈ అంశంపైనా కేసీఆర్, కేటీఆర్ చర్చించుకున్నట్టు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇలాగే వదిలేస్తే మరింత ముదిరి పార్టీకి నష్టం తప్పదని, దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకెళ్లినట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు హరీశ్ రావు తన కూతురు డిగ్రీ జాయినింగ్ కోసం బ్రిటన్ వెళ్లారు. తిరిగి వచ్చాక ఎలా స్పందిస్తారో చూడాలని అంటున్నారు. ప్రస్తుతానికైతే పార్టీ పెద్దలు దీనిపై బహిరంగంగా స్పందించకపో యినా.. కవితపై ఏదో ఒక చర్య తీసుకోవాలని భావిస్తున్నట్టు చెప్తున్నారు. ఇప్పటికేబీఆర్ఎస్ పార్టీ అధికారిక గ్రూపుల నుంచి కవిత పీఏ, పీఆర్వోలను తొలగించారు. కాగా, కేసీఆర్ ను సెప్టెంబర్ 1న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి తదితరులు కలిశారు.

# భారత్ దౌత్య విజయం !

- **ఒక్క సదస్సు.. మూడు దేశాలకు వార్నింగ్**
- **ఎస్సీవో వేదికపై అమెరికా, పాకిస్తాన్, చైనాకు మోడీ మెస్సేజ్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ సదస్సు వేదికగా మూడు దేశాలకు వార్నింగ్లు ఇచ్చారు. ఒకే వేదిక పై నుంచి మూడు దేశాలకు భారత వైఖరిని స్పష్టం చేశారు. టారిఫ్ తో దుస్సాహసానికి ఒడిగట్టిన ట్రంప్కు, సీమాంతర ఉగ్రవాదంతో వక్రబుద్ధిని చాటుతున్న పాకిస్తాన్ కు, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్తో పాక్ ఆక్రమిత కాశ్మీర్లో రోడ్లు నిర్మిస్తున్న చైనాకు సింగిల్ సిట్టింగ్లో హెచ్చరి కలు పంపారు. రాజకీయవర్గాల్లో ఇప్పుడు ఇదే మోడీ మార్క్ అంటూ చర్చనీయాంశంగా ఉన్నది.

**ట్రంపు సందేశం..** వాణిజ్య భాగస్వామ్య దేశాలతో ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్నారు. అహంకారధోరణితో కేవలం టారిఫ్ కొలబద్ధగా వ్యవహరిస్తున్నారు. దశాబ్దాలుగా సాగుతున్న సంబంధాలు, విలువలను పక్కనపెట్టి గొడ్డలివేటుగా నిర్ణయాలు తీసుకోవడం అన్ని దేశాలను ఇబ్బందిపెడుతున్నది. రష్యా నుంచి చమురు కొంటున్నదని భారత్పై మొత్తం 50 శాతం సుంకాలను అమలు చేస్తున్నది. ట్రేడ్ డీల్ పెండింగ్లోనే ఉండిపోయింది. భారత్ను టారిఫ్లు, ఇతర ఒత్తిళ్లు ఏమీ చేయలేవని, తమ దేశ విదేశాంగ విధానం స్వతంత్రంగా, స్వయం నిర్ణా యకంగా ఉంటుందని ప్రధాని ఎస్సీవో వేదికగా ప్రపంచానికి స్పష్టమైన సంకేతాలనిచ్చారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్పింగ్తో అత్యంత సాన్నిహిత్యంగా మెలిగారు. హగ్, షేక్ హ్యాండ్స్ ఇప్పటికీ రష్యా, చైనాలతో వాణిజ్యాన్ని వేగంగా పెంచుకునే ఆప్షన్ తమకున్న దని ఆయన ట్రంప్కు పరోక్షంగా సంకేతమిచ్చారు.

**పాక్ కు వార్నింగ్..** చైనాతో సన్నిహితంగా మెలుగుతూనే పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని మోడీ ప్రస్తావించారు. ఎస్సీవో ప్లీనరీ సెషన్లో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే పహెల్గాం దాడిని ప్రస్తావించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్సీవో సభ్యులంతా అనివార్యంగా పహెల్గాం ఉగ్రదాడిని ఖండించి.. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరులు వద్దని ప్రకటించేలా చేయడం బారత్ సాధించిన దౌత్య విజయం. ఇది పాకిస్తాను స్పష్టమైన వార్నింగ్. చైనా, రష్యాలతో సాన్నిహిత్యాన్ని నెరు పుతూనే పాక్ దుశ్చర్యలను ఎత్తిపట్టారు మోడీ.

**చైనాకు సుతిమెత్తని హెచ్చరిక :** చైనాతో సంబంధాలు ముందుకు వెళ్లాలని, ఇరుదేశాల మధ్య విశ్వసనీయత, నమ్మకం బలప డాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో చైనా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బోల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ను ఆయన ప్రస్తా వించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గుండా చైనా రోడ్డు నిర్మించడాన్ని పరోక్షంగా లేవనెత్తారు. ఇలాంటి కనెక్టివిటీలు సార్వభౌమ నమ్మకాన్ని వమ్ము చేస్తుందని మోడీ స్పష్టం చేశారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఇండియాతో ఆఫ్ఘనిస్తాన్, మధ్యాసియాలను కలిపే ప్రాజెక్టులు నుచాబహార్ పోర్టు ప్రాజెక్టు, ఇంటర్నేషనల్ నార్త్–సౌత్ ట్రాన్స్పోర్ట్ కారిడార్లను సూచించారు. ఇవి చైనా బీఆర్ ఐ వ్యూహాన్ని కౌంటర్గానూ చూడవచ్చు. స్ట్రాంగ్ కనెక్టివిటీ కేవలం వాణిజ్యాన్నే కాదు.. నమ్మకాన్ని, అభివృద్ధిని సాధిస్తాయని ప్రధాని సుతిమెత్తని వార్నింగ్ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

## జస్టిస్ ఈశ్వరయ్య ఆగ్రహం



వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఇగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 40 కాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లుపై సెప్టెంబర్ 1న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో తెలంగాణ మేధావుల పోరం ఆధ్వర్యం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల వల్ల టిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లులకు చట్టబద్ధత రాదని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని 3వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీ రిజర్వేషన్ల పెంపుదల సాధ్యమవుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభు త్వం చెల్లుబాటు కాని బిల్లులతో ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నం చేస్తోందన్నా రు.

# ప్రపంచ ఆకలిని తీర్చడానికి కొత్త ఆవిష్కరణ..

## ఉప్పు నీటిలో కూడా పండే వరి..! రైతులు ఇక ధనవంతులే..!!



ఇది 2030 నాటికి 200 మిలియన్ల మందికి ఆహారం అందించే సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ సముద్రపు నీటి బియ్యాన్ని కనుగొనడం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు మాత్రమే కాకుండా, వాతావరణ మార్పు, సముద్ర మట్టాలు పెరగడం, కుంచించుకుపోతున్న వ్యవసాయ భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించడంలో కూడా ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. సాధారణంగా, రైతులకు, వరిని పండించడం ఇతర పంటల కంటే కొంచెం క్లిష్టంగా ఉంటుంది. ఎందుకంటే వరి సాగుకు చాలా జాగ్రత్త అవసరం. అంతే కాదు, వాతావరణం, సరైన నీరు, ఎరువులు వంటి ముఖ్యమైన అంశాలు కూడా ఇందులో ఉంటాయి. ఈ పంటను ప్రతిచోటా పండించలేము. దీనికి అనుకూలమైన వర్షం, నేల ముఖ్యమైనవి. కానీ, ఇటీవల జరిగిన ఒక కొత్త ఆవిష్కరణ వరిని ఉప్పు నీటిలో, అంటే సముద్రపు నీటిలో కూడా పండించవచ్చనే ఆశ్చర్యకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. దాని గురించి సమాచారం ఇక్కడ చూద్దాం%లల%ప్రపంచ ఆహార భద్రతకు గొప్ప ఆశను కలిగించే పురోగతిని చైనా శాస్త్రవేత్తలు సాధించారు. ఇది ఉప్పు, ఆల్కలీన్ నీరు ఉన్న ప్రాంతాలలో, గడ్డి పెరిగే ప్రాంతాలలో కూడా వరిని పండించడానికి వీలు కల్పిస్తుంది. వ్యవసాయ రంగంలో ఒక ప్రధాన అభివృద్ధి అయిన సీవాటర్ రైస్ అనే కొత్త రకాన్ని ఇటీవల కనుగొన్నందున ఇది సాధ్యమైంది. ఈ ఆవిష్కరణ వెనుక ప్రముఖ చైనా శాస్త్రవేత్త 'హైబ్రిడ్ బియ్యం పితామహుడు' అని పిలువబడే యువాన్ లాంగ్‌పింగ్ కల ఉంది. ఆయన ప్రేరణతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును ఇప్పుడు కింగ్‌డావో సెలైన్-ఆల్కలీ టాలరెంట్ రైస్ రీసెర్చ్ సెంటర్ కొనసాగిస్తోంది. చైనాలోని టియాంజిన్ ప్రాంతంలో నిర్వహించిన పరీక్షల్లో, ఈ బియ్యం ఎకరానికి 4.6 మెట్రిక్ టన్నులు ఎక్కువ ఉత్పత్తి చేసింది. ఇది సాధారణ బియ్యం రకం కంటే ఎక్కువ దిగుబడిని ఇవ్వడం ద్వారా శాస్త్రవేత్తలకు కొత్త ఆశను కలిగించింది. 2024 నాటికి ఈ సముద్రపు నీటి బియ్యాన్ని 4 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పండించారు. 2025 నాటికి దీనిని 6.67 లక్షల హెక్టార్లకు విస్తరించే ప్రణాళిక ఉంది.

# తెలంగాణలో వరుసగా 4 ఏళ్లు చదివితేనే లోకల్ కోటా వర్తింపు.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు



రాష్ట్రంలో స్థానికంగా ఇంటర్ వరకు వరుసగా 4 ఏళ్లు తెలంగాణలో చదివిన వారికే మెడికల్ కాలేజీ కోర్సుల ప్రవేశాల్లో 85 శాతం స్థానిక కోటా అమలు చేస్తామని గతంలో సర్కార్ జీవో 33ని జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ జీవో శాశ్వత స్థానికులకు వర్తించదని హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిని సమర్థిస్తూ తాజాగా అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించింది. రాష్ట్ర కోటా కింద మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి అర్హత సాధించాలంటే 12వ తరగతికి ముందు తప్పనిసరిగా వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాలనే తెలంగాణ ప్రభుత్వ నిబంధనను సుప్రీంకోర్టు సమర్థిస్తూ సెప్టెంబర్ 1న తీర్పు ఇచ్చింది..తెలంగాణలో శాశ్వత నివాసమున్న వారు స్థానిక  కోటా కింద ప్రవేశం పొందడానికి వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాల్సిన అవసరం లేదన్న హైకోర్టు తీర్పును సుప్రీం కొట్టేసింది. అయితే ఉద్యోగరీత్యా బదిలీలపై బయటి రాష్ట్రాలకు వెళ్లే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థలు, అఖిల భారత సర్వీసులు, కార్పొరేషన్లు, కేంద్ర సాయుధ బలగాల ఉద్యోగుల పిల్లలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు వర్తిస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు ధర్మాసనం సోమవారం 32 పేజీల తీర్పు వెలువరించింది. తెలంగాణలో 9 నుండి 12 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులు మాత్రమే %ఖఔఔఐ, ఔఈఐఐ% కోర్సులకు స్థానిక అభ్యర్థి కోటా కింద ప్రవేశాలు పొందడానికి అరులుగా తేల్చి చెప్పింది.తెలంగాణ మెడికల్, డెంటల్ కాలేజీల అడ్మిషన్ రూల్స్, (2017 రూల్స్)ను 2024లో సవరిస్తూ తీసుకువచ్చిన జీవో 33ని సవాల్ చేస్తూ గతంలో కొందరు విద్యార్థులు హైదరాబాద్‌లోని హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణలో పుట్టి పెరిగిన తమను కేవలం వరుసగా 4 ఏళ్లు చదవలేదన్న కారణంతో స్థానికులుగా గుర్తించకపోవడం అన్యాయమని హైకోర్టుకు విన్నవించారు. వారి వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ శ్రీనివాసరావుల నేతృత్వంలోని ధర్మాసనం 2017 రూల్స్‌లోని రూల్(3ఏ), 3(ఐఐఐ)లు తెలంగాణ శాశ్వతనివాసులకు వర్తించవని, శాశ్వత నివాసులకు మార్గదర్శకాలను ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు చెప్పినట్లు చేస్తే అది ఆర్టికల్ 371డీ ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని, వైద్య కోర్సుల్లో తెలంగాణవాసులకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని ప్రభుత్వం.. సుప్రీంకోర్టుకు తెలిపింది. అందువల్ల ఈ కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్నవారు రాష్ట్రంలో తప్పనిసరిగా నివాసం ఉండి, ఇక్కడే ఇంటర్ వరకు చదివి, అర్హత పరీక్ష కూడా ఇక్కడే రాసి ఉండాలని స్పష్టం చేసింది. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 33ని సమర్థించింది.వైద్య విద్యలో స్థానికతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు రాష్ట్ర కోటా కింద కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అడ్డంకులు తొలగినట్లైంది. దీంతో ఒకట్రెండు రోజుల్లో మెరిట్ జాబితాను వెల్లడించి సెప్టెంబర్ 10 నాటికి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే అఖిల భారత కోటా తొలి విడత కౌన్సెలింగ్ పూర్తవగా.. సెప్టెంబర్ 4 నుంచి 9 వరకు రెండో విడత కౌన్సెలింగ్ జరగనుంది. కాగా రాష్ట్రంలో ప్రస్తుతం 61 ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఉండగా.. వీటిల్లో 8,340 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక ప్రభుత్వ, 11 ప్రైవేటు డెంటల్ కళాశాలల్లో 1,140 సీట్లు ఉన్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరకే సిమెంట్ స్టీలు అందించాలి

- **కంపెనీల ప్రతినిధులను కోరిన డిప్యూటీ సీఎం భట్టి**
- **పేదల సొంతింటి కల సాకారానికి సహకరించాలని సూచన**




పేదల సొంతింటి కలను నెరవే ర్చేందుకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లోసిమెంట్, స్టీల్ కంపెనీలు భాగస్వామ్యం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. మం గళవారం సెక్రటేరియెట్ లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సిమెంటు, స్టీల్ పరిశ్రమల యజ మానులు, అధికారులతో డిప్యూటీ సీఎం సమావేశం నిర్వహించారు. రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి.. ఇప్పటికే రాష్ట్రంలో వేగంగా నిర్మాణాలు చేపడుతోందని తెలిపారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్టీలు, సిమెంటు ధరలు తగ్గించి అపార్ట్ మెంట్లు, విల్లాలకు ఏ విధమైన నాణ్యతతో సరఫరా చేస్తు న్నారో అదే స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లకు కూడా అందిం చాలని డిప్యూటీ సీఎం సూచించారు.లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని.. దానిని దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకు, నాణ్యతతో కూడిన సిమెంటు, స్టీలును సరఫరా చేయాలని మంత్రి కోరారు. ఆంధ్రప్రదే శ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంటు కంపెనీలు అందిస్తున్న ధరను సమావేశంలో మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుంద ని అధికారులు పరిశ్రమల యజమానులు, నిర్వాహకులకు

**రాష్ట్ర ప్రగతిలో భాగస్వాము కావాలి :శ్రీధర్ బాబు**

పేద కుటుంబాలకు సంబంధించిన ఇండ్ల స్కీమ్పుదేండ్ల తర్వాత రాష్ట్రంలో అమలవుతున్నదని, రాష్ట్ర ప్రగతిలో భాగ స్వాములై చేయూతనివ్వాలని సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. చిన్న, పెద్ద అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయాలని పరిశ్రమ యజమానులు, నిర్వాహకులకు సూచించారు.

**త్వరలో ధరలు ఫైనల్ :** ప్రభుత్వం మానవీయ కోణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సహకారం అందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని సిమెంటు, స్టీలు కంపెనీల యజమానులు, ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా స్టీలు, సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులు సమావేశమై ధరలు ఫైనల్ చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై రాజకీయం తగదు

- కేంద్రం జాప్యం వల్లే తాత్కాలిక కొరత
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఆరోగ్య తెలంగాణ కోసం కృషి మంత్రి దామోదర రాజనర్సింహ



మహబూబాబాద్: యూరియా సమస్యలపై బీఆర్ఎస్ రాజకీయం చేయడం తగదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. రాష్ట్ర కోటాను కేంద్రం సరైన సమయంలో అందించ చకపోవడం వల్లే తాత్కాలికంగా కొరత ఏర్పడిం దన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖతో మంగళవారం మహబూబాబా ద్ లో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్



కాలేజీలు, క్రిటికల్ కేర్ బ్లాక్, హాస్టల్ బిల్డింగ్స్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా కోసం మంత్రుల టీమ్ ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. యూరియా కోసం రైతులెవరూ ఆందోళన చెందొద్దని, మరోరెండు రోజుల్లో మానుకోట జిల్లాకు 18 టన్నుల యూరియా రానుందని ప్రకటించారు.

**ఆరోగ్య తెలంగాణగా మారుస్తాం: దామోదర రాజనర్సింహ** : రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి దామోదర రాజన ర్సింహ చెప్పారు. మంగళవారం పలువురు మెడికల్స్టూడెంట్లతో మాట్లాడి... వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందు కు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందన్నారు. అవయవ మార్పిడి సర్జరీలు జిల్లా హాస్పిటల్స్లోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహ బూబాబాద్లో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయనున్న ట్లు ప్రకటించారు. హడావుడిగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్.. మౌలిక వసతులు మాత్రం కల్పించలేకపోయిందన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను దశల వారీగా చెల్లిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కలెక్టర్అద్వైత్కుమార్సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎం ఈ డాక్టర్ కె. నరేంద్రకుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూ పరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అక్రమాస్తుల కేసులో ఖిలా వరంగల్ తహసీల్దార్ అరెస్టు

## రూ.5.02 కోట్ల విలువైన ఆస్తులు గుర్తింపు



హైదరాబాద్ / వరంగల్ : ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుపై ఖిలా వరంగల్లోని తహసీల్దార్ బండి నాగేశ్వర్రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. ఒకేసారి ఏకకాలంలో ఏడు చోట్ల (హనుమకొండ, ఖమ్మం జిల్లాలతోపాటు ఖిలా వరంగల్ కార్యాలయం) తనిఖీలు కొనసాగాయి. సోదాల తర్వాత నాగేశ్వర్ రావును అరెస్టు చేశామని ఏసీబీ డీజీ విజయ్ కుమార్ తెలిపారు. తమ తనిఖీల్లో దొరికిన ఆస్తుల విలువ రూ. 5,02,25,198 కోట్లు ఉంటుందని వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య చెప్పారు. ఆయన ఆస్తుల చిట్టాతో తమ కళ్లు బైర్లు కమ్మాయన్నారు. ఆయనకు రూ.. 1,15,00,000 కోట్ల విలువ 17.10 ఎకరాల విస్తీర్ణంలోని ఇల్లు, రూ. 1,42,98,500 విలువైన 70 గ్రాముల బంగారు ఆభరణాలు (రూ. 23,84,700), 1,791 గ్రాముల వెండి (రూ. 92,000), ఐదు వాహనాలు (రూ. 34.78 లక్షలు), 23 చేతి గడియారాలు (రూ. 3,28,195), గృహోపకరణాలు (రూ. 16,43,303) ఉన్నట్లు చెప్పారు.

నాగేశ్వర్రావు అదనపు ఆస్తుల ధ్రువీకరణ జరుగుతుందని, నిందితుడిపై అక్రమాస్తుల కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని సాంబయ్య తెలిపారు. బండి నాగేశ్వర్రావు ఇళ్లలో ఏసీబీ దాడులతో ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు రెవెన్యూశాఖలో కలకలం రేపింది. గతంలో హనుమకొండ జిల్లా హసన్పర్తి, కాజీపేటతోపాటు ఖిలా వరంగల్లోనూ తహసీల్దార్గా చేయి తడపందే ఏ పని చేయదన్న విమర్శలున్నాయి. ఆయన సొంత జిల్లా ఖమ్మంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు చేస్తాడని సమాచారం.

# వర్షం మిగిల్చిన విధ్వంసం

- కామారెడ్డి జిల్లాలో 77వేల ఎకరాల్లో పంటలకు నష్టం
- కోట్లాది రూపాయల నష్టం
- వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు..మట్టి దిబ్బలు
- 100 గ్రామాలకు ఐదురోజులుగా ఆర్‌టిసి సేవలు నిలిపివేత
- కొట్టుకుపోయిన వంతెనలు, రహదారులు
- 50కి పైగా పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన ఇళ్లు



కామారెడ్డి /ఎల్లారెడ్డి: కామారెడ్డి జిల్లాలో మూడు రోజులపాటు కురిసిన కుంభవృష్టి విధ్వంసం సృష్టించింది. కనీవిని ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షం రైతుల్లో తీవ్ర విషాదం నింపింది. ప్రకృతి చేసిన విలయతాండవానికి ప్రాజెక్టులు, పెద్ద పెద్ద చెరువులు, కుంటలు చిగురుటాకుల వణికిపోయాయి. ఈ వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి వర్షం కోసం మొక్కిన రైతుల కోరికలు తీ ర్చాలనుకున్న వరణుడు కుంభవృష్టి కురిపించా డు. జిల్లాలో 76,984 వేల ఎకరాల్లో పండుతున్న పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులకు అం దిన ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జిల్లాలో 30కిపైగా చెరువులు కొట్టుకుపోయాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాలకు సాగునీరు అందించాల్సిన చెరువులు, కుం టలు ఖాళీ అయిపోయాయి. రహదారులు కొట్టుకుపోయి ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. దా దాపు 100 గ్రామాలకు ఐదు రోజులుగా ఆర్‌టిసి సేవలు అందడం లేదు. పలుచోట్ల 30 గంటల పా టు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

60 గంటల పాటు కురిసిన 64 సెంటీమీటర్ల వర్షపాతం రైతులకు, ప్రజలకు, ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల నష్టాన్ని మిగిల్చింది. నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి మండలాల్లో 30,450 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ శాఖ ఎ ల్లారెడ్డి ఎడిఎ సుధా మాధురి తెలిపారు. గాంధారి, లిం గంపేట, నాగిరెడ్డిపేట, రామారెడ్డి, సదాశివ నగర్, తా డ్వాయి, ఎల్లారెడ్డి మండలాల్లో 18,433 ఎకరాల్లో వరిపంటలు నీట మునిగాయని అన్నారు. 6,541 ఎకరాల్లో మక్క పంట నష్టపోయిందని అన్నారు. 3,791 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిలిందని అన్నారు. 1,685 ఎకరాల్లో సోయాబీన్ పంటకు వర్షానికి నష్టం కలిగిందని అ న్నారు. పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు కొట్టకుపోవడం వల్ల చెరువుల నుంచి వచ్చే రాళ్లు, రప్పలు, మొరం, ఇసుక పంట పొలాల్లో

మేటలు వేసింది. వీటిని తొలగించాలంటే చాలా ఖర్చుతో కూడిన పని అని రైతులు వాపోతున్నారు.

ఒకవైపు కొట్టుకుపోయిన పంటలతో కన్నీరు కారుస్తున్న రైతన్నలకు గోరుచుట్టుపై రోకలిపోటులా ఇసుక మేటలు మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కో ట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్న పం టలు పొట్టదశలో ఉండగా నీట మునగడం , కొట్టుకుపోవడం వంటి పరిణామాలతో రైతులు కన్నీరు కారుస్తున్నా రు. నియోజకవర్గంలోని రైతులకు ఇది కోలుకోలేని దెబ్బ అని పేర్కొంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు. నియోజకవర్గం లో దా దాపు పదికి పైగా చెరువుల కట్టలు తెగిపోవడంతో రైతు లు నష్టాల పాలయ్యారు. ఎల్లారెడ్డి మండలంలో తిమ్మాపూర్, లక్ష్మాపూర్ చెరువులు తెగిపోవడంతో పాటు తాటివాని మత్తడి కట్ట కూతకు గురైంది మొత్తం నీరు ఖాళీ అయింది. నాగిరెడ్డిపేట మండలంలో నాగిరెడ్డిపేట పటేల్ చెరువు, అక్కంపల్లి రెడ్డి కుంట తెగిపోయింది. రాజంపేట మండలంలో రాజంపేట దేవుని చెరువు, ఎల్లారెడ్డిపల్లి, కొండాపూర్, గుండారం చిన్నచెరువు, మొండివాగు భారీ వర్షానికి కొట్టుకుపోయాయి. తాడ్వాయి మండలంలోని దేమే పెద్ద చెరువు, లింగంపేట్ మండలంలో మల్లాపూర్ చెరువు, కన్నపూర్ చౌదరి చెరువు కట్టలు తెగిపోయాయి. పలు చెరువుల మట్టి కట్టలు తెగిపోయాయి. భారీ వర్షాలకు రాజంపేట మండలం,ఎల్లాపూర్, నడిపి, బెస్త మామిడి, షేర్‌శంకర్, గుడి, ఇనం తండాలు దాదాపు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

**కోతకు గురైన రహదారులు** : నియోజకవర్గంలోని చాలా గ్రామాలకు వెళ్లే రహదారులు భారీ వర్షానికి కోత గురికావడం, కొట్టుకుపోవడంతో కొ న్ని గ్రామాలకు నాలుగు రోజుల పాటు రాకపోకలు స్తం భించాయి. ఎల్లారెడ్డి మండలంలో తిమ్మారెడ్డి, రుద్రారం, మల్కాపూర్ మతమాల, అల్మాజిపూర్, జంగమయ్యపల్లి, బ్రాహ్మణపల్లి, అడవి లింగాల, వెల్లుట్ల, వెల్లుట్ల పేట, అ న్నా సాగర్ గ్రామాలకు మూడు రోజులపాటు రాకపోక ల బంద్ అయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వె ళ్లే దారిలో, జిల్లా కేంద్రానికి వెళ్లే దారుల్లో ప్రధాన రహదారులు కోతగురి కావడంతో ఐదు రోజులుగా రెండు పట్టణాలకు ఎల్లారెడ్డి నుంచి రాకపోకలు బంద్ అయ్యాయి. రాజంపేట మండలంలో కొండాపూర్‌వగుండారం రహదారులకు రాకపోకలు నిలిచిపోయాయి. సదాశివనగర్ మండలంలో పద్మావతి వాడి, కలవరాలు, తిరుమల్ పల్లి , రామారెడ్డి, అమరబండ, ధర్మారావుపేట వెళ్లే రహదారులు కోతకు గురయ్యాయి. నాగిరెడ్డిపేట మండలంలో హైదరాబాద్ వెళ్లే రహదారులు రెండు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయి. లింగంపేట మండలంలో లింగంపల్లి బ్రిడ్జి, కొర్మోల్ బ్రిడ్జి, కన్నాపూర్, పోల్కంపేట్, నాగారం రహదారులు కొట్టుకుపోయాయి.

**వర్షానికి కూలిపోయిన ఇళ్లు** : నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో వర్షానికి ప లువురి ఇళ్లు కూలిపోగా, కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నా యి. గాంధారి మండలంలో ఆరు గృహాలు పూర్తిగా కూలిపోయాయి. సదాశివనగర్ మండలంలో ఏడు ఇండ్లు కూ లిపోయాయి. ఎల్లారెడ్డి మండలంలో పది ఇళ్లు కూలిపోయాయి. తాడ్వాయి మండలంలో రెండు, నాగిరెడ్డిపేట్ మండలంలో 8, రామారెడ్డి మండలంలో 10, లింగంపే ట మండలంలో 10 ఇళ్లు కూలిపోయినట్లు సమాచారం. ఇల్లు కూలిపోయిన పలువురు నిరాశ్రయులయ్యారు. ప్ర భుత్వమే ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. భారీ వర్షం వల్ల తమకు నిలువ నీడ లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. రెండు పౌల్ట్రీ ఫారా లు కొట్టుకుపోవడంతో ఆ యజమానులకు దాదాపు రూ.40 లక్షల నష్టం వాటినట్లు పౌల్ట్రీ ఫాంల యజమానులు పేర్కొంటున్నారు.

**కొట్టుకుపోయిన 'కళ్యాణి' మట్టి గట్లు** : పోచారం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నీరు పోటెత్తిం ది. నూట మూడు సంవత్సరాల ప్రాజెక్టు చరిత్రలో మొట్టమొదటిసారి ప్రాజెక్టు పైనుంచి 1,81 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది. ప్రాజెక్టు ఎగువ భాగం నుంచి 70 వేల క్యూసెక్కుల నీటిని తట్టుకునే సామర్థ్యం మాత్రమే ఉందని అధికారులు పేర్కొంటున్నారు. నిజాం కాలంలో నిర్మించిన ఈ ప్రాజెక్టు 100 సంవత్సరాలు దాటిన సామ ర్థ్యం కంటే రెండున్నర ఇంతలు నీరు వెళ్లిన తట్టుకొని నిలబడగలిగింది. ప్రాజెక్టు కట్ట వద్ద మట్టి కోతకు గురై గుంత ఏర్పడగా అధికారులు, పజలు ఆందోళన చెందారు. కానీ భారీ వర్షానికి సైతం ప్రాజెక్టు తట్టుకొని నిలబడింది. ఎ ల్లారెడ్డి మండలంలోని కళ్యాణి ప్రాజెక్టు గేట్ల సామర్థ్యం 19 క్యూసెక్కులుగా అధికారులు పేర్కొనగా, 30 వేలకు పైగా క్యూసెక్కుల నీరు వచ్చిందని పేర్కొంటుండగా, ప్రా జెక్టుకు ఇరువైపులా మట్టి అడ్డుకట్ట కొట్టుకుపోయింది.

**వందకు పైగా గ్రామాలకు లేని ఆర్‌టిసి సేవలు** : నియోజకవర్గంలోని వందకు పైగా గ్రామాలకు ఆర్‌టిసి బస్సుల సేవలు అందడం లేదు. ఎల్లారెడ్డి, కామారెడ్డి రహదారి పలుచోట్ల కోత గురికావడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఎల్లారెడ్డి, హైదరాబాద్ రహదారి కోతకు గురైంది. ఈ రహదారుల్లో ఉన్న 100కు పైగా గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎల్లారెడ్డి, బాన్సువాడ రహదారిలో సైతం పలుచోట్ల రహదారి కోత గురికావడంతో కొన్ని బస్సులను పిట్లం మీదుగా నడిపిస్తున్నారు. గత నాలుగు రోజులుగా బస్సులు రాకపోవడంతో ప్రజాజీవనం చాలాచోట్ల స్తంభించింది. దాదాపు నియోజకవర్గంలో 30 గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడినా సిబ్బంది అహర్నిశలు కష్టపడి పునరుద్ధరించారు. ఏదేమైనా నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షంతో రైతులు ప్రజలు చాలా నష్టాలకు గురయ్యారు.

# సైక్లింగ్‌ను విస్తృతం చేయాలి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హైదరాబాద్, : జాతీయ క్రీడా దినోత్సవాల్లో భాగంగా చివరిరోజు గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించుకోవడానికి ఉపయోగకరమైన సైక్లింగ్‌ను తెలంగాణలో మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. 'ఫిట్నెస్ కా డోస్.. ఆదాగంట రోజ్ ' అన్న నినాదాన్ని విద్యార్థుల్లో, యువతలో, ఉద్యోగుల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.

క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణలో 9 రోజుల పాటు జాతీయ క్రీడా దినోత్సవాలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండీ సోని బాలాదేవి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, పోలీసు క్రీడల విభాగం ఐజీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్పోర్ట్స్ పల్స్ (క్రీడానాడి) బులెటిన్‌ను గవర్నర్ ఆవిష్కరించారు.

చట్టసభల్లోనూ బీసీ రిజర్వేషన్లు సాధించాలి బీసీ యుద్ధ భేరి సభలో వక్తలు : స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42శాతం రిజర్వేషన్ల స్ఫూర్తిగా చట్టసభల్లోనూ బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలని పలు పార్టీల నేతలు పిలుపునిచ్చారు. రాజ్యాధికారం సాధించుకుంటేనే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్ అధ్యక్షతన కోల జనార్ధన్ సమన్వయ కర్తగా బీసీల యుద్ధభేరి మహాసభ జరిగింది. హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. బీసీల కోసం కేంద్రం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు.

బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కల్పనకు సర్కారు జీవో జారీ చేయడం అభినందనీయమని, దానికి వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన వారిని రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, బీసీ సంఘాల నేతలు నీలావెంకటేష్, వేముల రామకృష్ణ, వి.దానకర్ణాచారి, సుధాకర్ ముదిరాజ్, కృష్ణాయాదవ్ పాల్గొన్నారు.